నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సంపుటి 11 | సంచిక 102

మంగళవారం | 6 ఫిబ్రవరి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, బహుళ పక్ష తిథి : పంచమి మ.12.30, హస్త మ.2.38, వర్జ్యం రా.10.46 నుంచి 12.23 వరకు, రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు, సూర్యోదయం : ఉ.6.51 గం; సూర్యాస్తమయం: సా. 6.10 గం.

ఎవరి లెక్కలు వారివే







• రాష్ట్రంలో ముందస్తు వేడి • సర్వే ఫలితాలంటూ సోషల్‌మీడియాలో హల్‌చల్ • తెరపైకి కొత్త కూటములు, పార్టీలు • సీపీఎం నేతృత్వంలో బీఎల్‌ఎఫ్ • కాంగ్రెస్, కోదండరాంపై సీపీఐ కన్ను • కోదండరాం పార్టీపై తటస్థుల ఆసక్తి • మేమే గెలుస్తామంటున్న ప్రతి పార్టీ • ఎవరి సర్వేలు వారికి అనుకూలం • ఆసక్తికరంగా మారుతున్న రాజకీయం

ముందస్తు సాధారణ ఎన్నికలపై ఊహాగానాల నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల కార్యకలాపాలు జోరందుకుంటున్నాయి. జోరుగా ఇతర పార్టీలకు చెందిన నేతలను పార్టీలో చేర్చుకుంటున్నారు. మరో పక్క ఇంత కాలంగా పార్టీకి, కార్యక్రమాలకు దూరంగా ఉన్న నేతలు తిరిగి ప్రజల్లోకి వెళ్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్లా ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల పేర్లు శికార్లు చేస్తున్నాయి. దీనితో పాటు సర్వే ఫలితాలంటూ షోషల్‌మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలకు అనుకూలంగా సర్వే ఫలితాలు వస్తున్నాయంటూ షోషల్‌మీడియాలో వైరస్ అవుతోంది.

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఇదిలావుంటే రాబోయే సాధారణ ఎన్నికల్లో కొత్త పార్టీలు, కూటములు కూడా తెరమీదకు వస్తాయనే సంకేతాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పాటయ్యే పార్టీలు, కూటముల తరపున పోటీ అవకాశాలపై ఔత్సాహిక అభ్యర్థులు అంచనాలు వేసుకుంటున్నారు. మరోవైపు కూటములు, పార్టీలు కూడా క్షేత్ర స్థాయిలో తమ కార్యకలాపాలను ముమ్మరం చేసేలా కార్యాచరణ రూపొందించుకుంటున్నాయి. సాధారణ ఎన్నికలు ఇంకా ఏడాది గడువుండడంతో తెలంగాణా రాష్ట్రంలో కొత్త పార్టీలు, కూటముల ఏర్పాటు తెరమీదకు వస్తున్నాయి. రాబోయే ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అనుకుంటున్న ఔత్సాహిక అభ్యర్థులు రాజకీయ లెక్కల్లో మునిగి తేలుతున్నారు. సీపీఎం ఆధ్వర్యంలో ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) పేరిట కొత్త రాజకీయ కూటమి ఏర్పాటైంది. ప్రధాన రాజకీయ పక్షాలు టీఆర్ఎస్, కాంగ్రెస్,

మిగతా 6లో

రాజ్యాంగ సవరణతోనే

జమిలి సాధ్యం

కేంద్ర్రానికి ఎన్నికల కమిషన్ నివేదిక

• ఐదు అధికరణలను సవరించాలన్న ఇసి • రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాల ఏకాభిప్రాయం తప్పనిసరి • అన్నీ కుదిరితే జమిలికి ఈ ఏడాది సెప్టెంబరు కల్లా రెడీ: ఈసీ



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న చర్చ కొంతకాలంగా జరుగుతోంది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి తొలిరోజు సోమవారం జమిలి ఎన్నికల ప్రస్తావనను తీసుకొచ్చారు. అంతేకాక వాటి నిర్వహణకు ముందుగా అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాల్సి ఉందని కూడా ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ఏకకాల ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగంలోని ఐదు అధికరణలకు చేయవలసిన సవరణలను ప్రభుత్వానికి వివరించింది. తాము సూచించిన సవరణలను గనుక ప్రభుత్వం పూ ర్తి చేస్తే ఈ ఏడాది సెప్టెంబరు నాటి కల్లా జమిలి ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కాగలమని తెలిపింది. పార్లమెంటు

మిగతా 6లో

నన్నెవరూ ఆదేశించలేరు

కేవీపీ తీరుపై వెంకయ్యనాయుడి ఆగ్రహం

• లోక్ సభలో కొత్త ఎంపీల ప్రమాణస్వీకారం • రాజ్యసభలో కొనసాగిన రభస • పోడియంలో కేవీపీ • వెంకయ్యనాయుడి తీవ్ర ఆగ్రహం • పార్లమెంట్ బయటా కేవీపీ నిరసన



న్యూఢిల్లీ: పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన తరువాత లోక్ సభలో కొత్త సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుంటే, రాజ్యసభలో మాత్రం గందర గోళం కొనసాగింది. కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు ప్లకార్డు పట్టుకుని పోడియంలోకి వెళ్లి, తన నిరసనను తెలువుతుంటే, ఆయనకు మద్దతుగా కాం గ్రెస్ సభ్యులు నినాదాలతో సభను హోరెత్తించారు. రాజ్య సభ అధ్యక్ష స్థానంలో ఉన్న ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఎంతగా సర్దిచెప్పాలని చూసినా, పరిస్థితి అదుపులోకి రాలేదు. ఈ సమయంలో తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన ఆయన, మీకు ప్రశ్నోత్తరాల సమయం వద్దా? సభలో ఇలాగేనా ప్రవర్తించేది? దయచేసి వెనక్కు వెళ్లండి. ఇక్కడ కూర్చుని ఏం చేయాలో నన్నెవరూ ఆదేశిం చలేరు. సభను నడిపించాలన్న ఉద్దేశం మీకు లేదా? పరువు తీస్తున్నారు. యూ కెనాట్ డిక్టేట్ మీ. మీరు చెప్పే దేదీ రికార్డుల్లోకి ఎక్కదు. ఇలాగే చేస్తే మధ్యాహ్నం వరకూ సభను వాయిదా వేస్తాను. మిస్టర్



మిగతా 6లో

సీపిఈసీపై ఇండియా దాడిచేస్తుందని

భయపడుతున్న పాక్



• ఆర్థిక కారిడార్‌లో భద్రత పెంచండి • గిల్గిత్ - బాల్టిస్తాన్ సర్కారుకు పాక్ ప్రభుత్వం లేఖ • 400 మంది ముస్లింలకు ఆఫ్ఘన్‌లో శిక్షణ ఇప్పిస్తున్న భారత్ • వారంతా తెగబడే అవకాశం

వివరాలు 12లో

సుప్రీంకోర్టుపై మాల్దీవుల అధ్యక్షుడి యుద్ధం



12లో

ఇండియాను సాయం కోరిన న్యాయమూర్తులు

• రాజకీయ ఖైదీలను విడుదలకు సుప్రీం ఆదేశం • న్యాయమూర్తులను తొలగిం చేందుకు అధ్యక్షుడి యత్నం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

కేంద్రంపై మొదలైన

టీడీపీ ఒత్తిడి



• పార్లమెంట్ ఆవరణలో టీడీపీ ఎంపీల ధర్నా • పాల్గొనని సుజనా చౌదరి, అశోకగజపతిరాజు • రాజ్‌నాథ్‌ను కలిసిన టీడీపీ ఎంపీలు • టీడీపీ ఎంపీలు చెప్పినదంతా ఓపిగ్గా విన్న రాజ్‌నాథ్ • నివేదిక సమర్పించిన టీడీపీ నేతలు • ఫోన్ కాల్ తర్వాత వ్యూహం మార్చిన టీడీపీ

భాగ్యనగరి చుట్టూ మున్సిపాలిటీలు

• కొత్త మున్సిపాలిటీల్లో రెండేళ్లపాటు పన్ను పెంపుండదు • మున్సిపాలిటీలలో పారదర్శక పాలన • 15 వేల జనాబా ఉంటే మునిసీపాలిటీగా ఏర్పాటు • అవుటర్ రింగ్ లోపలున్న పంచాయితీలపై సమీక్ష • ఎంపీ,ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో సమావేశం నిర్వహించిన మంత్రి కేటీఆర్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: కొత్తగా ఏర్పాటు అయ్యే మున్సిపాలిటీలు, నగర పంచాయితీలలో రెండేళ్లపాటు ఎలాంటి పన్నులు పెంచబోమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. అవుటర్ రింగ్‌రోడ్డు (నగర శివారు) ప్రాంతాల్లో 10వేల జనాభాకు పైబడ్డ పంచాయితీలన్నింటని మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి తెలిపారు. అవుటర్ రింగు రోడ్డుల లోపల ఉన్న గ్రామాలను పురపాలికలుగా మార్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామని పురపాలక శాఖ మంత్రి కెటి రామారావు అన్నారు. సోమవారంనాడు సచివాలయంలో పురపాలక, పంచాయితీరాజ్ శాఖాధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. రాజేంద్రనగర్, ఇబ్రహీపట్నం, కుత్బుల్లాపూర్, మహేశ్వరం, సంగారెడ్డి నియోజక వర్గాల ఏమ్మెల్యేలు, నగర ఎమ్మెల్సీలు, ఎంపీలు, రంగా రెడ్డి, సంగారెడ్డి, మేడ్చేల్ జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. 15వేలకు మించి జనాబా ఉన్న పంచాయితీలను ఖచ్చితంగా నగర పంచాయితీలు, మున్సిపాలిటీలుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని ఎమ్మెల్యేలకు తెలిపిన మంత్రి, వాటి ఎర్పాటు చేయడం కోసం పరిసర ప్రాంతాలను కలపడంపైన ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించారు. నూతన పురపాలికల ఎర్పాటు వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు. పురపాలికలును ఎర్పాటు చేసిన తర్వతా కనీసం రెండు సంవత్సరాల పాటు పన్నుల పెంపు ఉండబోదన్నారు. దీంతోపాటు నూతన పురపాలక సంస్థలకు నిధులను సైతం

మిగతా 6లో

అంతా ఇంతే!



మనం ప్రతిపక్షాల్ని బయటకు పంపిస్తున్నట్టు వాళ్లు మనోళ్లని పంపిచేస్తారేమో

బడ్జెట్‌పై బాబు తీరు ఆశ్చర్యం

తండ్రిని చంపిన ముద్దాయి అనాధనయ్యా అన్నట్లుంది బాబు తీరు

• కేంద్రంలో ఉన్న టీడీపీ మంత్రులకు బడ్జెట్‌లో అన్యాయం గురించి తెలీదా? • కేబినేట్‌లో చర్చించాకే బడ్జెట్ పెడతారు • టీడీపీ కేంద్ర మంత్రులకు జరుగుతున్న అన్యాయం తెలీదా • ఏపీకి అన్యాయంపై బాబు నిర్వేదం చెందినట్లు కావాలనే మీడియాలో లింకులు • ప్రజా సంకల్ప యాత్రలో జగన్ ధ్వజం





(బుచ్చిరెడ్డిపాలెం నుంచి సూర్య పొలిటికల్ బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదో బడ్జెట్‌ను చూసి చంద్రబాబు విలవిలలాడిపోయారని ఆయన అనుకూల మీడియా ఊదరగొడుతోందని, ఆయన తీరు చూస్తే ఆశ్చర్యం వేస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్

మిగతా 6లో

బీసీలకు వరాలు ఏవి?

• బీసీ కార్పొరేషన్‌కు..ఫెడరేషన్లకు నిధులు ఎక్కడ? • ఎంబిసీకి కేటాయించిన రూ.1000 కోట్లు ఎవరికి • బిసిల రిజర్వేషన్లు పెంపుపై తాత్సారం ఎందుకు? • చట్ట సభలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలని డిమాండ్ • స్థానిక సంస్థల కోటాలోనూ పెంచేలా చర్యలు చేపట్టాలి • క్రీమీలేయర్‌ను వెంటనే ఎత్తివేయాలి • ప్రభుత్వానికి బీసీ సంఘాల డిమాండ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలో వస్తే బీసీలకు వరాలు కురిపిస్తాం. సబ్బండ వర్గాలను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం. బీసీల సంక్షేమానికి పెద్దపీట వేసి.. ఏటా రూ. 5వేల కోట్లు కేటాయిస్తాం. బీసీ ఫెడరేషన్లకూ రూ. 200కోట్లు కేటాయిస్తాం. బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించి పేదరికాన్ని రూపుమాపుతాం. బీసీలకు అన్ని రంగాలలో రిజర్వేషన్లు పెంచి అమలు చేసాం..అంటూ గత సార్వత్రిక ఎన్నికల సందర్భంగా వరాలు కురిపించిన గులాబీ దళపతి హామీలపై బడుగులు నిలదీస్తున్నారు. బీసీ

మిగతా 6లో

చంద్రబాబు నాటకాలాడుతున్నారు

వైసీపీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి

అనంతపురం, మేజర్‌న్యూస్ : కేంద్ర బడ్జెట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాటకాలాడుతున్నారని వైసీపీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి మండిపడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన ఏపీ ప్రభుత్వం అసమర్థతపై నిప్పులు చెరిగారు. మోదీ సర్కార్‌తో యుద్ధమంటూ మీడియాకు లీకులిచ్చారని, తర్వాత ఎన్డీఏలో కొనసాగుతామని అధికారిక ప్రకటనలు చేయడం చూస్తే ఆయనకు రాష్ట్రం పట్ల ఉన్న అభిమానం ఏంటో అర్థమౌతోందని అన్నారు. ఓటుకు నోటు కేసులో బయట పడేందుకే ప్రత్యేక హోదాపై చంద్రబాబు రాజీపడ్డారని ఆరోపించారు. విభజన హామీలతో పాటు, కేంద్ర బడ్జెట్‌లో జరిగిన అన్యాయానికి తెలుగుదేశం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ న్యాయమైందేనని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి వికేంద్రీకరణ జరిగితేనే సాధ్యమౌతుందన్నారు. ప్రత్యేక ప్యాకేజీ సాధించడంలో సైతం విఫలమయ్యారని విశ్వేశ్వర రెడ్డి విమర్శించారు. తన అవినీతి బట్టబయలు అవుతుందనే చంద్రబాబు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు.



కుల వృత్తులకు పూర్వ వైభవం


హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అంతరించి పోతున్న కుల వృత్తులకు పూర్వ వైభవం కల్పించనున్నట్లు బీసీ సంక్షేమం, అటవీ శాఖల మంత్రి జోగు రామన్న వెల్లడించారు. సోమవారం సచివాలయంలోని డి బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్ జరిగిన కార్యక్రమంలో ఆధునిక శిక్షణ పొందిన నాయీ బ్రాహ్మణులకు చెందిన 138 యువతీ, యువకులకు కిట్స్, ధృవపత్రాలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పలు సందర్భాల్లో కుల, చేతి వృత్తుదారుల సమస్యలను ప్రస్తావించారని, అందులో భాగంగా స్వరాష్ట్రంలో వారి కోసం ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నట్లు తెలిపారు. నాయీ బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా రూ.250 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. నాయీ బ్రాహ్మణులు ఆత్మగౌరవంతో బతికేందుకు వారికి ఆధునిక పద్దతుల్లో వృత్తి నైపుణ్య శిక్షణను కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. నాయీ బ్రాహ్మణులకు అత్యాధునికి పని ముట్లను అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో



ఉన్న 3.10 లక్షల మంది నాయీ బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించామని, దశల వారీగా దాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి జోగు రామన్న తెలిపారు. నాయీ బ్రాహ్మణుల వృత్తి నైపుణ్యం కోసం రూ.20 కోట్లు కేటాయించామన్నారు. శిక్షణ పొందిన 138 మంది నాయీ బ్రాహ్మణ యువతీ, యువకులు భవిష్యత్తులో తమ కాళ్లపై నిలదిక్కుకోవాలన్నారు. బీసీ వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టిని సారించారని, రానున్న బడ్జెట్లో బీసీ వర్గాల బడ్జెట్ రెట్టింపు కానుందని ఆయన అన్నారు. బ్యాంకు లింకేజీ లేకుండా అర్హులైన బీసీ వర్గాలకు నేరుగా రుణాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీ.శ్రీనివాస్ గౌడ్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ ఎండీ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎబీసీడబ్ల్యూడీవో సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి జోగు రామన్న

సహాయ బీసీ సంక్షేమ అభివృద్ధి అధికారుల సంఘం క్యాలెండర్ను మంత్రి జోగు రామన్న సోమవారం సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీ. శ్రీనివాస్ గౌడ్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మేడారానికి వెళ్లి థ్రిల్ అయ్యాను : వెంకయ్య



న్యూఢిల్లీ, సూర్యప్రధానప్రతినిధిః మేడారం జాతరపై ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు రాజ్యసభలో ప్రస్తావించారు. మేడారం జాతర బ్రహ్మాండంగా జరిగిందన్న వెంకయ్య.. సమ్మక్క - సారలమ్మ జాతర ఔనత్యాన్ని సభ్యులకు వివరించారు. గత శుక్రవారం మేడారం జాతరను సందర్శించిన అనుభావాన్ని సభ్యులతో ఆయన పంచుకున్నారు. ఎనిమిది రాష్ట్రాల నుంచి కోటి 50 లక్షల మంది జాతరకు హాజరైనట్లు తెలిపారు. ఈ జాతరను వెంకయ్యనాయుడు మినీ కుంభమేళాగా వర్ణించారు. గిరిజనుల జాతర ఎంతో గొప్పగా జరిగిందన్నారు. ఆదివాసీలు పెద్ద సంఖ్యలో ఈ జాతరలో పాల్గొనడం థ్రిల్లింగ్ గా ఫీలయ్యానని చెప్పారు. భక్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించిందని వెంకయ్య పేర్కొన్నారు

గాంధీలో వైద్య విద్యార్థుల ఆందోళన



హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధి : తమపై సూపరింటెండెంట్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి ముందు పీజీ వైద్య విద్యార్థులు ఆందోళనకు దిగారు. విధులు బహిష్కరించి ఆందోళన చేశారు. సూపరింటెండెంట్ శ్రావణ్ కుమార్ తమకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. తాము కష్టపడి విధులు నిర్వహిస్తుంటే సూపరింటెండెంట్ తమను వేధిస్తున్నారని ఆరోపించారు. కార్యాలయం నుంచి సూపరింటెండెంట్ బయటకు రాకపోవడంతో కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఆసుపత్రి ప్రైవేటు రక్త పరీక్షల విభాగంలో కొందరు, గాంధీలోని కొందరు వైద్యులు కుమ్మక్కై ఈ తతంగం నడిపిస్తున్నారని సూపరింటెండెంట్ ఆరోపించారు.

మత్స్యకారులకు జనసేన అండ

- ఏపీలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన మత్స్యకారులు
- మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చే అంశంపై ప్రభుత్వం భరోసా ఇవ్వాలి
- వారి కష్టాలపై అధ్యయనం చేస్తా
- ఈ నెల 21న శ్రీకాకుళంలో పర్యటిస్తా
- మత్స్యకారులతో పవన్ కల్యాణ్ భేటీ

హైదరాబాద్,సూర్యబ్యూరో: తమ సమ్యలను పరిష్కారించాలని ఏపీలో మత్స్య కారులు నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వం తమ సమస్యలపై దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు. సోమవారం ఏపీలోని వివిధ జిల్లాల మత్స్య కారులు జనసేన అధనేత, సినీనటుడు పవన్ కల్యాణ్ కలిసి చర్చించారు. హైదరాబాద్‌లోని జనసేన కార్యాలయంలో సమావేశం లో మత్స్యకారులతోపవన్ మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. కాగా, వివిధ వర్గాల వారి సమస్యలు తెలుసుకుని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ముందు ఉంచుతానని ఇటీవలే పవన్ కల్యాణ్ చెప్పిన విషయం తెలిసిందే.తీర ప్రాంతంలో కాలుష్యం వల్ల మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు మేనిఫెస్టోలో ఉంచిన హామీలకు కట్టుబడి ఉండాలని,వాటిని నెరవేర్చాలని పవన్ అన్నారు. మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని, వారి సమస్యలపై మరింత అధ్యయనం చేస్తానని పవన్ తెలిపారు. తాను ఈ నెల 21న శ్రీకాకుళంలో పర్యటిస్తానని తెలిపారు. మత్స్యకారులకు అండగా ఉంటానని చెప్పారు. అలాగే, తీర ప్రాంతంలో కాలుష్యం వల్ల మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. శాంతియుతంగా వారు చేస్తోన్న దీక్షలను అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. మత్స్యాకారులను ఎస్టీల్లో చేర్చే అంశంపై ప్రభుత్వం భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.



వామపక్షాల బంద్‌కు వైసీపీ మద్దతు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసనగా ఈనెల 8న వామపక్షాలు పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, దుగ్గరాజపట్నం, విశాఖ రైల్వేజోన్, కడప స్టీల్ ప్యాక్టరీ సహా విభజనచట్టం ప్రకారం రావాల్సిన అన్ని అంశాలపైన తీరని అన్యాయం జరిగిందని, ఈ క్రమంలో ఏ పార్టీ ఎలాంటి ఆందోళన చేపట్టినా వైసీపీ మద్దతు ఇస్తుందని పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. దీనికి అనుగుణంగానే వామపక్షాలు చేపట్టిన రాష్ట్ర బంద్‌కు పూర్తి మద్దతు ఉంటుందని తెలిపింది. విభజన హామీల అమలు కోసం నాలుగేళ్లుగా తాము పోరాడుతున్నామని, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడబోమని వైసీపీ స్పష్టం చేసింది.

పాలన వికేంద్రీకరణతో ప్రజలకు లాభం

- తెలంగాణ మున్సిపల్ కమీషనర్ల డైరీ ఆవిష్కరణ
- మంత్రి కెటి రామారావు

హైదరాబాద్,సూర్యప్రధానప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం పరిపాలనలో వికేంద్రీకరణ సూత్రాన్ని బలంగా నమ్ముతుందని, పాలన వికేంద్రీకరణ ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా చేరుతాయని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కెటి రామారావు అన్నారు. సోమవారం సచివాలయంలో తెలంగాణ మున్సిపల్ కమీషనర్ల డైరీ ని మంత్రి ఆవిష్కరించారు. మున్సిపాలిటీలలో ఇప్పటికే పలు సంస్కరణలు చేపట్టామన్నారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీలకు, కార్పోరేషన్లకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించామన్నారు. పట్టణాల్లో ఇప్పటికే అర్బన్ మిషన్ భగీరథ ద్వారా రూ. 4500 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నామని గుర్తు చేశారు. ఇప్పటికే 15 వేలకు మించి జనాభా ఉన్న



పంచాయితీలను నగర పంచాయితీలుగా, మున్సిపాలిటీలుగా మార్చేందుకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందన్నారు. వీటి ఏర్పాటు చేయడంతోపాటు నిధులను కూడా ఇస్తామన్నారు. ఇలా వీకేంద్రీకరణ ద్వారా ప్రజలకు పాలన ఫలాలు అందుతాయని తెలిపారు. జీహెచ్ఎంసీ లోనూ మరిన్ని సర్కిళ్లను, జోన్లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ సంస్కరణల అమలులో మున్సిపల్ కమీషనర్ల కీలక పాత్ర వహించాలన్నారు. కమీషనర్ల తాము పనిచేస్తున్న పట్టణాలపైన ప్రత్యేక ముద్ర చాటుకునేలా పనిచేయాలన్నారు. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులతో కలసి సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ ఎడాది పలు పథకాలు కీలకమైన దశకు చేరుకున్నాయని, వాటిని పూర్తి చేసే దిశగా పనిచేయాలన్నారు. మున్సిపల్ కమీషనర్ల ప్రమోషన్లు, ఖాళీల భర్తీ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఇప్పట్లో తెగదెంపులు చేసుకోరు



రాజమండ్రి, మేజర్‌న్యూస్ : కేంద్రంతో చంద్రబాబు నాయుడు ఇప్పట్లో తెగదెంపులు చేసుకోరని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. టీడీపీ బెదిరింపులతో ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. ఉండవల్లి అరుణ్ కుమార్ సోమవారం ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ వెల్‌లోకి వెళ్లి టీడీపీ ఎంపీలు పోరాటం చేస్తే ఏం ప్రయోజనం లేదన్నారు. ఆంధ్రాకు ఏమిచ్చినా కాంట్రాక్టర్ల కోసమే కానీ, ప్రజల కోసం కాదన్న అభిప్రాయంలో కేంద్రంలో ఉందని ఉండవల్లి వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకు కేంద్రంతో పోరాటానికి ఇంకా అవకాశం ఉందని, నేరుగా పోరాటం చేయాలని సూచించారు. కేంద్ర బడ్జెట్‌పై ఉండవల్లి అరుణ్ కుమార్ పెదవి విరిచారు. రైతులకు గిట్టుబాటు ధర శుద్ధ అబద్ధమని ఆయన అన్నారు. వైద్యానికి ఐదు లక్షల బీమా పథకంలో అర్థం పర్థం లేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు గత నాలుగేళ్లుగా బడ్జెట్‌లో ఏం జరిగిందో ఇప్పుడూ అదే జరిగిందన్నారు. విభజన చట్టంలో భాగంగా విశాఖలో పెడతామన్న రిఫైనరీని ఇప్పుడు ముంబాయిలో పెడుతుంటే ఏమనాలని ఆయన ప్రశ్నించారు

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఆశించిన కేటాయింపులు జరగలేదు

- కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాం
- రాష్ట్రా అభివృద్ధి కోసం పోరాడతాం
- ఏపీ సమాచార శాఖమంత్రి కాల్వ శ్రీనివాసులు

అమరావతి,సూర్యబ్యూరో: బాధ్యతాయుతమైన ప్రభుత్వ నేతగా చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు ఆశించిన కేటాయింపులు జరగలేదని ఏపీ సమాచార శాఖ మంత్రి కాల్వ్ శ్రీనివాసులు అన్నారు. సచివాలయం 4వ బ్లాక్ పబ్లిసిటీ సెల్ లో సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడారు. బడ్జెట్ లో రాష్ట్ర రెవెన్యూ లోటు, నూతన రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్ అంశాల ప్రస్తావన లేకపోవడంతో రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచంలోని తెలుగువారందరూ అసహనానికి గురయ్యారని, కొందరు ఆగ్రహావేశాలు కూడా వ్యక్తం చేశారని చెప్పారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వ నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అసంతృప్తిని వ్యక్తం చేశారని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల



ప్రయోజనాలే పరమావధిగా భవిష్యత్ కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. బీజేపీ మిత్రపక్షమైనా తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామని, రాష్ట్రాభివృద్ధి కోసం పోరాడతామని కాల్వ శ్రీనివాసులు చెప్పారు. బడుగు, బలహీన వర్గాల వేదికగా తమ పార్టీ అవతరించిందని, ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నప్పటికీ తమ ఆలోచనలు, నిరసనలు తెలియజేస్తామ్మి, రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు. బడ్జెట్ లో రాష్ట్రానికి అన్యాయం జరిగినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో అడగవలసి ఉందని అన్నారు. బడ్జెట్ లోని అన్ని అంశాలను అధ్యయనం చేస్తున్నామని, టీడీపీ ఎంపీలు కేంద్రాన్ని నిలదీస్తున్నారని కాల్వ శ్రీనివాసులు తెలిపారు. ఫలితాలు సాధించేవరకు పోరాడతామని చెప్పారు. విభజన హామీలు నెరవేర్చే విషయంలో అన్ని పార్టీలు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎక్కడైతే విభజన జరిగిందో అక్కడే న్యాయం జరగాలన్నారు. పార్లమెంటుని వేదిక చేసుకొని తమ పార్టీ ఎంపీలు తమ వాదన వినిపిస్తున్నారని చెప్పారు. విభజన చట్టంలో చెప్పింది చేయమని అడుగుతున్నట్లు తెలిపారు. కొన్ని కార్యక్రమాలకు కేంద్రప్రభుత్వం సాయం చేస్తోందని, ఆ విషయం తాము చెబుతూనే ఉన్నామన్నారు. కేంద్రం సహకరిస్తే రాష్ట్రాన్ని ఇంకా అభివృద్ధి చేస్తామని చెప్పారు.

రాష్ట్ర బంద్‌కు అన్ని పక్షాల మద్దతు : సీపీఐ నేత కె.రామకృష్ణ



విజయవాడ, మేజర్‌న్యూస్ : కేంద్ర బడ్జెట్‌లో మోదీ ప్రభుత్వం రాష్ట్రం పట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరును నిరసిస్తూ 8వ తేదీన వామపక్షాలు నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు రాజకీయ పార్టీలతో పాటు ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ తెలిపారు. నాలుగేళ్లుగా అన్ని విషయాల్లోనూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తోందన్నారు. ఆదివారం దాసరి భవన్‌లో సీపీఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యుడు జల్లి విల్సన్, జి.ఓబులేసు లతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. మోదీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై రాష్ట్ర ప్రజలందరూ ఏకాభిప్రా యంతో ఉన్నారనే సంకేతాన్ని ఢిల్లీకి చేర్చడమే ఈ బంద్ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.



బీజేపీ దారెటు?

- ఒంటరిగానే బరిలోకి దిగనుందా?
- ఏపీలో బాబుతో పొత్తుపై నీలి నీడలు
- తెలంగాణలో టీఆర్ఎస్‌తో తలపడేందుకు సై
- ప్రాంతీయ పార్టీల పతనమే కమలనాధుల వ్యూహం
- వచ్చే ఎన్నికల్లో ఆంధ్రాకు ప్రత్యేక హెూదా మంత్రం
- తెలంగాణలో బిసిలకు రాజ్యాధికార తంత్రం
- 2019లో తెలుగు రాష్ట్రాలలో బిజెపి కొత్త ఎత్తులు
- ఇరు రాష్ట్రాలలో బిజెపి బలోపేతానికి కసరత్తు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దేశ వ్యాప్తంగా బిజెపి హవా కొనసాగుతోంది. మోదీ పాలన పట్ల ప్రజలు మొగ్గుచూపుతున్నారు. కనీవిని ఎరుగని రీతిలో కమల నాథులకు ప్రజలు పట్టం కడుతున్నారు. దీంతో ప్రత్యక్ష, పరోక్షంగా దేశంలోని 17 రాష్ట్రాలలో పాలన కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో ఉత్తరాదిన బలోపేతమైన బిజెపి దక్షిణాదిన శక్తివంతమైన పార్టీగా అవతరించేందుకు అడుగులు ముందుకు వేస్తోంది. ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు చూస్తుంటే.. మోదీ పని తీరును ప్రజలు ఏ విధంగా స్వాగతిస్తున్నారో తెలిసిపోతుంది. దేశ వ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ విజయం సాధించే విధంగా మోదీ పరిపాలన సాగుతోంది. ఈ నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీ విజయం సాధించడం సాధ్యమనిపిస్తోంది. కర్ణాటకలో మొదలు పెట్టి తెలుగు రాష్ట్రాల్లో పార్టీ పాగా వెయ్యడం కొద్ది రోజుల్లోనే జరగనుంది. 2019 ఎన్నికల్లో తెలుగు రాష్ట్రాలలో ఒంటరిగా పోటీ చేసిన ప్రాంతీయ పార్టీలైన టీఆర్ఎస్, తెలుగుదేశం పార్టీలకు మట్టి కరిపించేందుకు బిజెపి ఇప్పటికే రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నట్లు సమాచారం. ఎపిలో ప్రత్యేక ప్యాకేజీ, ప్రత్యేక హోదా మంత్రాన్ని తెరపైకి తెచ్చి అక్కడి ఓట్లు దక్కించుకోవాలన్నదే బిజెపి లక్ష్యంగా కనపడుతోంది. తెలుగుదేశం పార్టీ బిజెపి తమతో కలిసి ప్రయాణిస్తుందన్న కలలకు కమల నాథులు కళ్లెం వేయనున్నట్లు తెలియకనే తెలుస్తోంది. కేంద్రంతో రాజీపడి ఉండాలని బాబు పదేపదే చెబుతున్న విషయం తెలిసిందే. పైపెచ్చు ప్యాకేజీ పేరిట, పరిశ్రమల పేరిట కేంద్ర అడుగులకు మడుగులు ఒత్తుతున్న చంద్రబాబుకు వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్, వైకాపాను ధీటుగా ఎదుర్కొనేందుకు బిజెపి పొత్తు అవసరమని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే ప్రాంతీయ పార్టీల పతనమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బిజెపి ఇకపై వచ్చే ఎన్నికలలో ఒంటరి పోరుకే సమాయత్తమవుతోందని ప్రాంతీయ పార్టీలు గుర్తించడం లేదు. ఒంటరిపోరుతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తెచ్చేలా 2018 నాటికి మార్గదర్శక ప్రణాళిక (రోడ్ మ్యాప్) సిద్ధం చేయాలని ఇప్పటికే ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా తెలంగాణ బీజేపీ నేతలకు సూచించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా తెలంగాణలో పార్టీ బలోపేతంతోపాటు రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని , నిత్యం ప్రజా సమస్యలపై పోరుబాట పట్టాలని కేంద్ర నేతలు స్థానిక బిజెపి నేతలకు పిలుపు నిచ్చారు. తెలంగాణలో చేతివృత్తులు, బలహీనవర్గాలవారిని బిజెపి ఆకర్షించే పనిలో ఉంది. తెలంగాణలో దళితులను ముఖ్యమంత్రి చేస్తానని అధికారం పీఠం చేజిక్కించుకున్న కెసిఆర్ దారిలోనే బిజెపి సైతం బిసిలకు రాజ్యాధికారం అన్న నినాదంతో బలపడేందుకు వ్యూహాలు రచిస్తోంది. మరో చాన్స్ ఇస్తే తెలంగాణ అభివృద్ధికి మరింత పాటుపడతామని తెరాస వచ్చే ఎన్నికల్లో ప్రచారం చేసుకునే అవకాశాలున్నాయని, ఈక్రమంలో తెరాస అజెండాకు ధీటుగా బిజెపి సమాలోచనలు సాగిస్తోంది. ఆలాగే తెలంగాణ తెచ్చింది మేమేనని, తెలంగాణ ఇచ్చింది మేమేనన్న నినాదాలు మరుగున పడే అవకాశాలు సైతం లేకపోలేదు. తెలంగాణ ఎవరు ఇచ్చినా, ఎవర తెచ్చినా? అభివృద్ధి సాధించడమే తమ ముఖ్య లక్ష్యమని బిజెపి తేల్చిచెప్పే అవకాశాలున్నాయి. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అమిత్‌షా తెలంగాణ నేతలకు పదే పదే సూచించడం పట్ల తెలంగాణలో బిజెపి ఒంటరిపోరుకు సిద్ధమౌతోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. తెలంగాణలో 2019లో తెరాస, కాంగ్రెస్, మహాకూటమిలు బరిలో నిలిచే అవకాశాలున్నాయి. తెలంగాణ జెఏసీ నేత కోదండ రాం సహాయంతో ఓ ప్రధాన పార్టీ ఎన్నికల బరిలోకి దిగే అవకాశాలున్నాయని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. దీంతో కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో తెరాస, కాంగ్రెస్‌ల మధ్య తీవ్రమైన పోటీ ఉంటుందని బావిస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయాల్లో సరికొత్త రీతిలో తన సొంత సర్వేలో 2019 ఎన్నిక ల్లో 106 సీట్లు సాధిస్తుందని చెప్పడం వెనుక కేసీఆర్ ఆంతర్యం అర్థమౌతోంది. తెరాసకు మహాకూటమికి మధ్య ఎన్నికల పోటీ ఉంటుందని ఊహించుకుంటున్నట్లు తెలియకనే తెలుస్తోంది. అయితే అనూహ్యం సరి కొత్త ఎజెండాతో 2019 ఎన్నికల్లో బిజెపి తెలంగాణలో ఎవరూ ఊహించని రీతిలో సీట్లు కైవసం చేసుకునే యత్నాలు సాగిస్తోంది. గత 15 సంవత్సరాలుగా యూపీలో ఉనికిసైతం లేని బిజెపి ఒక్కసారిగా అత్యధిక సీట్లు సాధించిన విషయం విదితమే. వచ్చే ఎన్నికల్లో తమతో కలిసి వస్తుందని చంద్రబాబు కలలకు, 2019లో విజయం మాదేనన్న తెరాస ధీమాకు బిజెపి చెక్ పెట్టేందుకు ఒంటరిపోరుకు సిద్ధమౌతోందని చెప్పకతప్పదు. ఈక్రమంలో తెలంగాణలో 95శాతం ఉన్న బడుగులను ఏకం చేయడం, ఆపై ఆయా వర్గాల నేతలకు రాజ్యాధికారం కల్పించడంలో బిజెపి కసరత్తు ప్రారంభించింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కేసులతో సతమతమౌతున్న నేతలకు బిజెపి శరణమా? మరణమా? అంటూ కీలక రాజకీయాలకు బిజెపి వ్యూహాలు రచిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కుల రాజకీయాలకు కళ్లెం వేసి రాజ్యాధికారం చేజిక్కించుకునేందుకు బిజెపి సరికొత్త ఎత్తులకు శ్రీకారం చుట్టనుందన్నది సమాచారం.

హెూదాపై విజయసాయి రెడ్డి ప్రైవేట్ బిల్లు?

బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయి రెడ్డి ప్రవేశ పెట్టిన ప్రైవేటు బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం లభించింది. త్వరలోనే రాజ్యసభలో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హోదా సాధించే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. రాష్ట్రానికి సంజీవని వంటి ప్రత్యేక హోదా సాధనలో విజయ సాయిరెడ్డి పార్టీ తరపున అలుపెరగని పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే.



రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయిన మంత్రి కేటీఆర్

వైసీపీకు రాష్ట్ర ప్రయోజనాలకన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యం

టీడీపీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యాల రావు

అమరావతి,సూర్యబ్యూరో: వైసీపీకు రాష్ట్ర ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యమని డొక్కా మాణిక్యవర్రప్రసాద్ ధ్వజమెత్తారు. ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర్రప్రసాద్ మీడియాతో మాట్లాడారు. సోము వీర్రాజు బీజేపీ కంటే వైసీపీ నేతగానే ఎక్కువ పనిచేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఆయన మిత్రధర్మాన్ని మరిచి ఇష్టారీతిన మాట్లాడుతున్నారని, పద్దతి మార్చుకోకపోతే సహించేది లేదని హెచ్చరించారు. స్వతంత్ర అభ్యర్థి కంటే తక్కువ ఓట్లు వచ్చిన వీర్రాజును తాము ఎమ్మెల్సీని చేశామన్నారు.

వైసీపీ నేతల తరహాలో మాట్లాడే బదులు ఆ పార్టీలో చేరి పోవాలని సూచించారు. కేసుల మాఫీ కోసం జగన్ పార్టీ పూర్తిగా కేంద్రం ముందు మోకరిల్లిందని బడ్జెట్ బాగుందంటూ కేంద్రాన్ని ప్రశంసించడమే అందుకు నిదర్శనమని అన్నారు. వైసీపీకు రాష్ట్ర ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యమని డొక్కా మాణిక్యవర్రప్రసాద్ ధ్వజమెత్తారు.

వ్యక్తిగత వ్యాఖ్యాలపై సంయమనం పాటించాలి : సీఎం చంద్రబాబు

అమరావతి,సూర్యబ్యూరో: సోము వీర్రాజు వ్యాఖ్యలపై ప్రతిస్పందించొద్దంటూ నేతలకు టీడీపీ అధిష్ఠానం ఆదేశించింది. వ్యక్తిగత వ్యాఖ్యల విషయంలో సంయమనం పాటించాలని సీఎం చంద్రబాబు సూచించారు. విమర్శల విషయంలో బీజేపీకి..టీడీపీకి తేడా ఉండాలన్నారు. సోము వీర్రాజు దిష్టిబొమ్మలు దహనం లాంటి కార్యక్రమాలు చేపట్టవద్దని శ్రేణులకు టీడీపీ అధిష్ఠానం ఆదేశించింది.

అమెరికాలో పరువు తీసిన లోకేష్

వైసీపీ నేత జోగి రమేష్



విజయవాడ, మేజర్‌న్యూస్ : అమెరికాలో టీడీపీ అధికారంలోకి వస్తుందని లోకేష్ చెప్పడం విడ్డూరంగా ఉందని, లోకం తెలియని లోకేష్ అమెరికాలో మన పరువు తీశాడని వైసీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే జోగి రమేశ్ విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తన కుమారుడు నారా లోకేష్‌కి కాస్త జ్ఞానం నేర్పాలని సూచించారు.మన ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాకపోవడానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కారణమన్నారు. విలేకరులతో మాట్లాడుతూ అసమర్ధ ముఖ్యమంత్రి పాలన చేస్తే మన పరిస్థితి ఇలాగే ఉంటుందని వ్యాఖ్యానించారు. నాలుగేళ్లుగా మీ మోసపూరిత మాటలు వినీ వినీ రాష్ట్ర ప్రజలు విసిగిపోయారన్నారు. ప్రత్యేక హోదా భిక్ష కాదని, మన ఆంధ్రుల హక్కు అని వ్యాఖ్యానించారు. ఇంకా ఎన్నాళ్లు ఈ నాటకాలు ఆడతారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులను ఉద్దేశించి ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రత్యేక హోదా కోసం యువత, విద్యార్థులు గళమెత్తుతున్నారని వ్యాఖ్యానించారు. బీజేపీ సీనియర్ నేత సోము వీర్రాజు ప్రశ్నలకు చంద్రబాబు డక్ ఔట్ అయ్యాడని, దీంతో ఎక్స్‌ట్రా ప్లేయర్స్ బుద్దా వెంకన్న, కాల్వ శ్రీనివాసులని రంగంలోకి దించారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేగా గెలక ముందు రెండు ఎకరాలు ఉన్న చంద్రబాబు నాయుడు రూ. 2 లక్షల కోట్లు ఎలా సంపాదించారని నేరుగా ప్రశ్నించారు. మీ మిత్ర పక్ష నేత సోము వీర్రాజు ప్రశ్నలకు ఇప్పటివరకు చంద్రబాబు ఎందుకు స్పందించలేదని టీడీపీ నేతలను ప్రశ్నించారు. చంద్రబాబు బదులు టీడీపీ నేతలు పూనకం వచ్చినట్లు ఊగిపోతున్నారని, బుద్దా వెంకన్న కాదు బుద్ధి లేని వెంకన్న అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు బయటికి వచ్చి సమాధానం చెప్పాలని లేదంటే సీబీఐ విచారణకు సిద్ధం కావాలని అప్పుడే నిజాలు బయటికి వస్తాయని వ్యాఖ్యానించారు. సోము వీర్రాజు చెప్పిన మాటలు అక్షర సత్యమని, తాము ఇదే విషయం ఎప్పుడో చెప్పామని వెల్లడించారు. బడ్జెట్ పై టీడీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని గట్టిగా మాట్లాడితే బీజేపీ నాయకులు, టీడీపీ నేతలకు జైల్లో పెడతారనే భయం చుట్టుకుందని వ్యాఖ్యానించారు. ఎంపీలతో మీటింగ్ అంటూ పార్లమెంట్ బయట డ్రామాలు ఆడారని, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపించారు. సోము వీర్రాజు ఆరోపణలకు చంద్రబాబు వెంటనే బయటికి వచ్చి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు

జగన్‌కు బైక్ గిఫ్ట్ ఇచ్చిన అభిమాని





నెల్లూరు, మేజర్‌న్యూస్ : రాజన్న తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఓ అభిమాని వినూత్నమైన కానుక అందచేశాడు. నెల్లూరు జిల్లా కొవూరు నియోజకవర్గంలో ప్రజాసంకల్పయాత్ర చేస్తున్న ఆయనకు సోమవారం దేవురపాలెంకు చెందిన కార్పొరేటర్ శివ ప్రత్యేకంగా చెక్క (ఉడ్)తో చేసిన బైక్‌ను కానుక ఇచ్చి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఆ బైక్ ఎక్కి కొద్దిసేపు కూర్చొన్నారు. వైఎస్ జగన్ పాదయాత్రలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పార్టీ నేత నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డితో పాటు పలువురు పార్టీ నేతలు,అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇక పాదయాత్రలో భాగంగా వైఎస్ జగన్ కొవూరు నియోజకవర్గంలో రైతులతో మమేకం అయ్యారు. నవరత్నాలతో జీవితాలకు ఓ భరోసా వచ్చిందని ఈ సందర్భంగా రైతులు, మహిళలు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో రైతులంతా సస్యశ్యామలంగా ఉండేవారని, ఆయన మాదిరిగానే వైఎస్ జగన్ కూడా రైతులకు మేలు చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. చంద్రబాబును నమ్మి మోసపోయామని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రుణాలు మాఫీ చేస్తామని మాట ఇచ్చి దగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్వాక్రా రుణాలు కూడా మాఫీ కాలేదన్నారు. అందుకే వైఎస్ జగన్ సీఎం కావాలని అందరం కోరకుంటున్నామని రైతులు, మహిళలు తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో నెలకు రూ.20 కరెంటు బిల్లు కట్టేవారమని, ఇవాళ నెలకు రూ.300 బిల్లు కట్టాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రతి విత్తనంలో, మందులో కల్తీ చేసి రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ రావాలని మహిళలు నినదించారు.

హోదాపై లోక్ సభలో వైసీపీ నోటీసు



న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సోమవారం లోకసభలో నోటీసు ఇచ్చింది. నాటి ప్రధానమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలంటూ రూల్ 184వ నిబంధన కింద చర్చకు అనుమతించాలని నోటీసులో కోరింది. ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై చర్చకు అనుమతి ఇవ్వాలని కోరుతూ లోక్సభ స్పీకర్ సుమిత్రా మహజన్‌కు వైసీపీ ఎంపీలు నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు రాయలసీమ, ఉత్తరాంధ్రకు స్పెషల్ డెవలప్‌మెంట్ ప్యాకేజీ, పోలవరం, రామయపట్నం ఓడరేవు పూర్తి చేయాలన్నారు. కాగా పార్లమెంట్లో 184 వ నిబంధన కింద ఏ పార్టీ అయినా ఒక అంశంపై చర్చకు పట్టుబట్టి ఓటింగ్ సైతం కోరవచ్చు

టీడీపీ ఎంపీలు చెప్పినదంతా ఓపిగ్గా విన్న రాజ్‌నాథ్



ఢిల్లీ,సూర్యబ్యూరో: కేంద్ర హోంమత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో టీడీపీ ఎంపీల భేటీ ముగిసింది. ఈ భేటీలో కేంద్రమంత్రులు అశోకగజపతిరాజు, సుజనా చౌదరి, ఎంపీలు తోట నరసింహం, నిమ్మల కిష్టప్ప, రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై వివరించారు. ఆదివారం రాజ్‌నాథ్‌సింగ్, సీఎం చంద్రబాబుకు ఫోన్ చేసిన విషయం తెలిసిందే. సోమవారం ఉదయం టీడీపీ ఎంపీలు పార్లమెంట్ ఎదుట నిరసన తెలిపారు. ఎంపీల నిరసనతో సాయంత్రం కలవాలని రాజ్‌నాథ్, ఎంపీలకు కబురు పంపారు. ఈ పిలుపుతో అశోకగజపతిరాజు, సుజనా చౌదరి, ఎంపీలు భేటీ అయ్యారు.ఇప్పటికే ఏపీలో పెండింగ్ ఉన్న సమస్యలపై టీడీపీ నేతలు నివేదిక సమర్పించారు. ఈ నివేదికను కేంద్ర హో మంత్రికి ఇచ్చారు. బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయాన్ని ప్రస్తావించారు. విభజన హామీలు, రైల్వే జోన్ అంశాలను మరోసారి రాజ్‌నాథ్‌కు గుర్తుచేశారు. పెండింగ్ అంశాలపై నివేదిక ఇచ్చారు. టీడీపీ నేతలు చెప్పిన సమస్యలను రాజ్‌నాథ్ ఓపిగ్గా విన్నారు. అందుబాటులో అధికారులు లేకపోవడంతో మంగళవారం మళ్లీ భేటీ అవుదామని రాజ్‌నాథ్ చెప్పారు

పార్లమెంట్ ఆవరణలో టీడీపీ ఎంపీల నిరసన

వెంటనే ఏపీని ఆదుకోవాలని ఎంపీల డిమాండ్



ఢిల్లీ,సూర్యబ్యూరో: ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకోవాలని, విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, తెలుగుదేశం పార్టీ ఎంపీలు పార్లమెంట్ లోని గాంధీ విగ్రహం ముందు ధర్నా చేశారు. ఆ పార్టీ ఎంపీలు, కేంద్ర మంత్రులు అశోక్ గజపతి రాజు, సుజనా చౌదరి గైర్హాజరు కావడం గమనార్హం. వారిరువురూ తమ కార్యాలయాల్లోనే ఉండిపోయారు. ఆందోళనలకు వారు దూరంగా ఉండటంపై పార్టీ నేతలు స్పందిస్తూ, కేంద్ర మంత్రులుగా ఉన్న కారణంగానే వారు ధర్నాలో పాల్గొనలేదని వెల్లడించారు. పార్లమెంట్ ముందు ధర్నాలో ఎంపీలు కింజరాపు రామ్మోహన్ నాయుడు, గల్లా జయదేవ్, టీజీ వెంకటేష్, తోట నరసింహం, ఎన్. శివప్రసాద్, నిమ్మల కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు

నేను ఎవరికీ భయపడను.. నన్ను ఎమ్మెల్సీ చేసింది బీజేపీనే

- మిత్రధర్మంలో భాగంగానే ఎమ్మెల్సీ పదవి వచ్చింది
- నన్ను టార్గెట్ చేస్తే, వారే ఇబ్బంది పడతారు
- టీడీపీతో పొత్తును నిర్ణయించేది పార్టీ అధిష్ఠానమే
- ఎమ్మెల్సీ సోము వీర్రాజు



అమరావతి,సూర్యబ్యూరో: ఏపీకి కేంద్ర ప్రభుత్వం ఎంతో చేస్తున్నప్పటికీ, ఎలాంటి సహకారం అందడం లేదని టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు చాలా దారుణమని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ తనను ఎమ్మెల్సీ చేసింది బీజేపీ అని టీడీపీ కాదని ఆయన తెలిపారు. మిత్ర పక్షంలో ఒప్పందం మేరకు తనకు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ముగ్గురు కలసి పోటీ చేస్తేనే ఏపీలో అధికారం వచ్చిందని తెలిపారు. టీడీపీ నేతల విమర్శలకు దీటుగా సమాధానం చెప్పగలనని అన్నారు. తాను ఎవరికీ భయపడబోనని వీర్రాజు చెప్పారు. బుద్దా వెంకన్న సహా తనను విమర్శిస్తున్న వారందరూ తనకు స్నేహితులేనని అన్నారు. వెనుక నుంచి ఎవరో రాసిస్తేనే, వాళ్లు మాట్లాడుతున్నారని చెప్పారు. తనను టార్గెట్ చేస్తే ఇబ్బంది పడతారని హెచ్చరించారు. జగన్ పార్టీతో తనకు కానీ, తమ పార్టీకి కానీ ఎలాంటి సంబంధం లేదని అన్నారు. పార్టీ మారిన వైసీపీ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తనకు ఎలాంటి సొంత అజెండా లేదని ఆయన స్పష్టం చేశారు. టీడీపీతో పొత్తు తెగిపోతుందని తాను ఎన్నడూ చెప్పలేదని దీన్ని నిర్ణయించేది పార్టీ అధిష్ఠానమని చెప్పారు.

జగన్‌ను కలసిన నర్సులు



నెల్లూరు, మేజర్‌న్యూస్ : ప్రజా సంకల్పయాత్రలో ఉన్న వైఎస్ జగన్‌ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నర్సులు కలిసి, తమ గోడు వెళ్లబోసుకున్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చాలీ చాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొన్నామని వైఎస్ జగన్ వద్ద వాపోయారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందరికి న్యాయం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.

ఆర్టీసీ ఎండీ రమణారావుకు 'స్ఫూర్తి' పురస్కారం

- అవార్డును అందజేసిన సేవ్ లైఫ్ ఫౌండేషన్
- సిబ్బంది, కార్మికులకే అవార్డు అంకితం : ఎండీ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : కార్మికులు, సిబ్బంది, అధికారుల కృషితో పాటు ప్రభుత్వ పొత్సాహంతోనే ఆర్టీసీకి గుర్తింపు లభిస్తున్నదని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండీ జీవీ రమణారావు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలోనూ సంస్థ ప్రత్యేక గుర్తింపు పొందడం వెనుక సమిష్టి కృషి ఉందన్నారు. రోడ్డు భద్రతలో అతి తక్కు ప్రమాదాల రేటు సధించడం, ఇంధన పొదుపుతో పాటు వాయి కాలుష్య నివారణకు బయోడీజిల్ వంటి చర్యలకుగానూ 'సేవ్ లైఫ్ ఫౌండేషన్స్‌' నిర్వహకులు ఎండీ జీవీ రమణారావుకు 'స్ఫూర్తి' పురస్కారం అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సలహాదారు కె.శ్రీధర్ , విజయ్‌లు ఈ అవార్డును అందజేసి రమణారావును సత్కరించారు. దేశంలోనే సురక్షిత ప్రయాణానికి మారుపేరుగా నిలిచిన టీఎస్‌ఆర్టీసీ జీరో యాక్సిడెంట్ రేటను సాధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం, ఆ దిశగా 10, 20, 30 ఏళ్ల నుంచి ఎలాంటి ప్రమాదాలు చేయని డ్రైవర్లనుగుర్తించి వారికి నగదు పారితోషికాలు అందజేయడం స్ఫూర్తిదాయకమని ఫౌండేషన్ నిర్వహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎండీ రమణారావు మాట్లాడుతూ ఈ పురస్కారం కార్మికులు, సిబ్బందికే చెందుతుందని చెప్పారు. ఈ అవార్డుతో మరింత బాధ్యత పెంచిందని, ప్రయాణీకులకు మెరుగైన రవాణా సౌకర్యాలు, సదుపాయాలు కల్పించడమే కాక సిబ్బంది, కార్మికుల సంక్షేమం కోసం కృషిచేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

సోము వీర్రాజు మిత్రద్రోహా? జగన్మోహన్ రెడ్డి ఏజెంటా?

- మిత్రపక్షం కోటాలో ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చాం
- కృతజ్ఞతా హీనుడు
- ఇలాంటి వాళ్ల వల్ల బీజేపీ ప్రతిష్ట మంటగలసిపోతోంది
- టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



అమరావతి,సూర్యబ్యూరో: టీడీపీ, ఆ పార్టీ అధినేత, నాయకులపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర వ్యాఖ్యలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తమకు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని, అదేసమయంలో, మిత్రధర్మాన్నీ గౌరవిస్తామని అన్నారు. కానీ, మిత్రధర్మాన్ని పాటించని సోము వీర్రాజు మిత్రద్రోహిగా తయారయ్యారని విమర్శించారు. అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న సోము వీర్రాజు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. బీజేపీలో సోము వీర్రాజుని కోతలరాయుడు అని అంటున్నారు. సోము వీర్రాజు కోతలరాయుడా? మిత్రద్రోహా? లేకుంటే జగన్మోహన్ రెడ్డి ఏజెంటా? ఇందుకు సోము వీర్రాజు సమాధానం చెప్పాలి. తెలుగుదేశం పార్టీని విమర్శించడం మానుకుని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ కు నిధులు వచ్చేట్టు చేసి, ప్రయోజనాలు కాపాడితే ఈ సోము వీర్రాజుని ప్రజలు మెచ్చుకుంటారు. బీజేపీకి గౌరవం, ప్రజల్లో ఆదరణ పెరుగుతాయి. అంతేతప్పా, జగన్మోహన్ రెడ్డి ఏజెంట్ గా సోము వీర్రాజు వ్యవహరిస్తే బీజేపీ పరువు మంటగలిసిపోతుంది. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన సోము వీర్రాజు కంటే ఇండిపెండెంట్ అభ్యర్థికే ఎక్కువ ఓట్లు వచ్చాయి. అయినా, మిత్రధర్మాన్ని గౌరవించి, బీజేపీ అధిష్ఠానం కోరిక మేరకు మిత్రపక్షం కోటాలో ఆయనకు ఎమ్మెల్సీ ఇచ్చాం. కనీసం కృతజ్ఞత కూడా చూపడం లేదు.. కృతజ్ఞతా హీనుడు సోము వీర్రాజు. ఇలాంటి వాళ్ల వలన బీజేపీ ప్రతిష్ట మంటగలసిపోతోంది. ఇలాంటి వాళ్లు మా పార్టీలో ఉంటే సస్పెండ్ చేసి ఉండేవాళ్లం. సోము వీర్రాజుని ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయమని అడగం.. సన్మార్గంలో నడవమని కోరుతున్నాం అని ఆంజనేయులు నిప్పులు చెరిగారు.

సీఎం చంద్రబాబుకు మంత్రి దేవినేని అభినందనలు



అమరావతి,సూర్యబ్యూరో: పోలవరం ప్రాజెక్టుతోపాటు ప్రాధాన్య ప్రాజెక్టుల పనుల పురోగతిపై 50వ సారి సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారని నీటిపారుదలశాఖ మంత్రి దేవినేని ఉమ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చేందుకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబుకు మంత్రి దేవినేని అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో జలవనరుల సంరక్షణ, సమర్ధ నీటి నిర్వహణకు ముఖ్యమంత్రి అహోరాత్రులు పనిచేస్తున్నారన్నారు. పోలవరం సహా 28 ప్రాధాన్య ప్రాజెక్టులు పూర్తి చేసి ఏపీని కరువు రహిత రాష్ట్రం చేయాలనేది సీఎం సంకల్పమని మంత్రి దేవినేని పేర్కొన్నారు.

రాజ్యసభపై ఏపీ కాంగ్రెస్ నేతల ఆశలు

- రాష్ట్రంలో నెగ్గుకు రావాలంటే పదవులు దక్కాల్సిందే
- కాంగ్రెస్ హైకమాండ్ వద్ద ఏపీ కాంగ్రెస్ నేతల మొర
- రఘువీరారెడ్డికి దక్కిన హామీ?
- పార్టీ అధ్యక్షుడిగా కొనసాగాలని రఘువీరారెడ్డికి మరో షరత్తు?
- అధ్యక్ష పీఠంపై పలువురు సీనియర్ల ఆశలు
- ఆర్థిక బలమున్న వారికేనన్న సంకేతాలిస్తున్న కాంగ్రెస్ హైకమాండ్
- వచ్చే ఎన్నికల నాటికి ఏపీ కాంగ్రెస్‌లో హైకమాండ్ జోష్ నింపేనా?
- పార్టీ నేతలకు రాజ్యసభ పదవులు దక్కేనా?



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : మరో ఏడాదిలో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఇప్పటికే పార్టీలో ఉన్న సీనియర్లను పార్టీలోనే కొనసాగేలా చేయడం ఏఐసీసీ నాయకత్వం ముందు ప్రస్తుతం ఉన్న సవాల్. రాష్ట్ర విభజన నిర్ణయంతో సీనియర్ నేతలు సైతం ఎన్నికల్లో గల్లంతై రాజకీయ భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఏపీ కాంగ్రెస్‌కు తిరిగి పూర్వ వైభవం సంతరిస్తుందా అన్న ధీమా నేతల్లో ఉంటే రాజకీయ భవిష్యత్తే లక్ష్యంగా ఇప్పటి వరకు కాంగ్రెస్‌లో కొనసాగిన నేతలు సైతం పక్క పార్టీలు వైపు చూస్తున్న తరుణంలో ఏపీలో పార్టీని కాపాడుకొనే పాచిక కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ వద్ద ఉందా అన్న చర్చ ఓవైపు సాగుతుంటే తిరిగి పూర్వవైభవం పొందేందుకు అవకాశాలు లేకపోలేదని హస్తం సీనియర్ నేతలు పేర్కొంటున్నారు. రాష్ట్రంలోని సీనియర్ నేతలకు రాజ్యసభ సీటు ఇస్తే తిరిగి ఏపీలో పార్టీ పుంజుకొనే అవకాశముంటుందని కాంగ్రెస్ సీనియర్ నేతలు చెబుతున్నారు. ఇదే విషయాన్ని పార్టీ హైకామండ్ వద్ద ప్రస్తావించి హస్తం సీనియర్ నేతలు తమ హస్త వాసిని ప్రదర్శించుకోవాలని ప్రయత్నాలు సాగిస్తున్నారు. అయితే ఏపీలో పార్టీకి తిరిగి పూర్వవైభవం తేలేకపోయినా కనీసం తుడిచిపెట్టుకొని పోకుండా కాపాడు కొనే ప్రయత్నాలు సైతం కాంగ్రెస్ హైకమాండ్ ప్రారంభిస్తోంది. ఇందుకోసం రాజ్యసభ పదవులు ఇచ్చి అక్కడి సీనియర్లలో నూతనోత్సాహం, రాష్ట్రంలోని పార్టీ నేతల, శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపాలని సమాలోచనలు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే త్వరలో మరిన్ని రాజ్యసభ సీట్లు ఖాళీ అయ్యే అవకాశమున్న తరుణంలో ఏపీ నుంచి ఒక్కరికి రాజ్యసభ సీటు కేటాయించాలని ఏపీ కాంగ్రెస్ నాయకత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఏపీ పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డికి ఆ అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయని ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రవిభజన అనంతరం ఏపీలో సంక్షోభ సమయంలో పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి పార్టీకోసం శ్రమిస్తున్న ఎన్.రఘువీరారెడ్డికి రాజ్యసభ ఛాన్స్ దక్కే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఈ విషయాన్ని ఏపీ పీసీసీ వర్గాలు సైతం ధృవీకరిస్తున్నాయి.

రాష్ట్రవిభజన తరువాత ఏపీ పీసీసీ అధ్యక్షుడిగా ఎన్.రఘువీరారెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఆయన పదవీ కాలం ఏడాది కిందటే ముగిసినా ఆయనే ఇప్పటికీ ఏపీ పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఏఐసీసీ కొత్త అధ్యక్షుడిగా రాహుల్‌గాంధీ రావడంతో వివిధ రాష్ట్రాల ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకు కొత్త అధ్యక్షులు వచ్చే అవకాశముంది. అయితే ఏపీ కాంగ్రెస్ పార్టీకి కొత్త అధ్యక్ష పదవి కోసం పార్టీలోని సీనియర్ నేతలు కొందరు విస్తృత ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఎన్నికలకు ముందు పార్టీ అధ్యక్ష పదవి చేపడితే ఎన్నికల రథసారిధిగా వారు కొనసాగుతారు. ఈ సమీకరణల దృష్ట్యాత ఏపీ పీసీసీ అధ్యక్ష పదవికీ కొంత డిమాండ్ పెరుగుతోందని తెలుస్తోంది. కానీ ఏపీ పీసీసీ అధ్యక్షుడిగా కొత్తగా ఎంపిక చేస్తే పార్టీలో సీనియర్ నేతతోపాటు ఆర్థికంగా బలవంతుడిగా ఉండే వాడినే ఎంపిక చేయాలని ఏఐసీసీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఏపీ పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఎన్.రఘువీరారెడ్డినే కొనసాగించే దిశగా కాంగ్రెస్ హైకమాండ్ సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏపీలో సంక్షోభంలో పార్టీ ఉన్న సమయంలో ఎన్.రఘువీరారెడ్డి బాధ్యతలు చేపట్టి పార్టీని జనంలోకి విస్తృతంగా తీసుకెళ్లే కార్యక్రమాలు చేపడుతున్నారు. అంతేకాకుండా తాను అనుకొన్నట్లుగా ఆర్థిక నేపథ్య అవసరాలను ఎన్.రఘువీరారెడ్డి మోయగలరని ఏఐసీసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ ఎన్.రఘువీరారెడ్డి మాత్రం రాజ్యసభ సీటుపై ఆశతో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ అధ్యక్షుడిగా కొనసాగే కంటే రాజ్యసభ సీటుపైనే ఆయన ఆసక్తి కనబర్చుతున్నట్లు సమాచారం. అయితే ఎన్.రఘువీరారెడ్డికి త్వరలో ఖాళీ అయ్యే రాజ్యసభ సీట్లలో ఆయనకు అవకాశం ఇచ్చే దిశగా కూడా ఏఐసీసీ నాయకత్వం సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ రకమైన హామీని రఘువీరారెడ్డికి కాంగ్రెస్ హైకమాండ్ ఇచ్చినట్లు సమాచారం. కానీ పార్టీ అధ్యక్షుడిగా ఆయనే కొనసాగించే యోచనను కూడా ఆ పార్టీ నాయకత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మెజార్టీ ఉన్న సమయంలో జైరాం రమేష్, రషీద్ అల్వీ వంటి రాష్ట్రయేతర నేతలను ఇక్కడినుంచి రాజ్యసభకు కాంగ్రెస్ హైకమాండ్ ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఏపీలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న తరుణంలో ఇక్కడి కాంగ్రెస్ సీనియర్ నేతలకు ఇతర రాష్ట్రాల నుంచి రాజ్యసభకు ఛాన్స్ ఇస్తే తిరిగి రాష్ట్రంలో పార్టీ నేతల్లో, శ్రేణుల్లో ఆత్మస్థైర్యం పెంచవచ్చని ఏఐసీసీ నాయకత్వం యోచిస్తున్నట్లు సమాచారం.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
6 ఫిబ్రవరి 2018

సంపాదకీయం

editpage@suryaa.com

"ప్రస్తుతం కేంద్రంలో ప్రభు త్వం సారథి అయిన భారతీయ జనతా పార్టీని ఎలా అయినా ఓడించాలన్న పట్టుదల ఆ రాజకీయ పార్టీలలో కనిపిస్తోంది. వివిధ సమస్యలపై పార్టీల మధ్య సమన్వయం కుదరకపోవచ్చునన్నది కాంగ్రెస్ అభిప్రాయంగా కనిపిస్తోంది. ఇంకొక ముఖ్య విషయమేమంటే, బిజెపిని ఢీకొనేందుకు ఏవిధంగా ముందుకు సాగాలో ప్రతిపక్షాలు తేల్చుకోలేకపోతుండడం. ప్రభుత్వ విధానాలు, ప్రకటనలపై స్పందిస్తుండడంతోనే అవి చాలా వరకు సరిపెట్టుకుంటున్నాయి. బిజెపియే తమకు అజెండాను నిర్దేశిస్తోందని వోటర్లకు అవి ఈవిధంగా సూచిస్తున్నాయి. భవిష్యత్ కోసం స్వతంత్ర కార్యాచరణను సూచించే రాజకీయ నేతకే ప్రతిపక్ష కూటమి సారథ్యం సహజంగా దక్కాలి. శరద్ పవార్ ప్రతిపక్షాల పాదయాత్రకు నేతృత్వం వహించడం తనకు ఇంకా ప్రాముఖ్యం ఉందని చెప్పుకునే మార్గం. ఎందుకంటే బిజెపి పట్ల ఎన్‌సిపి వ్యవహరిస్తున్న తీరు చాలా అస్పష్టంగా ఉంటున్నది. ఫ్రంట్‌కు కాబోయే సారథికి అవసరమైన అర్హతల జాబితాను తృణ మూల్ విడుదల చేసింది. ప్రస్తుతం కాంగ్రెస్ పలు రాష్ట్రాలలో ఇతర పార్టీలతో కలసి ప్రతిపక్షం స్థానాన్ని పంచుకుంటున్నది. తనకే అగ్ర స్థానం దక్కాలని కాంగ్రెస్ ఇక కోరుకోజాలదు. ఆ పార్టీలలో కొన్ని శాసనసభ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలలో ప్రభుత్వాలకు సారథ్యం వహిస్తున్నాయి. రాహుల్ గాంధి సారథ్యా న్ని తిరస్కరించడానికి వ్యూహాత్మకమైన కారణాలు ఉండవచ్చు."

ఫ్రంట్ కడుతున్న మమత

వచ్చే సంవత్సరం జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రతిపక్షాలలో అప్పుడే కదలిక మొదలైంది. ప్రస్తుతం కేంద్రంలో ప్రభుత్వం సారథి అయిన భారతీయ జనతా పార్టీని ఎలా అయినా ఓడించాలన్న పట్టుదల ఆ రాజకీయ పార్టీలలో కనిపిస్తోంది. భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ)కు వ్యతిరేకంగా ఒక కూటమిని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు అప్పుడే ప్రారంభమయ్యాయి కూడా. అయితే, ఆ ప్రయత్నంలోనే ఆ పార్టీలు తప్పటడుగులు వేస్తున్నాయని పిస్తోంది. ఆ పార్టీలలో ఏకాభిప్రాయం కానరావడం లేదు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమత బెనర్జీ నేతృత్వంలో ప్రతిపక్షాలను సంఘటితం చేయడానికి ఒక ప్రయత్నం సాగుతుంది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్ పవార్ ఆధ్వర్యంలో మరొక ప్రయత్నం జరిగింది. రాహుల్ గాంధి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ నేతృత్వాన్ని అంగీకరించేందుకు తాము సిద్ధంగా లేమని తృణమూల్ కాంగ్రెస్ స్పష్టం చేసింది. తృణమూల్ సంకోచానికి కారణాలు కూడా ఇది వరకే బహిర్గతమయ్యాయి. అయితే, ఫ్రంట్‌కు కాబోయే సారథికి అవసరమైన అర్హతల జాబితాను తృణమూల్ తాజాగా విడుదల చేసింది. సదరు అభ్యర్థి ఎదురులేని పార్టీ సుప్రీమో కావాలి... ప్రస్తుతం ఏదో ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తుండాలి... కేంద్ర మంత్రిగా వ్యవహరించి ఉండాలి... నిర్దిష్ట కాలం ఎంపిగా ఉండి ఉండాలి. ఆ జాబితాను పరిగణనలోకి తీసుకుంటే సదరు కూటమి సారథ్యాన్ని ఆశిస్తున్న అభ్యర్థులు అందరిలో తూర్పు రాష్ట్రాల నుంచి ఇద్దరే మిగులుతున్నారు. వారు ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. తృణమూల్ కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి డెరెక్ ఓబ్రియన్ వెల్లడి చేసిన అర్హతల జాబితా తెలివైన వ్యూహంతో రూపొందించినదిగా కనిపిస్తోంది. దాని ఆంతర్యం సుస్పష్టం. కూటమి సారథ్యం తనదేనని కాంగ్రెస్ ఇక ఎంత మాత్రం చెప్పుకోజాలదని అది సూచిస్తోంది. కేవలం తన సీనియారిటీని చూపి కూటమికి నేతృత్వం వహించాలని ఆశిస్తున్న కాంగ్రెస్‌కు టిఎంసి ఆ జాబితా రూపంలో చెక్ పెట్టిందన్నమాట. ప్రస్తుతం కాంగ్రెస్ పలు రాష్ట్రాలలో ఇతర పార్టీలతో కలసి ప్రతిపక్షం స్థానాన్ని పంచుకుంటున్నది. తనకే అగ్ర స్థానం దక్కాలని కాంగ్రెస్ ఇక కోరుకోజాలదు. ఆ పార్టీలలో కొన్ని శాసనసభ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలలో ప్రభుత్వాలకు సారథ్యం వహిస్తున్నాయి. ధక్కా మొక్కీలు తిన్న మరొక నేతకు అనుకూలంగా రాహుల్ గాంధి సారథ్యాన్ని తిరస్కరించడానికి వ్యూహాత్మకమైన కారణాలు ఉండవచ్చు. ఒకింత స్పష్టంగా చెప్పాలంటే ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ రాష్ట్రంలో తన అధికారాన్ని సుదృఢం చేసుకుంటూనే, జాతీయ స్థాయిలో బలమైన నేతగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇక మమతా బెనర్జీ విషయం వేరు. ఆమె ఉద్యమాల పరంగాను, సంప్రదింపుల పరంగాను గణనీయమైన అనుభవం ఉన్న నేతగా పేరు గడించారు. మరొక వైపు ఎన్‌డియేతర పార్టీలను కలుపుకుని ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్ పవార్ రిపబ్లిక్ దినోత్సవాన 'రాజ్యాంగ పరిరక్షణ' పాదయాత్రకు ఆధ్వర్యం వహించడం గమనార్హం. ముంబయిలో జరిగిన ఆ యాత్రలో సిపిఐ (ఎం) ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, సిపిఐ నేత డి రాజా, పాటిదార్ కోటా ఉద్యమ నేత హార్దిక్ పటేల్, కాంగ్రెస్ నేతలు అశోక్ చవాన్, సుశీల్ కుమార్ షిండే, తృణమూల్ కాంగ్రెస్ నేత దినేష్ త్రివేది, జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కూడా పాల్గొన్నారు. రాజ్యాంగంలో పెను మార్పులకు మోడీ ప్రభుత్వం యోచిస్తోందని కేంద్ర మంత్రి అనంత్ కుమార్ హెగ్డే అంతకు ముందు చేసిన ప్రకటనలకు నిరసన సూచకంగా పవార్ ఆ కార్యక్రమాన్ని చేపట్టారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు, 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలు సమైక్యంగా ఉన్నాయనే సంకేతాలు వదలడం కూడా ఆ పాదయాత్ర లక్ష్యం. ప్రస్తుత పరిస్థితులలో ఎన్నికలకు ముందు ఏర్పడే కూటములు బిజెపికి గట్టి సవాల్ విసరలేవు. తుదకు శరద్ పవార్ ప్రతిపక్షాల పాదయాత్రకు నేతృత్వం వహించడం తనకు ఇంకా ప్రాముఖ్యం ఉందని చెప్పుకునే మార్గంగానే విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే బిజెపి పట్ల ఎన్‌సిపి వ్యవహరిస్తున్న తీరు చాలా అస్పష్టంగా ఉంటున్నది. మహారాష్ట్రలో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతును శివసేన పూర్తిగా ఉపసంహరించుకున్న పక్షంలో ఎన్‌సిపి ముందుకు వచ్చి అధికార ప్రభుత్వానికి అండగా నిలుస్తుందనే వదంతులు వినిపిస్తున్నాయి. గుజరాత్ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌కు సహకరించేందుకు ఎన్‌సిపి నిరాకరించడం వల్లే అక్కడి ఫలితాలు బిజెపికి ఒకింత అనుకూలంగా వచ్చాయని అనేక మంది భావిస్తున్నారు. గుజరాత్‌లో నువ్వా నేనా అన్నట్లుగా సాగిన పోటీలో బిజెపికి చావు తప్పి కన్ను లొట్ట పోయినట్లు అయింది కదా!

అయితే, ప్రతిపక్షాలు ఈ అర్థంతర ప్రయత్నాలతో ముందుకు సాగడం సబబా అనే ప్రశ్న తలెత్తుతుంది. 'స్థూలంగా ఏకాభిప్రాయం' సాధించడం ద్వారా 2019లో ప్రతిపక్షాలు సంఘటితం కావాలని కాంగ్రెస్ నేత పి చిదంబరం ఆశిస్తుండడం బట్టి వివిధ సమస్యలపై పార్టీల మధ్య సమన్వయం కుదరకపోవచ్చునన్నది కాంగ్రెస్ అభిప్రాయంగా కనిపిస్తోంది. ఇంకొక ముఖ్య విషయమేమంటే, బిజెపిని ఢీకొనేందుకు ఏవిధంగా ముందుకు సాగాలో ప్రతిపక్షాలు తేల్చుకోలేకపోతుండడం. ప్రభుత్వ విధానాలు, ప్రకటనలపై స్పందిస్తుండడంతోనే అవి చాలా వరకు సరిపెట్టుకుంటున్నాయి. బిజెపియే తమకు అజెండాను నిర్దేశిస్తోందని వోటర్లకు అవి ఈవిధంగా సూచిస్తున్నాయి. భవిష్యత్ కోసం స్వతంత్ర కార్యాచరణను సూచించే రాజకీయ నేతకే ప్రతిపక్ష కూటమి సారథ్యం సహజంగా దక్కాలి. అది ఎప్పుడు జరిగినా తృణమూల్ ఆకాంక్షల జాబితా తెర మరుగు అవుతుంది. ఇంకొక వైపు కాంగ్రెస్‌తో ఎన్నికల పొత్తు ఏదీ కుదుర్చుకోరాదని సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ ఇటీవల ఒక ముసాయిదా తీర్మానాన్ని ఆమోదించిన విషయం కూడా ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. ప్రతిపక్షాల మధ్య అసలు సమన్వయం సాధ్యమయ్యేనా అన్న ప్రశ్న కూడా తలెత్తుతోంది.

కమ్యూనిస్టుల కష్టకాలం తీరేదెలా?



ఎస్.భరత్,
8520920446

- దేశంలో తీసికట్టుగా మారిపోతున్న కమ్యూనిజం
- గత ఎన్నికలలో ఓట్లు, సీట్లు రెండూ కరువే
- బెంగాల్‌లోనూ కుచించుకుపోవటం ఆందోళనకరం
- ఎన్టీఆర్ పొత్తులో 34 సీట్లు గెలుచుకున్న ఎర్రదళం
- ఇరు రాష్ట్రాలలో పోటీకి ఇబ్బంది పడుతున్న వైనం



దేశంలోనూ, మరిముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కమ్యునిస్టులు ఐక్యం కావలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్నో రాజకీయ, సామాజిక ఉద్యమాలు నిర్వహించి, తాడిత, పీడిత, నిరుపేదలు, బాధితులు పక్షాన నిలిచి సిద్ధాంతానికి కట్టుబడి నిబద్ధతతో పని చేసే కమ్యునిస్టులు నవ్యాంధ్ర శాసనసభలో స్థానం సంపాదించుకోలేకపోవడంబాధాకరం. దేశ రాజకీయాల్లో ఒకప్పుడు అన్ని అంశాల్లో కీలక పాత్ర పోషించారు. వామ పక్ష ఉద్యమాల వల్లే భూసంస్క రణలు, భూసేకరణ వంటి అతి ముఖ్యమైన చట్టాలు వచ్చాయి. ఎంతో ఉద్యమ చరిత్ర కలిగిన జాతీయ పార్టీలైన కమ్యునిస్టులు 2014 ఎన్నిక ల్లో 543 లోక్‌స భ స్థానాలకు కనీసం వంద స్థానాల్లో కూడా పోటీ చేయలేని స్థితి. సీపీఎం 9, సీపీఐ 1 స్థానంలో మాత్రమే గెలవగలిగారంటే దేశంలో వారి స్థానం ఏమిటో అర్థం చేసుకోవచ్చు. ఉభయకమ్యునిస్టులకూ 2 శాతం సీట్లు గానీ. 4 శాతం ఓట్లుగానీ రాలేదు. ప్రజాపోరాటాల్లో, జాతీయ ప్రాధాన్యతగల అంశాల్లో, సిద్ధాంతపరమైన చర్చల్లో ముందుండి సమసమాజ నిర్మాణానికి పాటుపడుతూ కులరహిత సమాజం కోసం ప్రజల్లో చైతన్యం కలిగించే ఉభయ కమ్యునిస్టులు 1952 సార్వత్రిక ఎన్నికల నుంచి ఇప్పటి వరకు జరిగిన ప్రతి ఎన్నికల్లో అంతకంతకూ కుచించుకుపోవడానికి కారణాలేంటో ఆలోచించారా? 25 ఏళ్లు ఏకఛత్రాధిపత్యం వహించిన బెంగాల్‌లో ఈ ఎరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించారా? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 34 స్థానాలు గెలుచుకొని ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నారు? బిజెపిని ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించడం, కాంగ్రెస్‌ను ఓడించి బిజెపిని గెలిపించడమే వామ పక్ష విధానంగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. వామ పక్షాలు బలపడేది ఎప్పుడు? ఆ ఆలోచనలు ఏమైనా చేస్తున్నారా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. కొంత మంది కమ్యునిస్టుల విభజన జరగకపోతే దేశంలో కమ్యునిజం బలంగా ఉండేదని వాధిస్తుంటే, మరి కొందరు ఆనాడు కమ్యునిస్టుల విభజన జరగకపోతే దేశంలో ఈరోజు కమ్యునిజమే ఉండేది కాదని వాదిస్తున్నారు. ఐక్యఉద్యమాల ద్వారా ఫలితాలు సాధించవచ్చన్న విషయం వీరికి తెలియంది కాదు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి అంటారు. వీరు మాత్రం ఏకంకారు. పారిశ్రామిక విప్లవంతో బలపడిన కమ్మునిస్టులు, కంప్యూటర్ విప్లవంతో బలహీనపడ్డారు. దానికి తోడు విభేదాలతో కొన్ని ప్రాంతాల్లో ఉనికిని కోల్పోయారు. ఆర్థిక వ్యవస్థలో సమూల మార్పులు, కార్పోరేట్ శక్తులు బలపడటంతో వారి పంధాను కూడా మార్చుకోవలసిన అవసరం ఏర్పడింది.

చట్టసభలలో గానీ, బయట గానీ ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని, నిలదీస్తారని, విధాన పరమైన అంశాలను శాస్త్రీయంగా చర్చిస్తారని పేరుండేది. విషయ పరిజ్ఞానం, వాదనాపటిమ గల నేతలుండేవారు. ఎవరి పొత్తుతో గెలిచినా ఎక్కువ సందర్భాలలో వారి సిద్ధాంతాలకు కట్టుబడే నిలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో 1994లో తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకొని ఉభయ కమ్యునిస్టులు 34 శాసనసభా స్థానాలు గెలుచుకున్నారు. నూతన ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాల్లో పెందుర్తి, చింతపల్లి, ఆచంట, పెనుగొండ, విజయవాడ పశ్చిమ, నిడుమోలు, మంగళగిరి, తాడికొండ, సత్తెనపల్లి, సంతనూతలపాడు, ఆలూరు, అనంతపురం, కర్నూలు మొత్తం 13 స్థానాల్లో విజయం సాధించారు. సీపీఐ 6 స్థానాలను, సీపీఎం 7 స్థానాలను గెలుచుకున్నాయి. అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తామని ఆహ్వానించినా తిరస్కరించిన చరిత్ర వారిది. నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం. అధికార పక్షానికి మిత్రులుగా ఉన్నప్పటికీ ప్రజల పక్షాన నిలిచి పోరాడారు. ప్రజలలో పట్టు సంపాదించారు. ఆ పార్టీలలో, నాయకులలో పోరాట పటిమ తగ్గడం, రాజకీయ, ఆర్థిక, సామాజిక తదితర అంశాల్లో, ప్రజల ఆలోచనా విధానంలో మార్పులు రావడం, కులంపునాదులు గట్టిపడటం లాంటి కారణాల వల్ల కాల క్రమంలో రాష్ట్రంలోని కమ్యునిస్టు కంచుకోటలన్నీ బద్దలయ్యాయి. కులం ప్రభావం ఈ పార్టీలపైన కూడా బలీయంగా పడిందన్న విమర్శలు వినవస్తున్నాయి. ఆ జాఢ్యాన్ని వదిలించుకొని దళితులను, బలహీనవర్గాల వారిని రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించవలసిన అవసరం ఉంది. తెలంగాణ ఉద్యమసమయంలో రాష్ట్రం విడిపోవాలని సీపీఐ, కలసి ఉండాలని సీపీఎం స్పష్టంగా చెప్పినా ఏపీలో సీపీఎం ఒక్క స్థానం గెలుచులేకపోవడం విచిత్ర మైన పరిస్థితి. ఈ నేపథ్యంలో ఏదైనా బలమైన జాతీయ లేదా ప్రాంతీయ పార్టీలతో పొత్తుపెట్టు కొని చట్ట సభలలో స్థానం సంపాదించడంతోపాటు బలపడటంలో తప్పులేదన్నది కొందరి భావన. ఉనికి చాటుకోవడానికి, శాసనసభ స్థానాలు సంపాదించుకోవడానికి అది ఉపయోగపడుతుంది. పొత్తు పెట్టుకున్నంత మాత్రాన సిద్ధాంతాలను వదులుకోవలసిన, ఆలోచనలను చంపుకోవలసిన అవ సరంలేదు. గతం లో టీడీపీతో పొత్తే అందుకు నిదర్శనం. చట్టసభలలో తమ వాణి వినిపించడానికి అవకాశం ఏర్పడుతుంది. అసలులేనిదానికంటే కొంతలో కొంత అదిమేలే కదా అన్నది మరికొందరి వాదన. నవ్యాంధ్రలో కమ్మునిస్టులు లేని శాసనసభ ఏర్పడటం చాలా మందికి బాధ కలిగించింది. ఉభయ కమ్యునిస్టులు లేని సభలు ఎలా జరుగుతున్నాయో అందరూ చూస్తూ నే ఉన్నారు. వా ళ్లు లేని లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని అనేక మంది అంటున్నారు. రాజకీయాల్లో ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాలకంటే వ్యక్తిగత విమర్శలకే ప్రధాన్యత పెరిగి పోయిందన్న విమర్శ సర్వత్రా వినవస్తోంది. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో పట్టుదలకు పోకుండా విభేదాలకు స్వస్తిచెప్పి ఉభయ కమ్యునిస్టులూ వీలినం లేక పొత్తు ద్వారానైనా ఐక్యతను చాటిచెప్పవలసిన అవసరం ఏర్పడింది. రాష్ట్రాలలో అధికారం చేపట్టినా, ఈ దేశంలో జాతీయస్థాయిలో కమ్యునిస్టులు రాజ్యాధికారం చేపట్టడం సాధ్యం కాదు. బాధ్యత గల ప్రతిపక్షం పాత్ర పోషించవలసిన అవసరం మాత్రం ఉంది. రాజకీయ, ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం కృషి చేసే ఉభయకమ్యునిస్టులు ప్రజల పక్షాన నిలిచి చట్టసభలలో తమ ఉనికిని చాటుకోవడానికి పొత్తు లేక ఐక్యత గురించి ఆలోచించవలసిన అవసరం మాత్రం ఉంది.

ఎన్నికలే ప్రాధాన్యంగా కేటాయింపులు

ఇది మోడీ మార్కు

–జోస్యుల వేణుగోపాల్
9440436806

ఎన్నో దశాబ్దాలుగా సంవత్సరాని కొకసారి ప్రవేశపెట్టే ఈ కేంద్ర బడ్జెట్‌కోసం ఈసారి మాత్రం మన రాష్ట్ర ప్రజానీకం ఏదో అద్భుతాలు జరుగుతాయని ఆశించి చకోర పక్షుల్లా ఎదురు చూసింది. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ కాకున్నట్లయితే ఎవ్వరూ పెద్దగా ఆలోచించేవారు కాదు. మంచో చెడో ధైర్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నందున జనం ఆశించడంలో తప్పులేదు. దురదృష్టవశాత్తూ రానురాను ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న బడ్జెట్లన్నీ ఎన్నికల మానిఫెస్టోలాగా రూపుదిద్దుకుంటున్నాయి. రాబోతున్న 8 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు తర్వాత పార్లమెంటు ఎన్నికల పథకాల ప్రతిబింబాలు బడ్జెట్‌లో కనపడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపక్షాలను పక్కకు నెట్టి, రాజకీయావసరాలకు, రాజీ ప్రతిపాదనలకు లొంగి ఆత్మగౌరవాన్ని అటకెక్కించి ఆర్థిక వనరులు దేహీ అని అభ్యర్థించడం మొదలెట్టా ఈ బోర్లించిన అక్షయపాత్రలో ఉన్న మెతుకుతో సరిపెట్టుకోవడమే తప్ప చేయగలిగిందేమీలేదు. విభజన హామీలను, ప్రత్యేక హోదాను, విశాఖ రైల్వేజోన్‌ను, మెట్రో రైలును, అన్నింటిని కేంద్రంతో రాజీతోనే సాధిస్తామని చెప్పిన రాష్ట్రం ప్రస్తుతం రాజీనామాల గురించి ఆలోచించాల్సి రావడం స్వయంకృతాపరాధమే.

మధ్యతరగతి వారు కొనుగోలు చేసే అనేక రకాల వస్త్రాలు, పాదరక్షలు, బైక్ లు వంటనూనెలు, సెల్‌ఫోన్ల ధరలుపెరగడం వల్ల సామాన్యుడికి కష్టమే. అంతగా అవసరంలేని వాటి ధరలు కొం చెం తగ్గాయి. రైతుకు 50% మద్దతు ధర పెంచడం, కౌలు రైతులకు కూడా ఋణ సౌకర్యం, 2000 కోట్లతో అగ్రి మార్కెట్ మౌలిక సదుపాయాల నిధి ఏర్పాటు, పంటరుణా లు గతం కంటే మరో లక్షకోట్లను పెంచడం వల్ల వ్యవసా యరంగానికి మాత్రం కొద్ది ఊరట కలిగించే అంశమే. కానీ బాగాలోతుకు వెళ్ళి వడ్డీల మాఫీకి, పంట భీమాకు లాంటి లెక్కలు వేస్తే పెద్దగా కేటాయింపు జరిగినట్లు కాద నేది వాస్తవం. వైద్య రంగం విషయంలో కూడా నిధుల కేటాయింపు ఫర్వాలేదు. క్షయవ్యాధి గ్రస్థులకు పోషకాహారం నిమిత్తం 600 కోట్లు కేటాయించడం వారికి సంతోషదాయకమే. చికిత్స చేయించుకుంటున్న ప్రతి రోగికి నెలకు 500 ఇవ్వడం స్వాంతన కలిగించే విషయమే. దేశ రక్షణ శాఖకు భారీగా కేటాయింపులు జరిగాయి. ఉత్పత్తి రంగంలో పెట్టుబడి లేకుండా ఉన్నవాటికి ధరలు పెంచడంతో వ్యత్యాసాన్ని ఆర్థిక పెరుగుదలగా భ్రమింపచేయడం మాయాజాలమే. ఉపాధిహామీ పథకం క్రింద కేటాయించిన ఐదు లక్షలకోట్లు సక్రమంగా వినియోగానికి రావు. ఈ నిధులన్నీ చేతులు మారుకుంటూ సామాన్యుడికి చేరే సరికి మలినాలు మిగులుతాయి. ఈ బడ్జెట్‌లో చేనేత రంగాన్ని మాత్రం బాగా చిన్న చూపు చూశారు. నోట్లరద్దు, జి.యస్.టి.తో చేనేత రంగం కుదేలైపోతుంటే కేటా యిం పులు గత బడ్జెట్‌కంటే బాగా తగ్గించారు. ఇక ప్రభుత్వం చాలా గొప్పగా పవిత్ర కార్యక్రమంగా ప్రచారం చేసుకున్న నదుల అను సంధానానికి కేవలం ఒక కోటి రూపాయలు కేటాయించారు.

అందరూ అనుకుంటున్నట్లు ఉత్తరం, దక్షిణం అని రాష్ట్రాల పైన పక్షపాతం ఉంటే మాత్రం అది కేంద్ర ప్రభుత్వానికి, పరిపాలిస్తున్న పార్టీకి పక్షవాతం లాంటిది. చాలా సందర్భాల్లో నిధుల దారి మళ్ళింపు కూడా ఉండడంవల్ల ఎవరినీ నిందించలేని పరిస్థితి. గ్రామీణాభి వృద్ధిపై బాగా దృష్టి ఎట్టిన కేంద్రం భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో కూడా పార్టీ పటిష్ఠం గురించి ఆలోచిస్తున్న ట్లుంది. పోలవరంకు బడ్జెట్‌లో కేటాయింపులు లేకుండానే పూర్తి చేస్తామనే వాదనలో సహేతుకత లేదు. రావలసిన వాటిని గట్టిగా అడగలేని అసమర్థతతో ప్రభుత్వం, పాద యాత్రలో ఓటర్ల మనసు గెలవాలని ప్రతిపక్షం, ప్రశ్నలు, ప్రశంసలను అన్నీ పక్కనబెట్టి మౌనవ్రతం దాల్చిన పవన కెరటం. అన్ని రాష్ట్రాల్లోను మేమే పాగా వేయాలనుకునే కేంద్ర ప్రభుత్వం. అయితే ఆశాజీవులుగా అందరివైపు నోరువెళ్ళబెట్టి ఆశగా ఎదురు చూస్తున్న ప్రజలు బడ్జెట్ మా బ్రతుకు లను వెళ్ళదీస్తుందా అని చర్చించుకుంటున్నారు.

వ్యవ'సాయాని'కి

భారీ బడ్జెట్



శ్రీనివాస్ చిరిపోతుల,
జయశంకర్ జిల్లా.
96034 71199

దేశ రైతుల ఆదాయాన్ని 2022 నాటికి రెండితలు చేయాలనే లక్ష్యంతో గడిచిన రెండు బడ్జెట్‌లలో సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరి గింది. ప్రస్తుతం అదే పంధా అనుసరించింది. సేంద్రీయ సేద్యందిశగా స్వయం సహాయక బృందాలను ప్రోత్సహి స్తామని బడ్జెట్‌లో పేర్కొన్నారు. రసాయన ఎరువుల వాడ కాన్ని తగ్గించే దిశగా సేంద్రీయసేద్యాన్ని మరింతగా ప్రోత్స హించాలన్న నిర్ణయం మంచిదే. వీటికి తోడు వ్యవసాయ అనుబం ధ రంగాల్లో క్లస్టర్ ఆధారిత విధా నాల ద్వారా రైతులకు మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ గ్రీన్ ప్రాజెక్టు ను ప్రకటించింది.



గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులకు పెద్ద పీట వేసింది. అందుకు సుమారు 22వేల కోట్లు కేటాయించడం జరిగింది. వ్యవసా య మరియు దాని అనుబంధ రంగాలకు 63,830కోట్లు కేటాయించడం మంచి విషయమే. ఇందులో ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజనకు 9,400కోట్లు, హరిత విప్లవానికి 13,920కోట్లు, శ్వేత విప్లవానికి 2,230కోట్లు, నీలి విప్లవానికి 680కోట్లు కేటాయింపులు చేశారు. సూక్ష్మ నీటిపారుదలకు 4,100కోట్లు ప్రత్యేకించి కేటాయించారు. రైతులకిచ్చేటువంటి స్వల్పకాలిక రుణాలకు వడ్డీ రాయితీ కింద 800కోట్లు, పంటల పరిశోధనలకు మరో 800కోట్లు కేటాయింపులు చేశారు. అదే విధంగా ఆహార శుద్ధికి 1,350కోట్లు, పశుసంవర్ధక మరియు ఆక్వా పరిశ్రమల అభివృద్ధికి 10 వేల కోట్లు కేటాయించడం శుభపరిణామం. ఔషధ, సుగంధ మొక్కల సాగు, వాటి ఆధారిత పరిశ్రమలకు 200కోట్లు కేటాయిం చారు. వెదురు సాగు ఆధారిత పరిశ్రమల కోసం 1,300 కోట్లు ప్రత్యేకించడం ద్వారా అటవీ వ్యవసాయం చేసే గిరి జనుల రైరులకు ఎంతగానో లబ్ది చేసూరుతుంది. వ్యవసా య యంత్రాల రాయితీ పథకానికిగానూ 115కోట్లు కేటాయింపు వ్యవసాయ యాంత్రీకరణ దిశగా ఊరటని చ్చింది. ఆహార శుద్ధి రంగాన్ని ప్రతి జిల్లా పరిధిలో బలోపేతం చేసే దిశగా 1350 కోట్లు కేటాయింపే ఇందుకు ఉదా హరణగా చెప్పుకోవచ్చు. ఈ మేరకు ఆయాజిల్లాల్లో మెగా ఫుడ్ పార్కులు, శీతల గిడ్డంగులు, ఆహార శుద్ధి యంత్రాలు, ఇతరత్ర మౌలిక మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులను అందజేస్తారు. పరపతి సౌకర్యాల కల్పనకు కేంద్రం పెద్ద పీట వేస్తున్నామంటూ ఈ దఫా 11లక్షల కోట్ల వ్యవసాయ రుణాలు అందిస్తామని బడ్జెట్లో పేర్కొన్నారు. ఇందులో స్వల్పకాలిక రుణాల కంటే దీర్ఘకాలిక రుణాలే అధికం.

2002లోనే విత్తన చట్టానికి రూపకల్పన చేసినా పార్లమెంటుకు దాని ఆమోదించే తీరికే లేకపోయింది. సంక్షుభిత వ్యవసాయానికి కాయకల్ప చికిత్స చేయడం కత్తి మీద సామే అయినా ఇప్పుడా అడుగులు మరింత వేగంగా పడాల్సిన అవసరం ఉంది. సేద్యంలో ఎదురవుతున్న కష్టనష్టాలను తగ్గించే దిశగా క్షేత్రస్థాయి అవగాహన కల్పించేందుకు పెద్ద పీట వేయాలి. ఇందుకు గాను విస్తరణ యంత్రాంగాన్ని గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున నియమించాలి. రైతులకు మంచి ఆదాయం రావాలంటే మంచి ధరనివ్వాలి, ఉత్పత్తి పెరగాలి.

ఆహార శుద్ధి రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయాలు అందించే అవకాశం ఉంది. మొత్తం మీద నూతన సంస్కరణల పథం ఖచ్చితంగా సామాన్యుడి సంక్షేమాన్ని రైతు శ్రేయాన్ని స్మరిస్తూ పల్లె వికాసాన్ని వికసింపజేసిన జైట్లీ బడ్జెట్ ఇది, రానున్న రోజులలో వ్యవసాయం మరింత అత్యున్నతం అయ్యేందుకు మరింత కృషి జరిగే అవకాశాలున్నాయన్నది అని చెప్పవచ్చు.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha, Plot.No.185,
MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p a g s

చరిత్రలో ఈరోజు


ఫిబ్రవరి 6

జననాలు
1890: ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ స్వాతంత్ర్య సమర యోధుడు.
1892: విలియం పి. మర్ఫీ, రక్తహీనత పెర్నిషియస్ ఎనీమియాకు చికిత్సకు కనుగొన్న శాస్త్రవేత్త.
1923: జే.రామేశ్వర్ రావు, వనపర్తి సంస్థానాధీశుడు, దౌత్యవేత్త
1932: భమిడిపాటి రామగోపాలం, ప్రముఖ రచయిత
1947: కె.వి.కృష్ణకుమారి, ప్రముఖ రచయిత్రి
1956: కావలి ప్రతిభా భారతి, రాజకీయ నాయకురాలు,
మరణాలు
1804: జోసెఫ్ ప్రీస్ట్‌లీ, ఆక్సిజన్ను కనుగొన్నవాడు.
1827: శ్యామశాస్త్రి, ప్రసిద్ధ కర్ణాటక సంగీత విద్వాంసులు

భమిడిపాటి రామగోపాలం


భమిడిపాటి రామగోపాలం భరాగో (ఫిబ్రవరి 6, 1932– ఏప్రిల్ 7, 2010) గా సుప్రసిద్ధులైన ప్రముఖ రచయిత. విజయనగరం జిల్లా వుప్పుగిరిలో 1932 ఫిబ్రవరి 6న వుట్టారు. ఉద్యోగానికి సెలవు పెట్టి బెజవాడ వీధుల్లో తిరుగుతూ నార్ల వెంకటేశ్వరరావుగారి కంటబడ్డారు. ఆయన అక్కడిక్కడే ఉద్యోగం ఇచ్చి ఆంధ్రజ్యోతిలో ఎడిటర్ వురాణం సుబ్రహ్మణ్యశర్మ గారికి అసిస్టెంట్‌గా నియమించారు. 1985–86 మధ్య మద్రాసు నుంచి వెలువడే ఉదయ భారతి పత్రిక ఎడిటర్‌గా చేశారు. 1974–78 మధ్య 'ఈనాడు' కల్చరల్ రిపోర్టర్‌గా పనిచేశారు. ఆంధ్ర ప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లకూ కొన్నాళ్లు పనిచేశారు. ఆస్టియో ఆర్థ్రైటిస్ వల్ల రెండు కాళ్లు పనిచేయడం లేదు. అయినా సాహితీ వ్యాసంగాన్ని మానలేదు. ఆరు కథా సంపుటాలు, మూడు నవలలు వెలువరించారు.

జోసెఫ్ ప్రీస్ట్లీ



జోసెఫ్ ప్రీస్ట్‌లీ (మార్చి 13, 1733–ఫిబ్రవరి 6, 1804) 18వ శతాబ్దానికి చెందిన ఆంగ్లశాస్త్రవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు. వాతావరణంలో సహజంగా కొద్దిగా మాత్రమే లభించే ఆక్సిజన్ ను ప్రయోగశాలలో కృత్రిమంగా తయారుచేసే విధానాన్ని కనుగొన్నది ఈయనే. కార్బన్ డయాక్సైడును కృత్రిమంగా చేయడాన్ని కనిపెట్టింది కూడా ఈయనే. ఇవేకాదు కార్బన్ మోనాక్సైడు, నైట్రస్ ఆక్సైడు (లాఫింగ్ గ్యాస్)లను కూడా ఈయనే ఆవిష్కరించారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త బెంజిమెన్ ఫ్రాంక్లిన్ ఇంగ్లండు పర్యటనతో స్ఫూర్తి పొంది విద్యుత్‌పై అధ్యయనం చేసి 'హిస్టరీ అండ్ ప్రెజెంట్ స్టేట్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ' గ్రంథాన్ని రాయడం విశేషం. ఇందుకు గుర్తింపుగా రాయల్ సొసైటీ ఫెలోగా ఎంపికయ్యారు. జీవితకాలంలో ఆయన మొత్తం 150 వుస్తకాలు రాశారు.

ఖాన్ అబ్దుర్ గఫార్‌ఖాన్



ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ (జననం 6 ఫిబ్రవరి 1890–మరణం 20 జనవరి 1988). బాద్షాఖాన్‌గా సరిహద్దు గాంధీగా పేరుగాంచాడు. స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది. భారతరత్న వురస్కారమును పొందిన తొలిభారతేతరుడు. ఎర్రచొక్కాల ఉద్యమం ప్రారంభించిన ప్రముఖుడు. ఇతని అనుచరులను ఖుదాయీ ఖిద్మత్‌గార్ (భగవత్సేవకులు) అని పిలిచేవారు. ఇతను పష్తో లేదా పక్తూనిస్తాన్ కు చెందిన రాజకీయ మరియు ధార్మిక నాయకుడు. భారత విభజనకు తీవ్రంగా వ్యతిరేకించినవాడు. గాంధీ నెహ్రూ మరియు కాంగ్రెస్ పార్టీతో కలసి పోరాటం సలిపాడు. సరిహద్దు ప్రాంతవు ముస్లింలీడర్లు, ఇతను ముస్లింల ద్రోహి అని 1946లో హత్యాప్రయత్నం చేసారు. దేశ విభజనను ఆపడానికి కాంగ్రెస్‌పార్టీ ఆఖరి ప్రయత్నాలు చేయలేదు. ఇటు సరిహద్దు ప్రాంతవాసులకు ద్వేషి అయ్యాడు, అటు దేశవిభజన ఆగలేదు. బాద్షాఖాన్ మరియు అను యాయులు, భారత పాకిస్తాన్‌లు మమ్మల్ని తీవ్రంగా ద్రోహం చేశాయని భావించారు. కాంగ్రెస్ పార్టీని మరియు భారత రాజకీయ నాయకులను ఉద్దేశించి బాద్షాహ ఖాన్ అన్న ఆఖరి మాటలు, మీరు మమ్మల్ని తోడేళ్ళ ముందు విసిరేసారు.



ప్రముఖ వజ్రాల వ్యాపారి మోడీకి షాకిచ్చిన సీబీఐ

న్యూఢిల్లీ: దేశంలోని టాప్ డైమండ్ వ్యాపారి, అత్యంత ధనికవంతుల్లో ఒకరైన సెలబ్రిటీ జ్యుయర్ నిరావ్ మోడీకి సీబీఐ భారీ షాకిచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంకును కోట్ల రూపాయల మేర మోసం చేసిన చేసిన కేసులో కేసు నమోదు చేసింది. నిరావ్ మోదీ అనుమానాస్పద లావాదేవీల కేసులో సీబీఐ విచారణ జరుగుతోందని పీఎన్‌బీ వెల్లడించింది. పంజాబ్ నేషనల్ బ్యాంకుకు సంబంధించి రూ.280 కోట్ల చీటింగ్ కేసులో భాగంగా ఆయనపై సీబీఐ అభియోగాలు మోపినట్టు అధికారులు సోమవారం తెలిపారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు ఫిర్యాదు మేరకు సీబీఐ ఈ చర్య చేపట్టింది. డైమండ్ ఆర్ యు, సోలార్ ఎక్స్పోర్ట్స్, స్టెల్లార్ డైమండ్స్ కంపెనీ భాగస్వాములైన మోదీ, ఆయన సోదరుడు నిషాల్, భార్య అమీ, మెహల్ చినూభాయ్ చోక్సి బ్యాంకు అధికారులతో కుట్ర పన్నారని పీఎన్‌బీ ఫిర్యాదు చేసింది. తద్వారా తమకు భారీ నష్టం వాటిల్లిందని బ్యాంకు ఆరోపించింది.కాగా బిలియనీర్ నిరావ్ మోదీ ఆస్తులపై దృష్టిపెట్టిన ఐటీ అధికారులు ఢిల్లీ, సూరత్, జయపూర్‌లోని ఆఫీసులపై జనవరి 31న దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. లండన్, న్యూయార్క్, లాస్ వెగాస్, హవాయి, సింగపూర్, బీజింగ్, మకావ్‌లోనూ, ఇండియాలో ముంబై , ఢిల్లీ నగరాల్లో సెలబ్రిటీ డైమండ్ జ్యుయలరీ స్టోర్స్ ఉన్నాయి. ఫైర్‌స్టార్ డైమండ్ స్థాపకుడు, డిజైనర్ నిరావ్ మోదీ ఆభరణాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ ఉంది. ముఖ్యంగా సెలబ్రిటీ డైమండ్ డిజైన్లకు మంచి ప్రఖ్యాతి గాంచాడు.




5-2-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	34,630.72
గరిష్ఠం	34,850.21
కనిష్ఠం	36,621.67
ముగింపు	**34,757.16**
మార్పు (పా)	-309.59
మార్పు (శా)	-0.85

నిఫ్టీ	
ఆరంభం	10,604.30
గరిష్ఠం	10,700.35
కనిష్ఠం	10,631.50
ముగింపు	**10,666.55**
మార్పు (పా)	-94.05
మార్పు (శా)	-0.87

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,131.25	-91.88	-0.82
S&P BSE SENSEX Next 50	34,446.48	-43.10	-0.12
S&P BSE 100	11,036.41	-79.04	-0.71
S&P BSE Bharat 22 Index	3,736.13	-8.33	-0.22

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
BOMDYEING	222.40	+30.60	+15.95
PCJEWELLER	423.15	+57.55	+15.74
INTELLECT	192.80	+21.85	+12.78
JUBILANT	956.35	+80.90	+9.24
POLARIS	449.70	+37.95	+9.22

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
VAKRANGEE	236.80	-26.30	-10.00
STRTECH	323.45	-26.35	-7.53
FORTIS	118.45	-8.00	-6.33
WHIRLPOOL	1364.60	-88.10	-6.06
AJANTPHARM	1310.55	-80.25	-5.77

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
PCJEWELLER	423.15	221.65	5240647
POWERGRID	196.50	215.26	10974367
AXISBANK	566.10	97.66	1739018
TCS	3106.50	72.44	231259
ICICIBANK	331.65	71.54	2172595

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	**64.0295**	యూరో	**79.7295**
యన్	**58.2200**	పౌండ్	**90.4033**

బడ్జెట్ తరువాత నేల చూపుల మార్కెట్

● భారీ నష్టాలను మూటగట్టుకున్న మార్కెట్లు ● పాలసీలను కఠినతరం చేయనున్న వివిధ సెంట్రల్ బ్యాంకులు ● దెబ్బతిన్న ఇన్వెస్టర్ల సెంటిమెంట్ ● 310 పాయింట్లు పతనమైన సెన్సెక్స్ ● రెండు సెషన్‌లలో 1000 పాయింట్లకు పైగా నష్టం



ముంబై: భారతీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా స్టాక్ మార్కెట్లన్నింటిలో అమ్మకాల జోరు కొనసాగడంతో, దాని ప్రభావం మన మార్కెట్లపై కూడా పడింది. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు తమ పాలసీలను మరింత కఠినతరం చేయబోతున్నాయనే అంచనాలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్ పై ప్రభావం చూపాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్ ఒకానొక సమయంలో 550 పాయింట్ల వరకు పతనమయింది. చివరకు కొంచెం వుంజుకుని 310 పాయింట్ల నష్టంతో 34,757 వద్ద ముగిసింది. నిఫ్టీ 94 పాయింట్లు కోల్పోయి 10,667 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్‌గా బాంబే డయింగ్ (15.95%), పీసీ జ్యువెలర్స్ (15.74%), ఇంటలెక్ట్ డిజైన్ ఎరీనా లిమిటెడ్ (12.78%), జుబిలెంట్ లైఫ్ సైన్సెస్ (9.24%), పోలారిస్ కన్సల్టింగ్ (9.22%) తదితర కంపెనీలుండగా, వక్రాంజీ లిమిటెడ్ (-10.00%), స్టెరిలైట్ టెక్నాలజీస్ (-7.53%), ఫోర్టిస్ హెల్త్ కేర్ (-6.33%), మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్ (-6.15%), అజంతా ఫార్మా (-5.77%) తదితర కంపెనీలు నష్టపోయాయి.

రెండు సెషన్‌లలో 1000 పాయింట్లకు పైగా పతనం: దేశీయ మార్కెట్లపై బడ్జెట్ ప్రభావం కొనసాగుతోంది. బడ్జెట్ ప్రసంగంలో ప్రతిపాదించిన దీర్ఘకాల మూలధన లాభాల పన్ను పోటు వల్ల శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో కుప్పకూలిన స్టాక్‌మార్కెట్లలో సోమవారం కూడా అదే పరిస్థితి నెలకొంది. ప్రయివేటు బ్యాంకులు, ఫైనాన్షియల్ రంగాల్లో మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో నేడు కూడా మార్కెట్లు కుదేలయ్యాయి. దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావం, రేపటి నుంచి జరగబోయే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరపతి విధాన సమీక్ష కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. దీంతో సూచీలు భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్ 300 పాయింట్లు కోల్పోయి 35వేల దిగువగా పడిపోగా.. నిఫ్టీ నష్టాలను చవిచూసింది.

బంగారం దిగుమతుల్లో భారీ పతనం

● జనవరిలో భారీ క్షీణత ● 17 నెలల కనిష్ఠానికి తగ్గిన దిగుమతి ● 37 శాతం తగ్గిన గోల్డ్ ఇంపోర్ట్ ● పెరిగిన ధరలే కారణమంటున్న జీఎఫ్ఎంఎస్ నివేదిక



న్యూఢిల్లీ: భారతీయ బంగారం దిగుమతులు భారీగా పడిపోయాయి. తక్కువ డిమాండ్ కారణంగా జనవరి మాసానికి సంబంధించిన బంగారం దిగుమతులు భారీ క్షీణతను నమోదు చేశాయి. భారీగా పెరిగిన ధర, దిగుమతి సుంకంపై కోత ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో బంగారం దిగుమతులు పడిపోయాయని తాజా లెక్కలు తేల్చాయి. జనవరిలో బంగారం దిగుమతులు 17 నెలల కనిష్టాన్ని నమోదు చేశాయని విలువైన లోహాల కన్సల్టెన్సీ జీఎఫ్ఎంఎస్ నివేదించింది. జనవరి మాస పసిడి దిగుమతులు 37 శాతం క్షీణించి 30 టన్నులుగా నమోదైంది. గత ఏడాది ఇది47.9గా ఉందని జీఎఫ్ఎంఎస్ సీనియర్ ఎనలిస్ట్ సుధీష్ నంబియాత్ సోమవారం వెల్లడించారు. ఈ బడ్జెట్‌లో పన్ను కోత ఉంటుందని పరిశ్రమ ఎదురు చూసిందన్నారు.

ధరల పెంపుతో కొనుగోలుదారులు కొనుగోళ్లు వాయిదా వేసినట్టు జీఎఫ్ఎంఎస్ పేర్కొంది. చైనా తర్వాత ప్రపంచంలో రెండవ అతి పెద్ద బంగారం వినియోగదారుగా ఉన్న భారత్‌లో కొనుగోళ్లు పడిపోవడం, ఎనిమిది వారాల్లో 7 శాతం పైగా పెరిగిన ప్రపంచ ధరలపై భారీగాఉంటుందని తెలిపింది. తగ్గిన దిగుమతులు కారణంగా డిసెంబర్ మూడేళ్ల గరిష్టాన్ని చేరుకున్న ద్రవ్యలోటును తగ్గించుకోవడానికి ఉపయోగపడుతుందని జీఎఫ్ఎంఎస్ వ్యాఖ్యానించింది.

కాగా డిసెంబర్ నెలలో బంగారం ధర ఐదు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోగా..జనవరిలో 17 నెలల గరిష్టానికి ఎగబాకాయి. దేశంలో విదేశీ బంగారం కొనుగోళ్లు డిసెంబర్లో 80.4 టన్నులుగా ఉండగా, గత ఏడాదితో పోలిస్తే 61 శాతం పెరిగినట్టు జీఎఫ్ఎస్ఎం గణాంకాలు ద్వారా తెలుస్తోంది. తక్కువ ధరల నేపథ్యంలో డిసెంబరులో భారతీయ బ్యాంకులు బంగారాన్ని పెద్ద ఎత్తున దిగుమతి చేసుకున్నాయనీ, దీంతో జనవరిలో దిగుమతులు తగ్గాయని బులియన్ డీలర్ తెలిపారు. అలాగే ఫిబ్రవరిలో దిగుమతులు వుంజుకుని, 50 టన్నులకు చేరవచ్చని మరో డీలర్ అభిప్రాయపడ్డారు.

పవర్‌ఫుల్ ఉమెన్ అచీవర్‌గా షేక్ నౌహెరా



ముంబై: ప్రముఖ నెక్స్ బ్రాండ్స్ తాజాగా పవర్‌ఫుల్ ఉమెన్ అఛీవర్ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో హీరా గ్రూప్ సీఈవో డాక్టర్ షేక్ నౌహెరా అందుకున్నారు. డాక్టర్ షేక్ నౌహెరా తన 19 ఏళ్ల ప్రాయంలో విద్యారంగంలో సేవలను ప్రారంభించింది. ముఖ్యంగా బాలికావిద్యకు పాటుపడింది. తరువాత ఆమె హీరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రారంభించింది. ఈ గ్రూప్ ద్వారా విద్య, బంగారం వ్యాపారం, పెట్టుబడులు, వస్త్ర ఉత్పత్తి, జ్యూలయరీ, మినరల్ వాటర్, గ్రానైట్, టూర్స్ అండ్ ట్రావెల్స్, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రానిక్స్ తదితర వ్యాపారాలను డాక్టర్ నౌహెరా నిర్వహిస్తున్నారు. ఈ గ్రూపులో వేల మంది సభ్యులున్నారు. తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి ఎదిగానని డాక్టర్ నౌహెరా తెలిపారు.

మార్కెట్‌లోకి వివో వీ7 ప్లస్



న్యూఢిల్లీ: లీడింగ్ గ్లోబల్ ప్రీమియం స్మార్టఫోన్ బ్రాండ్ వివో తాజాగా వివో వీ 7 ప్లస్ స్మార్ట్‌ఫోనును ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా చేతుల మీదుగా ఆవిష్కరించింది. లవ్ ఈస్ ఇన్ఫినిట్ అనే థీమ్‌తో ఈ ఫోనును రూపొందించినట్లు సంస్థ తెలిపింది. కలర్స్ ఆఫ్ లవ్, ఎమోషన్స్‌తో కలగలిపి హార్ట్‌కు మరింత చేరువయ్యేలా వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ ఫోనును ఆవిష్కరించినట్లు సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా వీవో ఇండియా సీఎంఓ కెన్నీజెంగ్ మాట్లాడుతూ వివో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఫోన్లను రూపొందిస్తుంటుంది. మనీష్ మల్హోత్రా చేతుల మీదుగా ఈ ఫోనును మార్కెట్‌లోకి విడుదల చేశాం. ఈ ఫోను ద్వారా వినియోగదారులు తమ హృదయంలోని ప్రేమను సంపూర్ణంగా వ్యక్తం చేయగలరని అన్నారు.

క్రెడిట్ ఇన్‌సైట్‌ను ఆవిష్కరించిన ఈక్విఫాక్స్ ఇండియా

న్యూఢిల్లీ: ప్రముఖ ఈక్విఫాక్స్ క్రెడిట్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ క్రెడిట్ ఇన్‌సైట్‌ను ఆవిష్కరించింది. క్రెడిట్ ఇన్‌సైట్ అనేది డాటా ఇంటలిజెన్స్ ప్లాట్‌ఫారం. ఇది ఆన్‌లైన్ విధానంలో లీడింగ్ మార్కెట్ డాటాను అనలైజ్ చేస్తుంది. తద్వారా మార్కెట్‌కు సంబంధించిన పలు విషయాలు సులభంగా తెలుసుకోవచ్చని ఈక్విఫాక్స్ ఇండియా తెలిపింది. ఈ సందర్భంగా ఈక్విఫాక్స్ ఇండియా కంట్రీహెడ్ కేఎం నన్నయ్య మాట్లాడుతూ వ్యాపార నిర్వహణలో త్వరగా నిర్ణయాలు తీసుకోవాలంటే కాంపిటీటివ్ ఇంటెలిజెన్స్ ఎంతో అవసరం ఇందుకు ఈక్విఫాక్స్ సహాయం అందిస్తుంది. క్రెడిట్ ఇన్‌సైట్ ఆన్‌లైన్‌లో మార్కెట్‌కు సంబంధించిన సమగ్ర వివరాలు అందిస్తుందని తెలిపారు.

జాన్ జాకబ్స్‌లో లెన్‌స్కార్ట్ పెట్టుబడులు

lenskart.com

న్యూఢిల్లీ: దేశంలో అగ్రగామి ఐవేర్ కంపెనీ లెన్‌స్కార్ట్ తాజాగా మరో ఐవేర్ బ్రాండ్ జాన్ జాకబ్స్‌లో 4 మిలియన్ల పెట్టుబడులు పెట్టినట్లు ప్రకటించింది. ఢిల్లీ, గుర్‌గావ్, బెంగళూరులలో వ్యాపార విస్తరణకు దోహదపడేలా ఈ పెట్టుబడులను పెడుతున్నట్లు సంస్థ తెలిపింది. ఆయా ప్రాంతాల్లో 20 అవుట్ లెట్లను ప్రారంభించి రూ. 100 కోట్ల వ్యాపారాన్ని అందుకోవాలని సంస్థ ప్రణాళికలు రూపొందించింది. అలాగే ఈ ఏడాదిలో ముంబైలో వ్యాపారాన్ని ప్రారంభించాలని సంస్థ యోచిస్తోంది. కాగా జాన్ జాకబ్ నాణ్యత కలిగిన ఐగ్లాసెస్, సన్ గ్లాసెస్ మొదలైనవి రూపొందిస్తుంటుంది.

ఐచర్ స్మార్ట్ ఎలక్ట్రిక్ బస్సులు



పూణె: వీఈ కమర్షియల్ వెహికిల్స్‌లో భాగస్వామ్యమైన ఐఛర్ తాజాగా కాలుష్య రహిత స్మార్ట్ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టింది. దేశంలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం పెంపుదలలో భాగంగా ఐఛర్ ఈ దిశగా ముందడుగు వేసింది. కేపీఐటీ టెక్నాలజీ సౌజన్యంతో వీఈ కమర్షియల్ వెహికిల్స్‌ను రూపొందించింది. ఈ సందర్భంగా వీఈ కమర్షియల్ వెహికిల్ సీఈవో అండ్ ఎండీ వినోద్ అగర్వాల్ మాట్లాడుతూ దేశంలో రవాణా వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దీనిలో భాగంగా కాలుష్య రహిత వాహనాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. ఈ నేపథ్యంలోనే కెప్ట్ టెక్నాలజీ సాయంతో నూతన వాహనాలను రూపొందించినట్లు తెలిపారు.

గుడ్ డే గ్రేట్ ఇంటర్నేషనల్ ఫ్యామిలీ హాలిడే

ముంబై: ప్రస్తుత ఆధునిక జీవనశైలితో మనిషి నిరంతర శ్రమతో అలసిపోతున్నాడు. వ్యాయామం, సమతుల ఆహారం విషయంలో సమస్యలు ఎదుర్కొంటున్నాడు. ఈ నేపథ్యంలోనే దేశపు అగ్రగామి కుకింగ్ బ్రాండ్ బ్రిటానియా గుడ్ డే తాజాగా ది గ్రేట్ ఇంటర్నేషనల్ ఫ్యామిలీ హాలిడేను ప్రారంభించింది. ఈ సందర్భంగా బ్రిటానియా మార్కెటింగ్ ఉపాధ్యక్షుడు హ్యారిస్ శెరె మాట్లాడుతూ చిరునవ్వులు చిందించే గుడ్ డే ఏడాదంతా సంతోషాన్ని అందించేందుకు గ్రేట్ ఇంటర్నేషనల్ ఫ్యామిలీ హాలిడేను ప్రారంభించింది. ఈ పథకం వినియోగదారులకు తమ సన్నిహితులతో ఆనందంగా సెలవులను గడిపేందుకు అవకాశాన్ని కల్పిస్తుందన్నారు.

బీమా ప్రీమియం తగ్గించిన హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో

ముంబై: ప్రముఖ జీవితబీమాయేతర సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో తాజాగా మోటారు బీమా ప్రీమియం ధరలను సవరించింది. ఈ విధమైన తగ్గింపులో వినియోగదారులకు 15 శాతం వరకూ లబ్ధి చేకూరనుందని సంస్థ ప్రకటించింది. జీఎస్‌టీ అమలు, వ్యయాల తగ్గింపు చర్యలు, కంపెనీ అనుసరించిన ఆటోమేటెడ్ ప్రక్రియలు మొదలైనవన్నీ ధరల సహేతుకతకు దారితీసింది. ఫలితంగా ధరల్లో సవరణకు వీలు కలిగింది. ఈ సందర్భంగా హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ మాట్లాడుతూ కస్టమర్ల ప్రయోజనాలకు హెచ్‌డీఎఫ్‌సీ అధిక ప్రాధాన్యత నిస్తుంది. ప్రస్తుత సవరణలతో వినియోగదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు.

మూడో త్రైమాసికంలో నిరాశపర్చిన టాటా మోటార్స్

నికర లాభం రూ. 1,215 కోట్లు



న్యూఢిల్లీ: ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటామోటార్స్ క్యూ3 ఫలితాల్లో నీరస పడింది. ఎనలిస్టుల అంచనాలను అధిగమించిలేక ఇన్వెస్టర్లను నిరాశపర్చింది. నికర లాభాలు రూ.1215 కోట్లను సాధించింది. అయితే సుమారు రూ. 3,040కోట్ల లాభాలను సాధించనుందని ఎనలిస్టులు అంచనావేశారు. వైడ్ మార్జిన్లు, జాగ్వార్ ల్యాండ్ రోవర్ బలహీనమైన అమ్మకాలు ఫలితాలను దెబ్బతీసినట్టు అంచనా. అయితే దేశీయ వ్యాపారంలో ఆరోగ్యకరమైన పనితీరును నివేదించింది. ముఖ్యంగా కమర్షియల్ వెహికల్ సెగ్మెంట్‌లో బలమైన ప్రదర్శన ద్వారా కన్సాలిడేటెడ్ రెవెన్యూ 16 శాతం పెరిగి రూ .74,156 కోట్లకు పెరిగింది. గత ఏడాది ఇదే కాలంలో 63,933 కోట్ల రూపాయలు.

డిసెంబర్ 2017 తో ముగిసిన త్రైమాసికంలో ఆపరేటింగ్ మార్జిన్లు 57.8 శాతం పెరిగి రూ. 16,101.6 కోట్లకు పెరిగింది. ఈబీఐటీడీఏ వృద్ధిరేటు 77 శాతం క్షీణించి రూ. 1,383 కోట్లు. ఏకీకృత ఆపరేటింగ్ లాభం (వడ్డీకి ముందు ఆదాయం, పన్నులు, తరుగుదల మరియు రుణ విమోచన) 80 శాతం వృద్ధితో రూ. 8,671 కోట్లుగా నమోదైంది.

ఆన్‌లైన్ ఎగ్జామ్‌లకు ఆదరణ



హైదరాబాద్: దేశంలో రెండో అతిపెద్ద మల్టీ యూనివర్శిటీ ప్రైవేట్ ఇంజినీరింగ్ ఎగ్జామ్‌గా పేరొందిన ఆన్‌లైన్ కొమెడ్ కె-యూనిగేజ్‌కు విద్యార్థుల నుంచి విపరీతమైన ఆదరణ లభిస్తోంది. మూడేళ్ల క్రితం ప్రారంభమైన ఈ పరీక్షను 150కి పైగా విద్యాసంస్థలు, 25 విద్యాసంస్థలు గుర్తించాయి. దేశంలోని 140 నగరాల్లో 400 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎరా ఫౌండేషన్ సీఈవో పి మురళీధర్ మాట్లాడుతూ 2020 నాటికి దేశంలో ఇంజనీరింగ్‌కు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించన్నునారు. కర్నాటకలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలను కొమెడె అనేది ఏకతాటిపైకి తీసుకువచ్చిందన్నారు.

మైఖేల్ ఎన్ హాల్‌కు జనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డు



హైదరాబాద్: బయో ఆసియాలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది జినోమ్ వ్యాలా ఎక్సలెన్స్ అవార్డును ప్రొఫెసర్ మైఖేల్ ఎన్ హాల్‌కు అందజేస్తున్నట్లు ప్రకటించింది. ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నగరంలోని హెచ్ఐసీసీలో ఫిబ్రవరి 22న నిర్వహిస్తున్నట్లు తెలిపింది. ప్రొఫెసర్ మైఖేల్ స్విట్జర్లాండ్‌లోని బసెల్ యూనివర్శిటీ బయోజెన్టరమ్ విభాగపు సీనియర్ పరిశోధకుడు. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి కేటీ రామారావు మాట్లాడుతూ ప్రొఫెసర్ మైఖేల్ ఎన్ హాల్ ప్రతిభను గుర్తించి ఈ అత్యుత్తమ అవార్డు అందిస్తున్నట్లు తెలిపారు. కాగా బయో ఆసియా అనేది పెట్టుబడులను ఆహ్వానించేందుకు నూతన వైజ్ఞానిక ఆవిష్కరణలను ప్రదర్శించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమమని తెలిపారు.

ఎస్‌బీఐ కార్డ్ సిఈవోగా హర్‌దయాల్



హైదరాబాద్: దేశంలో రెండవ అతిపెద్ద క్రెడిట్ కార్డ్ ఇస్యూయర్ అయిన ఎస్‌బీఐ కార్డ్ తాజాగా హర్‌దయాల్ ప్రసాద్‌ను కంపెనీ నూతన ఎండీ, సీఈవోగా నియమించినట్లు ప్రకటించంది. ఇంతవరకూ ఈ బాధ్యతలు నెరవేర్చిన విజయ్ నుంచి ప్రసాద్ ఈ బాధ్యతలు స్వీకరించారు. కాగా ప్రసాద్ 1983లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రొబెషనరీ ఆఫీసర్‌గా ప్రవేశించారు. దేశంలోని పలు సర్కిళ్లలో వివిధ హోదాల్లో ఆయన పనిచేశారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ దినేష్ ఖారా మాట్లాడుతూ ప్రసాద్ ఈ పదవిలో నియమితులవుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అతని అనుభవం సంస్థ అభివృద్ధికి ఉపకరిస్తుందన్నారు.

పెరిగిన యాపిల్ ఐఫోన్ ధరలు

న్యూఢిల్లీ: యాపిల్ ఐఫోన్ల ధరలు పెరిగాయి. పెరిగిన ధరలను గమనిస్తే... ఐఫోన్ ఎక్స్ గతంలో ప్రారంభ ధర రూ.92,430 కాగా, నూతన ధర రూ.95,390. అంటే రూ.2,960 పెరిగింది. 256జీబీ మోడల్ ధర అయితే 3,210 పెరిగి రూ.1,08,930కు చేరుకుంది. ఐఫోన్ 8 64జీబీ ధర గతంలో రూ.66,120 కాగా, కొత్త ధర రూ.67,940. 256జీబీ ధర రూ.79,420 నుంచి రూ.81,500కు పెరిగింది. ఐఫోన్ 8ప్లస్ 64జీబీ ధర రూ.75,450 నుంచి రూ.77,560కు పెరిగింది. 256 జీబీ మోడల్ ధర రూ. 88,750 నుంచి 91,110కు పెరిగింది. ఐఫోన్ 7 32జీబీ మోడల్ 50,810 నుంచి రూ.52,370కు చేరింది. 128 జీబీ మోడల్ ధర రూ.59,910 నుంచి రూ.61,560కు పెరిగింది. ఐఫోన్ 7ప్లస్ బేసిక్ మోడల్ ధర రూ.61,060 నుంచి రూ.62,840కు పెంచడం జరిగింది. 128జీబీ మోడల్ నూతన ధర రూ.72,060. ఐఫోన్ 6ఎస్ 32జీబీ ప్రారంభ ధర రూ.41,550 నుంచి రూ.42,900కు పెరిగింది. 128జీబీ మోడల్ ధర రూ.50,660 నుంచి రూ.52,100కు చేరింది. ఐఫోన్ 6ఎస్ 32జీబీ మోడల్ రూ.50,740 నుంచి రూ.52,240కు, 128 జీబీ మోడల్ ధర రూ.59,860 నుంచి రూ.61,450కు పెరిగాయి. ఐఫోన్ 6 32జీబీ రూ.30,780 నుంచి రూ.31,900కు పెరిగింది. ఐఫోన్ ఎస్ఈ 32జీబీ మోడల్ రూ.26,000 కాగా, 128జీబీ రూ.35,000గా ఉంది. ఇవన్నీ యాపిల్ అధికారిక గరిష్ట విక్రయ ధరలు. రిటైలర్లు ఇంతకంటే తక్కువకే ఆఫర్ చేయవచ్చు.

డయాలసిస్ బాధితులకు గోవా హాలిడే స్పాట్


హైదరాబాద్: ప్రముఖ నెఫ్రోప్లస్ నగరంలోని డయాలసిస్ బాధితులకు హాలిడే డయాలసిస్‌ను ప్రకటించింది. దీనిద్వారా డయాలసిస్ బాధితులు గోవాలో స్ట్రెస్ ఫ్రీ హాలిడే గడిపేందుకు ప్రత్యేక ట్రావెల్ ప్యాకేజీని అందిస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా నెఫ్రోప్లస్ పేషంట్ సర్వీస్ డైరెక్టర్, వ్యవస్థాపకుడు కమర్ డీ షా మాట్లాడుతూ తమ సంస్థ గత 20 సంవత్సరాలుగా డయాలసిస్ బాధితులకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. డయాలసిస్ మీద ఉన్న బాధితులు సాధారణ జీవితం గడిపేందుకు ఇది మంచి అవకాశమని తెలిపారు. తాను డయాలసిస్ పొందుతున్న సందర్భంలో స్నేహితులతో ఆనందంగా గోవాలో గడిపానని తెలిపారు.

వ్యాపారాలను సులభతరం చేసే దిశగా కనాన్

హైదరాబాద్: అగ్రగామి ఇమేజింగ్ సొల్యూషన్ కనాన్ తాజాగా బిజినెస్ టు బిజినెస్ సెగ్మెంట్‌ను ప్రారంభించినట్లు వెల్లడించింది. తద్వారా వ్యాపార నిర్వహణ సులభతరమవుతుందని ప్రకటించింది. ప్రింట్ మేనేజిమెంట్, డాక్యుమెంట్ మేనేజిమెంట్, వర్క్‌ఫ్లోస్ సొల్యూషన్స్ మొదలైనవి ఒకే వేదికపైకి తెచ్చినట్లు తెలిపింది. దీనిసాయంతో కంపెనీలకు సమయం ఆదాకావడంతో పాటు డబ్బు ఆదా అవుతుందని తెలిపింది. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ ఈ ప్లాట్‌ఫారం నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. కనాన్ టెక్నాలజీ ప్రింటిగ్ సంబంధిత సేవల విభాగంలో ముందుందని కనాన్ ఇండియా సీఈవో కజుతాడ కొబయాషి తెలిపారు.

వ్యాక్సిన్‌తో కేన్సర్‌లకు అడ్డుకట్ట

● మహమ్మారిని అరికట్టేందుకు వాక్సిన్స్ ● త్వరలోనే అందుబాటులోకి ● స్టాన్ ఫర్డ్ యూనివర్శిటీ అధ్యయనం ● ఎలుకలపై విజయవంతం అయిందన్న పరిశోధకులు



న్యూఢిల్లీ: ప్రాణాంతకమైన కేన్సర్ వ్యాధి రోగులకు ఇది కచ్చితంగా శుభవార్తే అవుతుంది. ఎందుకంటే, ఈ మహమ్మారిని వ్యాక్సిన్‌లతో కట్టడి చేసే అవకాశముందని పరిశోధకులు తాజాగా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోగానికి చికిత్సా మార్గాలుగా ఇప్పటివరకు కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ అందుబాటులో ఉన్నాయి. బాధతో కూడుకున్న ఈ చికిత్సా పద్ధతులు ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయగలిగేవి కావు.

కానీ, త్వరలోనే పెద్దగా బాధ లేకుండానే సులభమైన రీతిలో ఒక సమర్థవంతమైన వ్యాక్సిన్‌తో ఈ వ్యాధికి చెక్ పెట్టవచ్చని ఇక్కడ స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీలోని పరిశోధకులు, వైద్య నిపుణులు అంటున్నారు. తాము తయారు చేసిన ఒక కాంపౌండ్‌ని వ్యాక్సిన్ రూపంలో ఏదైనా కేన్సర్ కణతిలోకి ఎక్కించడం ద్వారా దానిని నాశనం చేయవచ్చని వారు చెబుతున్నారు. అంతేకాక శరీరంలోని ఇతర కేన్సర్ కారక పదార్థాలను కూడా ఈ వ్యాక్సిన్ విచ్ఛిన్నం చేయగలదని వారంటున్నారు.

దీనిని తొలుత ఎలుకలపై విజయవంతంగా ప్రయోగించినట్లు వారు చెప్పారు. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో త్వరలోనే మానవులపై ప్రయోగాలు చేపట్టే అవకాశం ఉందని వారు తెలిపారు. రెండు రసాయనాల సాయంతో ఈ వ్యాక్సిన్‌ను తయారు చేశారు. ఎలుకలపై ఈ వ్యాక్సిన్‌ను ప్రయోగించినపుడు ఇందులోని రెండు రసాయనాలు దాని రోగ నిరోధక వ్యవస్థను ఉత్తేజపరచడంతో పాటు దాని శరీర స్పందనకు దోహదం చేసినట్లు పరిశోధకులు వెల్లడించారు. అంతేకాకుండా వ్యాక్సిన్‌ను ప్రయోగించిన ప్రదేశంతో పాటు ఇతర ప్రదేశాల్లోని కేన్సర్ కణతులు కూడా నాశనమైపోయినట్లు వారు చెప్పారు.

ఈ రకంగా చూస్తే, ఎలుకలపై చేసిన ఈ ప్రయోగం సక్సెస్ అయిందని, త్వరలోనే మనుషులపై కూడా ప్రయోగించడానికి అవకాశమేర్పడిందని వారు తెలిపారు. ప్రాథమికంగా...15 మంది లింఫోమా రోగులపై ఈ వ్యాక్సిన్‌ను ప్రయోగిస్తామని వారు చెప్పారు. సానుకూల ఫలితాలు రాగలవని కూడా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. లింఫోమా సమస్య ఉన్న 90 ఎలుకలపై ఈ వ్యాక్సిన్‌ను ప్రయోగించామని, వాటిలో 87 ఎలుకలు కేన్సర్ నుండి విముక్తి పొందాయని, ప్రప్రథమ చికిత్సకే ఇది సాధ్యమైందని పరిశోధకులు చెబుతున్నారు. రెండో దఫా చికిత్సతో మిగిలిన మూడు ఎలుకలు కూడా కేన్సర్ భూతం నుండి బయటపడ్డాయని వారు తెలిపారు. ఈ కొత్త వ్యాక్సిన్ విధానం ప్రధానంగా కేన్సర్ కణాలపై పోరాడేలా ఒక కచ్చితమైన వ్యాధి నిరోధక కణాలు వునరుత్తేజితమయ్యే విధంగా చేస్తుందని ఈ అధ్యయనంలో పాల్గొన్న ఆంకాలజీ ప్రొఫెసర్ రొనాల్డ్ లెవీ చెప్పారు.

రాజౌరీ సెక్టార్‌లో పాక్ గుళ్ల వర్షం

- కెప్టెన్ సహా అమరులైన నలుగురు జవాన్లు
- సరిహద్దులో కొనసాగుతున్న పాక్ కాల్పులు
- సరిహద్దులో ఉద్రిక్తత
- పాఠశాలలు మూసివేయించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన ఆర్మీ
- దీటుగా బదులిస్తున్న ఇండియన్ ఆర్మీ



శ్రీనగర్ : పాకిస్థాన్ మరోమారు తెగబడింది. భారత ఆర్మీ సెక్టార్‌పై తూటాల వర్షం కురిపించింది. ఈ ఘటనలో ఓ ఆర్మీ అధికారి సహా నలుగురు జవాన్లు అమరులయ్యారు. జమ్ముకశ్మీర్‌లోని రాజౌరీ సెక్టార్‌లో ఆదివారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. పాక్ కాల్పుల్లో అమరులైన వారిలో ఆర్మీ సెకెండ్ ఆఫీసర్ కెప్టెన్ కపిల్ కుందు ఉన్నారు. గత 40 రోజులుగా పాక్ జరువుతున్న కాల్పుల్లో ఆర్మీ అధికారి చనిపోవడం ఇది రెండోసారి. సుందర్‌బని ప్రాంతంలో కూడా పాకిస్థాన్ దళాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాయి. ఈ ఘటలో బీఎస్‌ఎఫ్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ గాయపడ్డారు. ఆదివారం ఉదయం షాపూర్ సెక్టార్‌లో పాక్ జరిపిన కాల్పుల్లో ఇద్దరు యువకులు, ఓ జవాను గాయ పడ్డారు. పాక్ కాల్పులతో విరుచుకుపడుతుండడంతో రాజౌరీ సెక్టార్‌లో సరిహద్దుకు సమీపంలో ఉన్న 84 పాఠశాలలను మూసివేయించారు. మూడు రోజుల వరకు సెలవులు ప్రకటించారు. అలాగే సమీప గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పాక్ కాల్పుల్లో అమరులైన వారిలో మిగతా వారిని రైఫిల్ మ్యాన్‌లు రామ్ అవతార్, శుభం సింగ్, హవల్దార్ రోషన్ లాల్, జవాను నియాక్ ఇక్బాల్ అహ్మద్‌లుగా గుర్తించారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. పాక్ కాల్పులకు భారత దళాలు దీటుగా బదులిస్తున్నట్టు ఆర్మీ అధికారిక ప్రతినిధి తెలిపారు.

కేంద్రంపై మొదలైన టిడిపి ఒత్తిడి

● రాజ్‌నాథ్‌ను కలిసిన టీడీపీ ఎంపీలు ● టీడీపీ ఎంపీలు చెప్పినదంతా ఓపిగ్గా విన్న రాజ్‌నాథ్ ● నివేదిక సమర్పించిన టీడీపీ నేతలు ● ఫోన్ కాల్ తర్వాత వ్యూహం మార్చిన టీడీపీ

(న్యూఢిల్లీ, సూర్య ప్రత్యేక ప్రతినిధి) : కేంద్రం బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై సోమవారం పార్లమెంటు బయటా.. లోపలా ఆందోళనలు కొనసాగాయి. విభజన చట్టం ప్రకారం తమ రాష్ట్రానికి దక్కాల్సిన హామీలు, ప్రయోజనాలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ తెలుగుదేశం ఎంపీలు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి 'మాకు న్యాయం చేయండి.. ప్రధాని దీనిపై స్పందించాలి' అంటూ నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో తోట నరసింహం, టీజీ వెంకటేశ్, శివప్రసాద్, రామ్మోహన్‌నాయుడు, నిమ్మల కిష్టప్ప, గల్లా జయదేవ్ సహా టిడిపి ఎంపీలందరూ పాల్గొన్నారు. విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌లో అరకొర నిధులతో అభివృద్ధి సాధ్యపడదని.. అందుచేత కేంద్రం విరివిగా నిధులిచ్చి ఆదుకోవాలని ఎంపీలు కోరారు. విభజన హామీలు నెరవేర్చకపోతారా అని చూస్తుంటే.. నాలుగేళ్లుగా నిరాశే ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

పార్లమెంటులో పోరాడండి : కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై పార్లమెంటు బయటా లోపలా తెలిసేలా నిరసన చేపట్టాలని తెదేపా అధినేత చంద్రబాబు పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఢిల్లీలో ఉన్న ఎంపీలతో ఆయన అమరావతి నుంచి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. 'రాష్ట్రానికి రావాల్సినవన్నీ సాధించుకునే విషయంలో రాజీలేదు. ఇస్తామన్నవి ఇవ్వడం లేదు, బడ్జెట్‌లోనూ పొందుపరచడం లేదు. నిధుల కేటాయింపు పూర్తిగా ఉండట్లేదు. ఇవన్నీ పార్లమెంటు, కేంద్రం ద ష్టికి తీసుకెళ్లండి' అని ఎంపీలకు సూచించారు. అన్ని హామీలు నెరవేర్చేవరకు పోరాటాన్ని కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు. మనకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని తెలిసేలా చేయాలని సూచించారు. రాజ్యసభలో కాంగ్రెస్ : విభజన చట్టంలో పేర్కొన్న హామీలన్నింటినీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులు రాజ్యసభలో ఆందోళన చేపట్టారు. కేవీపీ రామచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీలు వెల్‌లోకి వెళ్లి నినాదాలు చేశారు. గందరగోళం నెలకొనడంతో సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు ప్రకటించారు. టీడీపీ ఎంపీలు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిశారు. ఈ భేటీలో కేంద్రమంత్రులు అశోక గజపతిరాజు, సుజనా చౌదరి, ఎంపీలు తోట నరసింహం, నిమ్మల కిష్టప్ప, రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ డిమాండ్లపై మంగళవారం మరోసారి చర్చించాలని నిర్ణయించారు. ఈ భేటీలో ఎంపీలతో పాటు సంబంధిత అధికారులు కూడా పాల్గొననున్నారు. కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో టీడీపీ ఎంపీల భేటీ ముగిసింది. ఈ భేటీలో కేంద్రమంత్రులు అశోకగజపతిరాజు, సుజనాచౌదరి, ఎంపీలు తోట నరసింహం, నిమ్మల కిష్టప్ప, రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై వివరించారు. ఆదివారం రాజ్‌నాథ్‌సింగ్, సీఎం చంద్రబాబుకు ఫోన్ చేసిన విషయం తెలిసిందే. ఈ రోజు ఉదయం టీడీపీ ఎంపీలు పార్లమెంట్ ఎదుట నిరసన తెలిపారు. ఎంపీల నిరసనతో ఈరోజు సాయంత్రం కలవాలని రాజ్‌నాథ్, ఎంపీలకు కబురు పంపారు. ఈ పిలుపుతో అశోకగజపతిరాజు, సుజనా చౌదరి, ఎంపీలు భేటీ అయ్యారు. ఇప్పటికే ఏపీలో పెండింగ్ ఉన్న సమస్యలపై టీడీపీ నేతలు నివేదిక సమర్పించారు. ఈ నివేదికను కేంద్ర హోం మంత్రికి ఇచ్చారు. బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయాన్ని ప్రస్తావించారు. విభజన హామీలు, రైల్వే జోన్ అంశాలను మరోసారి రాజ్‌నాథ్‌కు గుర్తుచేశారు. పెండింగ్ అంశాలపై నివేదిక ఇచ్చారు. టీడీపీ నేతలు చెప్పిన సమస్యలను రాజ్‌నాథ్ ఓపిగ్గా విన్నారు. అందుబాటులో అధికారులు లేకపోవడంతో మంగళవారం మళ్లీ భేటీ అవుదామని రాజ్‌నాథ్ చెప్పారు. కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో ఏపీ మంత్రులు భేటీ అయ్యారు. ఈ భేటీలో కేంద్రమంత్రులు అశోకగజపతిరాజు, సుజనా చౌదరి, ఎంపీలు తోట నరసింహం, నిమ్మల కిష్టప్ప, రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయంపై చర్చించనున్నారు. ఎంపీలందరూ సమావేశాల్లో పాల్గొనాల్సిన అవసరం లేదని, ఐదుగురు మాత్రమే సమావేశాల్లో పాల్గొంటే సరిపోతుందని



సీఎం చంద్రబాబు ఎంపీలకు సలహా ఇచ్చారు. ఈ మేరకు ఈ ఐదుగురితో ఓ కమిటీ కూడా ఏర్పాటు చేశారు. ఈ కమిటీనే కేంద్ర మంత్రులతో చర్చలు జరుపుతుందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఉభయసభల్లో ఈ ఐదుగురు ఎంపీలు ఉండేందుకు వీలుగా ఈ కమిటీ వేసినట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం జరుగుతున్న సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆదివారం టీడీపీపీ సమావేశం తర్వాత రాజ్‌నాథ్, చంద్రబాబుతో ఫోన్‌లో మాట్లాడారు. పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని, బాబుకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఇది ప్రధాని మాటగా పరిగణించాలని సూచించారు. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకుందామని సీఎంకు రాజ్‌నాథ్ సలహా ఇచ్చారు.

మొదటి పేజీ తరువాయి

బీసీలకు వరాలు ఏవి?



కార్పొరేషన్‌కు నిధులు కేటాయించక పోవడం పట్ల బీసీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 12 బీసీ కుల ఫెడరేషన్లలో రజక, నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్లకు రూ.500కోట్లు కేటాయించి, మిగిలిన ఫెడరేషన్లకు నిధులు కేటాయించక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎంబీసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.1000కోట్లు నిధులు కేటాయించినా..అవి ఏ ఏ సామాజిక వర్గానికి ఎంతెంత..? అనే దానిపై ఇంత వరకు స్పష్టత లేదు. కాగా.. ఇటీవల బి.సి.ల సమస్యలపై చర్చించి వారి అభివృద్ధి చర్యలు తీసుకోవడానికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయమేనని, అయితే బీసీ కులాల విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించని విధంగా చర్యలు చేపట్టాలని, ఈ మేరకు రాజ్యాంగ సవరణకు ప్రయత్నం చేయాలని బీసీ నేతలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వచ్చే ఎన్నికలలో బి.సి లకు 59 శాతం అసెంబ్లీ-పార్లమెంటు టికెట్లు ఇవ్వాలని, చట్ట సభలలో 59 శాతం రిజర్వేషన్లు పెట్టాలని అసెంబ్లీ చేసిన తీర్మాణం పై ముఖ్యమంత్రి నాయకత్వంలో అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకవెళ్ళి ప్రధానమంత్రితో చర్చలు జరుపాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పంచాయతీరాజ్/స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34 శాతం నుంచి జనాభా ప్రకారం పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు జనాభా ప్రకారం 25శాతం నుంచి 59 శాతంకు పెంచాలి. బి.సి ల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ ను తొలగించాలి. ఏ వర్గాలకు లేని క్రిమిలేయర్ బిసిలకే ఎందుకు? తమిళనాడు రాష్ట్ర క్రిమిలేయర్ తొలగించిన విషయాన్ని వారు గుర్తు చేశారు. రూ.10 వేల కోట్లతో బి.సి. సబ్-ప్లాన్ ఏర్పాటు చేయాలని, పారిశ్రామిక పాలసీలో బి.సి లకు జనాభా ప్రకారం కోటా ఇచ్చి, బి.సి పారిశ్రామిక పాలసీ ప్రకటించాలని బీసీ సంఘాల నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

సిద్ధిపేటలో ఆధునిక రైతు బజారు ప్రారంభం



సిద్ధిపేట : సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ఆధునిక రైతు బజారును మార్కెటింగ్ శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. సిద్ధిపేటలోని పాత రైతు బజారు ఒకప్పుడు నూకసాని కుంట. ప్రజలకు, రైతులకు ఇద్దరికీ వసతులు కల్పించేలా అప్పటి ఎమ్మెల్యే, ఇప్పటి మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాడు రైతు బజారును ఏర్పాటు చేశారు. 1999లో 1736 గజాల స్థలంలో ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుంచి ఉదయం 6గంటల నుంచి రాత్రి 9గంటల వరకు రైతులు కూరగాయలు అమ్ముకుంటూ వస్తున్నారు.

మన తెలంగాణ రాష్ట్రం వచ్చాక రూ.8.16కోట్ల వ్యయంతో సెల్లారు, గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు నిర్మాణం చేపట్టి ఆధునిక రైతు బజారుగా తీర్చిదిద్దామని మంత్రి స్పష్టం చేశారు.


దేశంలోనే ఎక్కడా లేని విధంగా రైతుల సౌకర్యార్థం ఈ రైతు బజారును ఏర్పాటు చేశామని మంత్రి వివరించారు. రైతుల కోసం ప్రతి ఫ్లోర్ లో టాయిలెట్స్, ఎల్ఈడీ లైటింగ్ సదుపాయం, 332 స్టాల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులు అమ్మకాలు జరిపిన తర్వాత మిగిలిన కూరగాయలను భద్రపర్చుకునేందుకు సెల్లారులో 5మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన కోల్డ్ స్టోరేజీని ఏర్పాటు చేసుకున్నాం. ప్రతి ఫ్లోర్ లో చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకున్నాం. రైతుల కోసం మినరల్ వాటర్ ఫ్లాంట్ కూలర్, వృాఎద్దులు, వికలాంగుల కోసం లిఫ్ట్ సౌకర్యం, అలాగే జనరేటర్ ఏర్పాటు చేశామని మంత్రి పేర్కొన్నారు. ఈ రైతు బజారులో సిద్ధిపేట, చిన్నకోడూర్, నంగునూరు, దుబ్బాక, తొగుట, మిరుదొడ్డి మండలాల నుంచి 300 నుంచి 350 మంది కూరగాయలు పండించే రైతులు ఇక్కడికి వచ్చి కూరగాయలు అమ్ముకుంటున్నారు. ఈ రైతు బజారులో రోజూ 600 నుంచి 700 క్వింటాళ్ల కూరగాయల అమ్మకాలు జరుగుతాయి. పాత రైతు బజారులో కూరగాయలు అమ్ముకునేందుకు రైతులకు కేవలం 3 షెడ్లు మాత్రమే ఉండేవి.

బడ్జెట్‌పై బాబు తీరు ఆశ్చర్యం



పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెంలో నిర్వహించిన బహిరంగ సభలో వైఎస్ జగన్ ప్రసంగించారు. ప్రజల పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ఈ సభలో వైఎస్ జగన్ మాట్లాడుతూ "గత రెండు మూడు రోజులుగా టీవీ చూస్తుంటే.. అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుందా, అని నాకు కూడా ఆశ్చర్యం వేస్తోంది. కేంద్రం ప్రవేశపెట్టిన ఐదో బడ్జెట్‌ను చూసి బాబు విలవిలలాడిపోయాడట. గత నాలుగేళ్లుగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో చంద్రబాబు భాగస్వామిగా ఉన్నాడు. ఆయనకు సంబంధించిన ఎంపీలు కేంద్ర మంత్రులుగా కొనసాగుతున్నారు. ఇప్పటివరకు ఐదు బడ్జెట్‌లు ప్రవేశపెట్టారు. బడ్జెట్ ప్రవేశపెట్టేముందు కేంద్ర కేబినెట్ దానిపై చర్చించి ఆమోదిస్తోంది. ఆ తర్వాత పార్లమెంటులో ప్రవేశపెడతారు. కేంద్ర కేబినెట్‌లోని టీడీపీ మంత్రులు కూడా ఆమోదించిన తర్వాత బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. అలాంటప్పుడు బడ్జెట్‌లో అన్యాయం జరిగిందని చంద్రబాబు ఎందుకు గింజుకుంటున్నారు, చంద్రబాబు తీరు దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని మండిపడ్డారు. ఈ విధంగా అన్యాయం జరుగుతున్నప్పుడు, నీ ఎంపీలు మంత్రులుగా ఉండి బడ్జెట్‌కు ఆమోదం ఎందుకు తెలిపారు, నాలుగేళ్లు నిరీక్షించి విసుగెత్తిపోయామని చంద్రబాబు లీకులు ఇస్తూ మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. ఎన్నికలు సమయంలోనే చంద్రబాబుకు ప్రజలు గుర్తొస్తారని, ప్రజలకు అన్యాయం జరిగిందని, తానే ఆ అన్యాయం చేశానని బాబుకు గుర్తుకువస్తుంది, బాబు తీరు గురించి ఓ కథ చెబుతాను, అనగనగా ఒక ముద్దాయి, ఆ ముద్దాయి కోర్టు బోనులో నిలబడ్డాడు. కాసేపటికి జడ్జి వచ్చాడు. జడ్జి రాగానే ముద్దాయి బిగ్గరగా ఏడ్వడం మొదలుపెట్టాడు. తల్లిదండ్రీ లేనివాడిని, నేను అనాథను, నాకు దిక్కెవరు లేరు సార్ అంటూ తనను విడిపించాలని జడ్జ్ గారిని వేడుకున్నాడు. జడ్జ్‌గారు ఈ ముద్దాయి తల్లీదండ్రీ లేని అనాథ అంటున్నాడు. పోలీసులు ఎందుకు తీసుకొచ్చారని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను అడిగారు. ఏమిటి ఇతడు చేసిన తప్పు అని ప్రశ్నించారు. దానికి ఇతనివన్నీ దొంగ ఏడ్పులు. నమ్మకండి సార్. తల్లిదండ్రీని చంపి, బోనులో నిలబడి, ఇప్పుడు దొంగ ఏడ్పులు ఏడుస్తున్నాడు అని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. అచ్చం ఆ ముద్దాయి తరహాలోనే ఇప్పుడు చంద్రబాబు ఉంది, రాష్ట్రం విడిపోవడానికి, ఏపీకి ప్రత్యేక హోదా రాకపోవడానికి చంద్రబాబే కారణమని, దుగ్గరాజపట్నం పోర్టు ఇవ్వకపోయినా పర్లేదని కేంద్రానికి చెప్పింది బాబేనని, పోలవరం ప్రాజెక్టు ఇంత అధ్వాన్నంగా అఘోరించడానికి కారణం కూడా ఆయనేనని నిప్పులు చెరిగారు. ఇన్ని పాపలు, నేరాలు చేసిన బాబుకు, కోర్టులో ఏడ్చిన ఆ ముద్దాయికి ఏమైనా తేడా ఉందా, దారుణంగా అబద్ధాలు చెప్పి వాటిని నమ్మించే ప్రయత్నం చేయడం, తనకు అనుకూలంగా ఉన్న మీడియా వ్యవస్థను అందుకు వాడుకోవడం బాబు నైజం." అని జగన్ మండిపడ్డారు.

ఎవరి లెక్కలు వారివే

బీజేపీ, టీడీపీకి ప్రత్యామ్నాయంగా.. వచ్చే ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను బరిలోకి దించాలని బీఎల్‌ఎఫ్ యోచిస్తోంది.

రాష్ట్ర స్థాయిలో 21 రాజకీయ, అంబేద్కరిస్టు, బహుజన పార్టీలు కూటమిలో భాగస్వాములుగా ఉన్నాయి. రాష్ట్రస్థాయిలో అధిక జిల్లాలో వీటి సంఖ్య 12 వరకు ఉండగా, కూటమికి సీపీఎం నాయకత్వం వహిస్తోంది. నల్లగొండలో జరిగే సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సమావేశాల అనంతరం జిల్లా స్థాయిలో కూటమి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే కూటమిలో ఉన్న భాగస్వామ్య పార్టీలు, సంఘాలకు చెందిన కొందరు నేతలు.. వచ్చే ఎన్నికల్లో తాము పోటీ చేయాలనుకుంటున్న స్థానానికి సంబంధించి లెక్కలు వేసుకుంటున్నారు. తాము బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేసి.. కూటమిలో భాగస్వాములకు ఇతర స్థానాలు ఇవ్వాలనే యోచన సీపీఎం నేతల్లో కనిపిస్తోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో బలమైన కార్మిక సంఘంగా ఉన్న సీపీఎం నేతలు తాము బలంగా ఉన్న స్థానాలపై ఇప్పటికే ఓ అంచనాకు వచ్చారు. భాగస్వామ్య పార్టీలు బలంగా ఉన్న స్థానాలు, వారి తరపున పోటీ చేసే అభ్యర్థులు తదితరాలపైనా క్షేత్ర స్థాయిలో కసరత్తు జరుగుతోంది. ముఖ్యంగా ఖమ్మం, నల్గొండ జిల్లాలలో సీపీఎం బలంగా ఉన్న స్థానాలపైనే ఆ పార్టీ నేతలు దృష్టిసారించారు.

కూటమితో విభేదిస్తున్న సీపీఐ : బహుజన, వామపక్ష కూటమి (బీఎల్‌ఎఫ్)కి దూరంగా ఉన్న సీపీఐ మాత్రం వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక కూటమి అనే అంశాన్ని తెరమీదకు తెస్తోంది. రాష్ట్రంలో సీపీఐ బలంగా ఉన్న ప్రాంతాలపై ఎన్నికల కోణంలో దృష్టి పెట్టాలని నిర్ణయించింది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్, కోదండరాం పార్టీ తదితరాలతో కూడిన రాజకీయ కూటమి





ఏర్పాటవుతుందని సీపీఐ నేతలు అంచనా వేస్తున్నారు. సాధారణ ఎన్నికలకు ముందే గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని సీపీఐ వర్గాలు భావిస్తున్నాయి. గత ఏడాది డిసెంబర్ నుంచే గ్రామ స్థాయిలో సభ్యత్వ నమోదు ప్రారంభించింది. మార్చి చివరలోగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి.. కేడర్‌ను సమీకరించుకునే ప్రయత్నంలో ఉంది. గతంలో పార్టీలో చురుగ్గా పనిచేసి.. ప్రస్తుతం దూరంగా ఉంటున్న నేతలను తిరిగి పార్టీలోకి రప్పించేందుకు సంప్రదింపులు జరుగుతున్నాయి.

కోదండరాం కొత్త పార్టీపై ఆసక్తి : టీజేఏసీని ఉద్యమ సంస్థగా కొనసాగిస్తూనే.. కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిస్తామని ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు. రాజకీయ పార్టీ పూర్తి స్వరూపం, విధి విధానాలపై మార్చిలో స్పష్టత ఇస్తామని ఆయన ఆదివారంనాడు ప్రకటించిన విషయం తెలిసిందే!. టీజేఏసీలో భాగస్వాములగా ఉన్న సంస్థలు, సంఘాలకు చెందిన బాధ్యులు..కోదండరాం ఏర్పాటు చేయబోయే కొత్త పార్టీలోనూ చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. తెలంగాణ ఉద్యమం, టీఆర్ఎస్‌లో పనిచేసి విస్మరణకు గురైన వారు, అసంతృప్తివాదులు సైతం పార్టీలో చేరతారని టీజేఏసీ వర్గాలు వెల్లడించాయి. రాజకీయాలపై ఆసక్తి ఉన్న తటస్తులు కోదండరాం పార్టీతో పాటు ఇతరక కూటముల బలాలు, ప్రజాదరణపై అంచనాలు వేసుకుంటున్నారు. ప్రజల్లో పలుకుబడి కలిగిన వారు, ఎన్ఆర్ఐలు, సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉన్న వారిని అభ్యర్థులుగా ఎంపిక చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. టీఆర్ఎస్‌లో చురుగ్గా పనిచేసి.. ప్రస్తుతం స్తబ్దుగా ఉంటున్న నేతల జాబితాను నియోజకవర్గాల వారీగా టీజేఏసీ ఇప్పటికే ఖరారు చేసినట్లు సమాచారం. పార్టీ విధి విధానాలను ప్రకటించే నాటికి వాటిని కొత్తగా ఏర్పాటయ్యే పార్టీలోకి తీసుకు రావడం ద్వారా కార్యకలాపాలకు ఊపు తేవాలనే వ్యూహంతో ఉన్నట్లు కనిపిస్తోంది.

జోరు పెంచిన కాంగ్రెస్ : వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో జోరు పెంచింది. ఇటీవల సర్వే ఫలితాలంటూ కాంగ్రెస్‌కు అనుకూలమంటూ వస్తున్న వార్తలతో ఆపార్టీకి చెందిన నేతలు తెరపైకి వస్తున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన నేతలు సైతం పార్టీ టికెట్‌కోసం ఇప్పటి నుంచే పంచాయితీకి దిగుతున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలతో పోరాటం చేస్తూనే మరో పక్క జిల్లాలలోపార్టీ నేతలను ఉత్తేజపరుస్తున్నారు. ఈ మేరకు ఈ నెల రెండో వారం నుంచి బస్సుయాత్ర చేయాలని ఆ పార్టీ నేతలు నిర్ణయించారు. ఇదిలా ఉండగా ఇంత వరకు పార్టీలో గ్రూపులు, ముఠాలుగా ఉన్న నేతలందరూ ఒకే వేదికపైకి వస్తున్నారు. ఈ పరిణామంతో పార్టీ కార్యకర్తల్లో ఉత్తేజం నింపింది. ఇక తెలుగుదేశం పార్టీ సైతం పల్లెపల్లెకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది.

మొదటి పేజీ తరువాయి

భాగ్యనగరి చుట్టూ మున్సిపాలిటీలు




అందిస్తామన్నారు. నూతనంగాపురపాలక సంస్థలు ఎర్పాటు చేయడం ద్వారా అయా ప్రాంతాల అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రభుత్వం నగరంలోని పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున చేపడుతున్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం ద్వారా రాబోయే జనాభాను సైతం ఈ ప్రక్రియలో పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్రస్తుతం అవుటర్ రింగ్ రోడ్డు లోపల 167 గ్రామాలు న్నాయని, వాటి భౌగోళిక పరిస్థితులను బట్టి నూతన పురపాలక సంస్థలుగా ఎర్పాటు చేయడం, ఇతర పురపాలికల్లో వీలీనం చేయడం చేస్తామని మంత్రి తెలిపారు. అధికారుల నివేధికలతో పాటు స్థానికంగా ఉన్న పరిస్థితులకు అనుగుణంగా స్థానిక ప్రజా ప్రతినిదులు కలిసి నూతన పురపాలికలకు ప్రతిపాధనలివ్వాలన్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పని చేయాలని కలెక్టర్లను మంత్రి అదేశించారు.నిజాంపేట్, అమీన్‌పూర్, బొల్లారం, కొంపల్లి, పుప్పాలగూడా, ప్రగతి నగర్, తెల్లాపూర్, కొల్లూర్, తుర్కంయాజాల్ లతో పాటు మరికొన్ని మున్సిపాలీటీలను ఎర్పాటు చేయడం పైన ఈ సమావేశంలో చర్చించారు.

రాజ్యాంగ సవరణతోనే జమిలి సాధ్యం

ఉభయసభల నిర్వహణ వ్యవధికి సంబంధించిన రాజ్యాంగంలోని 83వ అధికరణ, పార్లమెంటు సమావేశాలు, ప్రోరోగేషన్, రద్దుకు సంబంధించిన 85వ అధికరణ, రాష్ట్ర అసెంబ్లీల కాల వ్యవధికి సంబంధించిన 172వ అధికరణ, రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు, ప్రోరోగేషన్, రద్దుకు సంబంధించిన 174వ అధికరణ, ఏదైనా రాష్ట్రంలో రాజ్యాంగబద్ధమైన యంత్రాంగం (రాష్ట్రపతి పాలన) వైఫల్యం చెందినపుడు ఏం చేయాలనే దానికి సంబంధించిన 356వ అధికరణకు సవరణలు చేయాలని....అప్పుడే జమిలి ఎన్నికలను ఎలాంటి చిక్కులు లేకుండా నిర్వహించగలమని ఈసీ నివేదిక పేర్కొంది. ఈ విషయంలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా ఏకాభిప్రాయానికి రావాలని కూడా స్పష్టం చేసింది.

నన్నెవరూ ఆదేశించలేరు



రామచంద్రరావ్, ప్లీజ్ గో టూ యువర్ సీట్. ప్రజా సంక్షేమంపై మీకు శ్రద్ధ లేదా? కేవలం పబ్లిసిటీ కోసమే ఇలా చేస్తున్నారు. నేను దీన్ని అంగీకరించను అని అంటూ సభను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. కాగా, ప్రత్యేక హోదాపై వైసీపీ సైతం నేడు రాజ్యసభలో నోటీసులు ఇచ్చింది. హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ, స్వల్పకాలిక చర్చకు అనుమతించాలని కోరగా, స్పీకర్ దాన్ని తిరస్కరించారు. కేవీపీకి మద్దతుగా కాంగ్రెస్, వైకాపా ఎంపీలు నినాదాలు చేస్తుండటంతో రాజ్యసభలో తీవ్ర గందరగోళం నెలకొంది.

కాంగ్రెస్పై వ్యతిరేకతతోనే ప్రజలు మాకు మద్దతు ఇచ్చారు: రాజ్యసభలో అమిత్ షా పకోడాలు చేయడం కూడా వ్యాపారమే... అది సిగ్గు పడాల్సిన పనికాదు టీ అమ్ముకునే వ్యక్తి దేశానికి ప్రధానిగా ఎదిగారు 30 ఏళ్ల తరువాత పూర్తి ఆధిక్యంతో బీజేపీ అధికారంలోకి వచ్చింది అంత్యోదయ సిద్ధాంతం ప్రకారమే మా ప్రభుత్వం పనిచేస్తుంది కాంగ్రెస్పై వ్యతిరేకతతో దేశ ప్రజలు తమకు మద్దతు ఇచ్చారని, 30 ఏళ్ల తరువాత పూర్తి ఆధిక్యంతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని బీజేపీ జాతీయాధ్యక్షుడు, ఎంపీ అమిత్ షా అన్నారు. ఈ రోజు ఆయన రాజ్యసభలో మాట్లాడుతూ... పకోడాలు చేయడం కూడా వ్యాపారమేనని, అది సిగ్గు పడాల్సిన పనికాదని వ్యాఖ్యానించారు. టీ అమ్ముకునే వ్యక్తి దేశ ప్రధానిగా ఎదిగారని అన్నారు. అంత్యోదయ సిద్ధాంతం ప్రకారమే తమ ప్రభుత్వం పనిచేస్తుందని, అభివృఎద్ధి ఫలాలు అట్టడుగు వర్గాలందరికీ చేరడమే అంత్యోదయ లక్ష్యమని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా పేదవాడికి బ్యాంకు ఖాతా లేదంటే ఏమనుకోవాలని గత కాంగ్రెస్ ప్రభుత్వాలను ఉద్దేశించి అమిత్ షా అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 31 కోట్ల జన్ధన్ బ్యాంకు ఖాతాలు తెరిపించామని చెప్పారు. లాల్ బహదూర్ శాస్త్రి తరువాత ఆ స్థాయిలో పనిచేస్తోన్న వ్యక్తి ఒక్క ప్రధాని మోదీ అని కొనియాడారు.



పోలవరం పనులపై 50వ సారి వర్చువల్ రివ్యూ

సీఎం చంద్రబాబు మంత్రి దేవినేని, అధికారుల అభినందనలు

అమరావతి, సూర్య బ్యూరో : పోలవరం, ప్రాధాన్య ప్రాజెక్టుల పనుల పురోగతిపై అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పోలవరంపై 50వ సారి వర్చువల్ రివ్యూ నిర్వహించి రికార్డు సృష్టించారని మంత్రి దేవినేని ఉమా సీఎంను ప్రశంసించారు. పోలవరం ప్రాజెక్టు సాధనే ధ్యేయంగా మూడున్నరేళ్లుగా ముఖ్యమంత్రి శ్రమిస్తున్నారని మంత్రి ఉమా అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనట్టుగా వారంవారం పోలవరంపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చేందుకు పట్టువదలకుండా కృషి చేస్తున్న ముఖ్యమంత్రికి మంత్రి దేవినేని ఉమా, జల వనరులశాఖ అధికారులు అభినందనలు తెలిపారు. పోలవరం మొత్తం ప్రాజెక్టుకు సంబంధించి 53% పనులు పూర్తయ్యాయని, కుడి ప్రధాన కాలువ 91%, ఎడమ ప్రధాన కాలువ 60% నిర్మాణం జరిగినట్లు అధికారులు సీఎంకు వివరించారు. పూర్తి హెడ్వర్క్స్ 39% పూర్తికాగా, డయా ఫ్రమ్ వాల్ నిర్మాణం 66% పూర్తయిందని, 71% వరకు స్పిల్‌వే, స్పిల్ ఛానల్ తవ్వకం పనులు, 14% మేర కాంక్రీట్ నిర్మాణం జరిగిందని అధికారులు తెలిపారు. రేడియల్ గేట్ల ఫ్రాబ్రికేషన్ 58% పూర్తయ్యిందని వివరించారు. 82 వేల క్యూబిక్ మీటర్ల వరకు ఎర్త్‌వర్క్ తవ్వకం పనులు, 5,314 క్యూబిక్ మీటర్ల వరకు స్పిల్‌వే, స్టిల్లింగ్ బేసిన్ కాంక్రీట్ పనులు, 18.8 మీటర్ల మేర డయాఫ్రమ్ వాల్ నిర్మాణం జరిగిందని అధికారులు సీఎంకు వివరించారు.

వామపక్షాలు తోక పార్టీలేనా?

విజయవాడ, సూర్య బ్యూరో : పోరాటాల బాటలో నడవాల్సిన వామపక్షాలు. దాదావుగా రాజీ బాటలో నడుస్తున్నాయనే అపవాదు ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. వామపక్షాలు ఎప్పుడూ పొత్తు తప్పితే స్వయంగా రాజకీయాలలోకి వెళ్లాలనే ఆలోచనేలేదనుకుంటున్నారు ప్రజలు. సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించలేకపోతున్నాయనుకుంటున్నారు. గతంలో కూడా పొత్తు తప్పితే గెలిచినది నామమాత్రమేననుకుంటున్నారు.

నాయకత్వ లోపం సిద్ధాంతాలను పటిష్టంగా అనుసరించగలిగే కార్యకర్తలు లేకపోవడం ప్రజల్లో వామపక్ష భావ జాలం పట్ల తగినంత స్పందన రాకపోవడం ఇలా కారణాలేమైనా కానీ... కమ్యూనిస్టులకు కాలం కలిసి రాకపోవడం ఒక కారణమనుకుంటున్నారు. ఒకప్పటి కమ్యూనిస్టుల కంచుకోటగా వున్న ప్రాంతాల్లో కూడా ఇప్పుడు బీటలు వారిన పరిస్దితి అని రాజకీయ విశ్లేషణల్లో వినిపిస్తోంది. ఆ పూర్వ వైభవం సాధించే పరిస్థితి మాత్రం కనుచూపు మేరలో కనిపించడం లేదన్నది వాస్తవం. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత వామపక్ష పార్టీ జెండాలు రెపరెపలాడతాయని భావించారు. కానీ... అందుకు విరుద్ధమైన పరిస్థితి నెలకొని ఉందనుకుం టున్నారు.

పొత్తులే కారణమా?...


ఎప్పటికప్పుడు తమ వీలుకు అనుగుణంగా ఇతర పార్టీలతో జట్టుకడు తుండడమే ప్రస్తుతం ఈ పార్టీల దుస్థితికి కారణమనుకొంటున్నారు ప్రజలు. గాలి టీడీపీ వైపు ఓసారి... కాంగ్రెస్ వైపు మరోసారీ... ఆవేవీ కాదు మాకు మేమే ముద్దంటూ అపుడపుడు తిరుగుతుండడం వల్ల గతంలో లా ప్రజలు కమ్యూనిస్టులని ఇష్టపడడం లేదన్నది విశ్లేషకుల మాట. ప్రజా సమస్యలపై పోరులో అసలు సమస్యల్ని వదిలేసి...ప్రచార పటాటోపాల కోసం ప్రాకులాడే పరిస్థితి పెరిగిపోయిందన్నది నిష్టూర సత్యం.



రాష్ట్ర నాయకత్వం వచ్చిన సమయంలో కేవలం ప్రెస్‌మీట్‌లతో నిరసనలు వ్యక్తం చేయడం తప్ప మరో విధమైన చైతన్యవంతమైన కార్యక్రమాలు ఈ మధ్యకాలంలో వామపక్షాలు చేపట్టలేదు. ఈ సంవత్సర కాలంలో కమ్యూనిస్టు పార్టీల తరవున ప్రత్యేకమైన కార్యక్రమం ఒక్కటి కూడా విజయవాడలో నిర్వహించలేదు. అగ్రనాయకులు కొందరు అవుడవుడు పాత్రికేయుల సమావేశాల్లో మాట్లాడినా...ప్రజలతో ప్రత్యక్ష కార్యక్రమాల్లో పాల్గొనడం దాదావుగా తక్కువేననుకుంటున్నారు. స్థానికంగా చిన్న చిన్న విషయాలమీద నాయకులు ప్రజల పక్షాన నిలబడినా అది అంత పెద్ద చెప్పుకో దగ్గ కార్యక్ర మం గా చెప్పలేని పరిస్థితి. ఇక్కడ ఏ ఇబ్బంది వచ్చినా ముందుగా కమ్యూనిస్టులే పోరుకు సై అనే వారు. ఇవుడు పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా వుంది. వైసీపీ, కాంగ్రెస్, జనసేన పార్టీలు ముందుకు వచ్చిన తర్వాత నిదానంగా సీపీఐ, సీపీ ఎం ప్రశ్నించడం మొదలు పెడుతున్నారు. ఇంకో ముఖ్య విషయం ఏమిటంటే మిగిలిన పార్టీలకు కమ్యూనిస్టులకు ముఖ్య తేడా అయిన వ్యవస్థల తీరును ప్రశ్నించడం అనే అంశం పూర్తిగా గాలికి వదిలేశారు

కమ్యూనిస్టు పార్టీలంటే ప్రజల కోసం చేసే ఉద్యమాలు అందరికీ గుర్తుకు వస్తాయి. కానీ ఇప్పుడు ఆ ఉద్యమాలు స్పీడు తగ్గిందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలపై ఉద్యమాలు ఉధృతం చేసి వారి పక్షాన నిలిబడితే రాబోయే కాలంలో ప్రజా పక్షపార్టీలుగా ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. పూర్వ వైభవం దానంతటదే వస్తుంది. లేకుంటే ఇదే పద్ధతి కొనసాగితే ముందుముందు కమ్యూనిస్టు పార్టీల తోక పార్టీలుగా మిగిలిపోతాయని ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. ప్రజలు వీరి ఓట్లు ఎవరికి లాభమని భావిస్తున్నారు. ఈసారి కూడా పొత్తులతో ఎప్పటికీ ఇలాగే తోక పార్టీలుగా వుంటాయా? లేక స్వాతంత్ర్య పార్టీగా మారటానికి కృషి చేస్తాయా? అని ప్రజలను కుంటున్నారు.

ప్రజల అభివృద్ధే ప్రధాన ధ్యేయం : స్పీకర్ కోడెల



వెలగపూడి, సూర్య బ్యూరో : అన్న ఎన్టీఆర్ హయాం నుండి పేదల అభివద్ధే ప్రధాన ధేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుదని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పిలువునిచ్చారు. అభివద్ధి కార్యక్రమాల్లో భాగంగా సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలంలోని కోటనెమలివురి గ్రామ పరిధిలో పర్యటించిన ఆయన పలు అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు గూడులేని 55 మందికి పైగా పేదలకు ఇళ్లపట్టాలు పంపిణీ. చేశారు. ఈ సందర్బంగా స్పీకర్ కోడెల మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేదలపై ప్రత్యేక శ్రద్ధ చూవుతుందన్నారు. అందులో భాగమే దళిత తేజం వంటి కార్యక్రమాలు చేస్తుందన్నారు. అందులో భాగంగా ఈరోజు కోండమోడులో 55మంది పేదల ఇళ్లకు పట్టాలు ఇస్తున్నామన్నారు. అలాగే రాష్ట్రానికి కేంద్ర సహకారం సరిగా సహకారం అందించినా, అందించక పోయిన పేదవాడికి ఇచ్చే సంక్షేమం ఎక్కడైనా ఆగిందా అని ప్రశ్నించారు. పెన్షన్లు, రేషన్, సబ్సిడీ రుణాలు, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పండుగలకు కానుకలు, పేద ముస్లీం, ఇతర కులాల యువతుల వివాహనికి ఆర్థిక సాయం, మరుగుదొడ్లు, శ్మశానవాటికలు ఇలా ఎన్నో చేస్తున్నాం. గతంలో ఎప్పుడూ కరెంట్ వచ్చిదో తెలియదు.. కాని ఈ నాలుగు సంవత్సరాలలో ఎక్కడైనా కరెంట్ కోత ఉందా అని ప్రశ్నించారు. అలాగే రైతులకు రుణమాఫీ, ట్రాక్టర్లు, ఇతర పరికరాలు, పేద విద్యార్థుల విదేశీ విద్యకు సహయం, డ్వాక్రా మహిళలు రుణాలు, కార్పోరేషన్ ద్వారా రుణాలు. ఈ నాలుగు సంవత్సరాలలో కోండమోడు, కోటనెమలివురి పరిధిలోనే 8కోట్లకుపైగా అభివ ద్ధి చేసుకున్నా మన్నారు. గతంలో ఇళ్లు కట్టుకున్న వారికి డబ్బులులతో పాటు, 15 సంవత్సరాల క్రితం నిర్మించిన ఓళ్ల మరమ్మతులకు డబ్బులు, ఇంకా కోత్తగా కట్టుకునే వారు ముందుకు రావాలి. అలాగే 80కోట్లతో సత్తెనపల్లి నుండి కోటనెమలివురి వరకూ రోడ్డు అభివ ద్ధి చేయనునట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ స్పీకర్ కోడెల, శ్రీనివాస్, ఎంపీపీ సంధ్యారాణి, మార్కెట్ యార్డు చైర్మన్ వెంకట కోటయ్య, నాయకులు అంచుల నరసింహరావు, నర్రా బాబు రావు ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో ఓటరు మార్పులకు శ్రీకారం

- **అన్‌లైన్ ద్వారా క్రొత్తగా ఓటరు నమోదు**
- **నియోజకవర్గ మార్పు, చిరు నామా మార్పు, తొలగింపు**
- **ఓటరే చేసుకునే వెసులబాటు కలగజేయడం**

విజయవాడ, సూర్య బ్యూరో : ఓటరు నమోదు, మార్పులు, చేర్పుల విధానంలో భారత ఎన్నికల కమీషన్ మరింత సరళీకృత విధానాలను అంతర్జాల వ్యవస్థ ద్వారా (అన్‌లైన్) త్వరలోనే శ్రీకారం చుట్టడం జరుగు తుందని చీఫ్ ఎలక్టోరల్ అధికారి కార్యాలయ ఒ.ఎస్.డి వి.వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం జలవనరుల శాఖ కార్యాలయ ప్రాంగణంలోని రైతు శిక్షణా కేంద్రంలో ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో 13 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారులు, 175 నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు ఈ.ఆర్.వో ఓటర్ నమోదు విధానంపై ఒక రోజు అవగాహనతో కూడిన కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఓటరు నమోదులో సరళీకృత నమోదు వ్యవస్థను ఏప్రియల్ 24 నుండి ప్రారంభించడం జరుగుతుందని, ఇందుకోసం క్షేత్ర స్థాయిలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్థాయి లోనే ఓటర్లు నేరుగా వారి ఓటరు నమోదు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకోసం విలేజ్ లెవల్ అధికారి, బూత్‌లెవల్ అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి వ్యవస్థను మరింత సరళీకృతం చేస్తూ అన్‌లైన్ ద్వారా క్రొత్తగా ఓటరు నమోదు, నియోజకవర్గ మార్పు, చిరు నామా మార్పు, తొలగింపు వంటి ఓటరే చేసుకునే వెసులబాటు కలగజేయడం జరుగుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు ఈ ప్రక్రియపై వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవడంలో ప్రజలకు మరింత సేవ అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. సందేహాలను నివృత్తి చేసుకోవడంతో పాటు సూచనలు, సలహాలు అందించేందుకు వేదికగా ఈ కార్యశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల కమీషన్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఐ.టి) డి.చిరంజీవి మాట్లాడుతూ నేషనల్ ఓటర్ సర్వీస్ పోర్టల్ క్రింద ఓటరు నమోదు ఇప్పటివరకు ఓటు హక్కుకు సంబంధించి ఓటరు నమోదు, తొలగింపులు, చిరునామాల మార్పు, నియోజకవర్గాల మార్పు వంటి వాటిని ఎన్నికల కమీషన్ నేతృత్వంలో నిర్వహిస్తున్నామన్నారు. వీటిలో ప్రజలను ప్రత్యక్షంగా భాగస్వామ్యం చేసుకుని పవిత్రమైన ఓటు హక్కు ప్రతి ఒక్కరికి కలుగజేయాలనే సరళీకృత విధానం ద్వారా అన్‌లైన్ నమోదును చేపడుతున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో సి.ఈ.వో, జిల్లా స్థాయిలో జిల్లా ఎన్నికల అధికారి, నియోజక వర్గ స్థాయిలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఈ.ఆర్.వో నెట్ విధానంలో ప్రధాన భూమిక నిర్వహించాల్సి ఉందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఓటర్ల నమోదు అంశాలను బూత్‌లెవల్ అధికారులకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు తగిన విధంగా శిక్షణ ఇచ్చేందుకు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. క్రొత్తగా ఓటరు నమోదు ఫారం6, ఓటు తొలగింపుకు ఫారం7 , విదేశాలలో ఉండే భారత పౌరులు ఓటరుగా నమోదు కోసం ఫారం6ఎ, మార్పులు, చేర్పులకు ఫారం8, ఒక నియోజకవర్గాన్ని నుంచి మరోక నియోజకవర్గాన్నికి మార్పు కొసం ఫారం8ఎ ద్వారా అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వీటికి అదనంగా గతంలో మాదిరిగా నేరుగా ఓటు నమోదుకు కూడా అవకాశం ఉందని ఆయన తెలిపారు. కార్యశాలలో భాగంగా ఇ.సి.ఐ.యల్ ప్రాజెక్టు మేనేజర్ (టెక్నికల్) సోనాల్ ఖర్బంద సాంకేతిక పరంగా అన్‌లైన్ ప్రక్రియలో ఓటరు నమోదు చేసే విధి విధానాలను వివరించారు. ఓటరుగా నమోదైన అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి వారి నేతృత్వంలోని సిబ్బంది అనుసరించవలసిన వివరాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలిపారు. జాయింట్ కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడ జాయింట్ కలెక్టర్2 పి.బాబురావు ప్రతక్ష్యంగా పర్యవేక్షించారు.



కాకతీయ రెడ్ల సభను విజయవంతం చేయాలి

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్: చట్ట బద్ధతతో కూడిన రెడ్డి కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని కాకతీయ రెడ్ల శంఖా రావం రాష్ట్ర అధ్యక్షులు అవమ్మ గారి రాంరెడ్డి, రాష్ట్ర మహి ళా అధ్యక్షురాలు వసంతరెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రం లోని ఆ సంఘ కార్యాలయంలో కాకతీయ రెడ్ల శంఖ రావం సభకు సంబందిచన కరపత్రాన్ని ఆవిర్బవించారు. ఈ సందర్భంగా రెడ్ల ఐక్యతతో రావలసిన వాటాను ప్రభుత్వం నుండి తెప్పించేకునేందుకు 11న మధ్యాహ్నం హన్మ కొండలోని కెడిసి కళాశాల గ్రౌండ్‌లో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ల కొరకు కేజి నుండి పీజీ వరకు, గురుకుల ఏర్పాటు, 50 సంవత్సరాలు దాటిన రెడ్డి రైతులకు రూ. 3 వేల పెన్షన్, విద్యా, ఉద్యోగాల్లో వయోపరిమితి సడలించి, 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ శంఖరావ సభకు జిల్లాలోని ప్రతి రెడ్డి తన వంతు కర్తవ్యంగా బావించి పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంటకండ్ల ముకుందారెడ్డి, కార్యదర్శి మల్లిరెడ్డి క్రిష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు కాకి మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, చిటుకుల నర్సింహారెడ్డి, జయసుధారెడ్డి, పటేల్ నర్సింహారెడ్డి, బోళ్ల వెంకట్‌రెడ్డి, బీరెల్లి లక్ష్మారెడ్డి, చంద్రారెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిషన్ కాకతీయ పనుల్లో అవినీతిపై
సర్పంచ్‌లు, ఎంపిటిసీల ఆగ్రహం

తిరుమలగిరి, మేజర్‌న్యూస్: తిరుమలగిరి మండలంలో జరిగిన మిషన్ కాకతీయ పనుల్లో అవినీతి జరిగిందని సర్పంచ్‌లు,ఎంపిటీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎంపిపి తుమ్మినేని సతీష్‌కుమార్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశంలో ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సీసీ రోడ్డు పనుల ప్రారంభానికి కనీసం తమకే సమాచారం ఇవ్వడం లేదని వాటికి సంబందించిన బిల్లులు చేయవద్దని అధికారులకు తెలిపారు. ఐ.బి.ఏ.ఇ బిక్షపతి తమ శాఖ చేసిన పనుల గురించి వివరిస్తుండగా మాలిపురం సర్పంచ్ బిక్షంరెడ్డి, జలాలపురం, మామిడాల సర్పంచ్‌లు వెంకటమ్మ, యాకయ్య, వెలిశాల ఎంపిటీసీలు పురుషోత్తమ్‌రెడ్డి, రామంజయ, వైస్ ఎంపిటిసి సుంకరిజనార్దన్‌లు మిషన్ కాకతీయ పనుల్లో అవినీతి జరిగిందని నిలదీశారు. అధికారులు డాబాలల్లో కూర్చోని కమీషన్లు తీసుకొని బిల్లులు చేస్తున్నారని తెలిపారు. చెరువులు, కుంటలల్లో కొదద్ది పనిచేసి కాంటాక్టర్లు బిల్లును మొత్తం తీసుకుంటున్నారని దీనికి అధికారులే బాద్యత వహించాలని పట్టుబట్టారు. పూడిక తీత పనులకు బిల్లులుచేసిన వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఐబిఎఇ బిక్షపతి మాట్లాడుతూ గతంలో అధికారులు ఏమి చేశారో తమకు తెలియదని చెప్పారు. వివరాలు అందస్తామన్నారు. ఎంఇఓ శాంతయ్య మాట్లాడుతూ తాటిపాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్దలానికి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. వెలిశాల ఎంపిటిసి పురోషత్తుమ్‌రెడ్డి మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయితిలుగా ప్రతి పాధినలు అధికారులకు పంపించేటప్పుడు ప్రజా ప్రతినిధులకు తెలిపితే బాగుండేదని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ ఉమేష్, నాయబ్ తహాశీల్దార్ హరి చంద్రప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపిటీసీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ సూపరింటెండెంట్‌గా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న హరిప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు.

జర్నలిజం ఒక ఛాలెంజ్

మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : జర్నలిజం ఒక ఛాలెంజ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు.సోమవారం స్థానిక గమిని పంక్షన్ ప్లాజాలో ఏపిజెఎఫ్ జిల్లా సర్వసభ్య సమావేశం, రాష్ట్ర పదాదికారుల సమావేశం పశ్చిమగోదావరి జిల్లా ఏపిజెఎఫ్ అధ్యక్షులు వేగిరాజు సీతారామ రాజు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు.ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ జర్నలిజం ఒక చాంలేంజ్‌లా తీసుకుని నిరంతరం సమాజశ్రేయస్సుకు పాత్రికేయులు శ్రమిస్తుంటారని అన్నారు. జర్నలిస్టు రేయింపవళ్ళు సమాజ సేవలో నిమగ్నమై అనేక ఆటుపోటులకు గురుకావడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇస్టానుసారంగా వ్యవహరించ కుండా నియంత్రించగల శక్తి ఒక్క జర్నలిజానికే వుందని అన్నారు. ప్రలకు ప్రభుత్వానికి మద్య వారధిగా వుంటూ నిత్యం ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలు మరువలేనిదని అన్నారు. సమాభివృద్ధికి కృష్టి చేస్తున్న ఏపిజెఎఫ్ సేవలు అభినందనీయమన్నారు. బేటి బచావో బేటి హటావో నినాదంలో ప్రధాని మోడి పిలువు మేరకు తాడేపల్లిగూడెం పట్టణంలో విద్యార్ధులతో సైకిల్ ర్యాలి నిర్వహించి వారికి అవగాహక కల్పించడం అభినందనీయమన్నారు. ఏంతో కాలంగా తాడేపల్లిగూడెం జర్నలిస్టులకు ఇళ్ళ సమస్య సమస్యగానే వుందని అది పరిష్కారం కాలేదని అన్నారు. నా హయాంలో తాడేపల్లిగూడెం జర్నలిస్టులకు స్వంత ఇల్లు నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని మంత్రి అన్నారు.

వృత్తి, సామాజిక బాధ్యత రెండు కళ్ళు : కృష్ణాంజనేయులు

వృత్తి, సామాజిక బాధ్యత జర్నలిస్టులకు రెండు కళ్ళులాంటివని, సమాజశ్రేయస్సుకు నిరంతరం పాటుపడే జర్నలిస్టుల సంక్షేమాన్ని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు ఫోరం (ఏపిజెఎఫ్) అండగా వుంటూ కృషి చేస్తుందని ఏపిజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణాంజనేయులు అన్నారు. సామాజిక బాధ్యత, రాష్ట్రాభివృద్ధికి సహకరించడం అనే రెండు ప్రధాన లక్ష్యాలతో ఏపిజెఎఫ్ పనిచేస్తుందని అన్నారు. సమాజంలో ప్రజల్లో వున్న సామాజిక రుగ్మతలను తొల గించ దానికి అనేక అవగాహన కార్యక్రమాలు ఏపిజెఎఫ్ యూనియన్ ద్వార నిర్వహిస్తుందన్నారు. జర్నలిస్టు సంక్షేమమే ధ్యేయంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూ వారికి అండగా ఏపిజెఎఫ్ వుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో జర్నలిస్టుల సంఘాలు వున్నా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. రాష్ట్రంలో ఏకైక పెద్ద జర్నలిస్టు సంఘం ఏపిజె ఎఫ్ అని అన్నారు. ఏపిజెఎఫ్ ఎవ్వుడు సమాజానికి ఉన్నతమైన సేవలు అంది స్తుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి మారేళ్ళ వంశి మాట్లాడుతూ ఏపిజెఎఫ్ ఏర్పడిన తరువాత జర్నలిస్టుల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయని అన్నారు. రాజమండ్రిలో ఓ జర్నలిస్టుపై దాడి జరిగితే అండగా ఏపిజెఎఫ్ నిలి చిందని, జిల్లాలో దేవరపల్లికి చెందిన నరసింహరావు ప్రమాదంలో మృతి చెందితే ప్రభుత్వంతో పోరాడి కుటుంబానికి 15 లక్షల రూపాయల ఆర్ధిక సహాయం అందించిన ఘనత ఏపిజె ఎఫ్‌కు దక్కుతుందన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ప్రమాద భీమా సదుపాయం మా ఆధ్వర్యంలోనే జరిగిందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రతినిత్యం ప్రభుత్వంతో పోరాడుతూనే వుంటామన్నారు.



మంచి సందేశం ఇచ్చిన సేవ్ గర్ల్స్ ర్యాలీ : కూనిరెడ్డి


తాడేపల్లిగూడెం ఏపిజెఎఫ్ గౌరవ అధ్యక్షులు కూనిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఘనమైన చరిత్ర కలిగిన తాడేపల్లిగూడెంలో బాలికల సంరక్షణ కోసం ఏపిజె ఎఫ్ ఆధర్వంలో నిర్వహించిన సేవ్ గర్ల్స్ సైకిల్ ర్యాలీ కార్యక్రమం సభ్య సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చిందన్నారు. సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంలో ఏపిజెఎఫ్ ఎవ్వుడు ముందుం టుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరిసే సోమేశ్వరరావు, యెగ్గిన నాగబాబు, కంచుమర్తి నాగేశ్వరారవు, మాజిమున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, ఏపిజెఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అల్లూరి స్వత్యనారాయణ రాజు, జిల్లా అధ్యక్షులు వేగిరాజు సీతారామరాజు, జిల్లా కార్యదర్శి కె.మోహన్, జిల్లా నాయకులు పైలు శ్రీనివాస్, తాడేపల్లిగూడెం అధ్యక్షులు బండి రామస్వామి, నాయకులు ఎం.గోపినాద్, రాజేష్, గాంధీబాబు, తాతినేని వాసు, శ్యామలరావు, ఏడుకొండలు, గూడెం ఏపిజెఎఫ్ కార్యవర్గ సభ్యులు కాపక గంగాధర్, బి.శ్రీనివాస్, చింతకాయల దొరబాబు, శివ, తదితరులు పాల్గొన్నారు.

బొడ్డుపల్లి శ్రీనివాస్ హత్యతో
టిఆర్ఎస్‌కు సంబంధం లేదు



భానుపురి, మేజర్‌న్యూస్ : నల్లగొండ మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి భర్త శ్రీనివాస్ హత్యతో టిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆ హత్యను టిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనువాస్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ వై. వెంకటేశ్వర్లు సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. క్షణికావేశంలో జరిగిన హత్యగా పోలీసులు చెప్పుంటే నల్లగొండ శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజకీయాలకు ప్రమేయం వుందని ఆరోపించడం తగదన్నారు. ఓటుకు నోటు కేసులో అరెస్టయి జైలు జీవితం గడిపిన రేవంత్‌రెడ్డి శ్రీనివాస్ హత్యతో నకిరేకల్ శాసనసభ్యులు యోదుల వీరేశం, మంత్ర జగదీష్‌రెడ్డి, సీఎం కేసీఆర్‌కు సైతం సంబంధం ఉందనడం సరికాదన్నారు. తన వెంటఉన్న అనుచరులే బొడ్డుపల్లి శ్రీనువాస్‌ను హత్య చేసారని స్వయంగా ఆయన సతీమణి లక్ష్మీ మీడియాకు తెలిపిందని నిజం కాదా అని ప్రశ్నించారు. బోడ్డుపల్లి శ్రీనివాస్ హత్యను రాజకీయం చేయడం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి తగదన్నారు. రాజకీయంగా టీఆర్ఎస్‌ను ఎదుర్కోనలేకనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధిచేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కోనలేక కాంగ్రెస్‌నేతలు అడ్డగోలుగా నోరు పారేసుకుంటున్నారన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశంలపై లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ది చెప్తారన్నారు. సమావేశంలో పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కట్కూరి గన్నారెడ్డి, నాయకులు గుడిపూరి వెంకటేశ్వరరావు, తూడి నర్సింహారావు, పద్మయ్య, కోడి సైదులు, మద్ది శ్రీనివాస్ యాదవ్, రఫీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

సైకిలెక్కనున్న ఎంఆర్‌పీఎస్ రాజు




(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : రాష్ట్ర విభజన తర్వాత మాదిగ యువతలో చైతన్యం తీసుకు వచ్చి ఉద్యమాలలో చురుకుగా వ్యవహరిస్తున్న యువత ఎంఆర్‌పీఎస్ ఎం ఎస్ రాజు తీర్థంవుచ్చుకోనున్నారు. రాయల సీమ జిల్లాలో మాదిగలు అధికం గా వున్న ప్రాంతం నుంచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వున్న మాదిగనేత ఈనెల రెండవ వారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరనున్నట్లు సమాచారం. ఆ నియోజకవర్గం మంత్రి రాష్ట్ర స్థాయిలో మాదిగలను దగ్గరచేసే క్రమంలో భాగంగా రాష్ట్రంలో బలమైన మాదిగ యువ నేతను టిడిపికి తీసుకురావడానికి కీలకంగా వ్యవహరించి ముఖ్యమంత్రితో మాట్లాడినట్లు తెలిసింది. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సాను కూలంగా స్పందించి తెలుగుదేశంలో చేరేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. అన్ని జిల్లాలో ఎపీ ఎంఆర్‌పీఎస్ బలమైన నిర్మాణం కలిగివుండ టంతోపాటు మాదిగ యువతలో ఎంతో పేరుపొందిన ఎంఆర్‌పీఎస్ రాజును టీడీపీలోకి చేర్చుకోవడంతోద్వారా వచ్చే ఎన్నికల్లో ఆ వర్గానికి చేరువయ్యేం దుకు టీడీపీ ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది.

సంక్షేమ పథకాలు అమలు చూసే టీఆర్ఎస్‌లో చేరికలు

రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ది శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుతీరును చూసే ప్రజలు స్వచ్ఛందగా వివిధ పార్టీలకు రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ది శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన 7 వ వార్డు ప్రజలు టిడిపి. బిజెపి పార్టీలకు రాజీనామా చేసి టిఆర్ఎస్ నాయకులు కొండపెల్లి దిలీప్‌రెడ్డి ఆధ్వర్యంలో కోతిమాదవి, చంద్రకళ, శ్రీనివాస్ తోపాటు పలువురు టిఆర్ఎస్‌లో మంత్రి జగదీష్‌రెడ్డి వారికి గులాబి కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకెళ్తూ న్నారని తెలిపారు. 2014 ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను మూడున్నర సంవ త్సరాల కాలంలోనే అమలుచేసి ప్రజల మన్ననలను పొందారని గుర్తుచేశారు. ఎన్నికల మ్యానిఫెస్టిలో చప్పని కళ్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్ లాంటి సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా ఏప్రభుత్వాలు చేపట్టని విధంగా తెలంగాణలో అమలు చేస్తున్నామని కొనియాడారు. 102 వాహనంతో గర్బిణీలకు వైద్యం పొందడానికి ఆసుపత్రికి చేరుకోవడానికి వాహనాలను ఏర్పాటుచేసిందని తెలిపారు. రైతులకు 24 గంటల విద్యుత్‌ను అందించి ఇప్పటికే దేశం మొత్తం తెలంగాణ వైపు చూసే విధంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తుందన్నారు. గతం లో కాంగ్రెస్‌పార్టీ హయాంలో ఇందిరమ్మ ఇండ్లు పేరుతో డబ్బా ఇండ్లు ఇచ్చా రని విమర్శించారు.



2019 ఎన్నికల్లో అభివృద్దిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీని ఓడించి మరల టీఆర్ఎస్ పార్టీకి పట్టాం కట్టాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్, జిల్లా గ్రంథా లయ సంస్థ నిమ్మల శ్రీనువాస్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ కల్లెపల్లి మహేశ్వరి, మార్కెట్ డైరెక్టర్ సల్మా, టీఆర్ఎస్ నాయకులు గండూరి ప్రకాష్, గండూరి కృపాకర్, రాచూరి రమణ, కరుణశ్రీ, కక్కిరుణి నాగయ్య, కోడి సైదులు, రఫీ తదిత రులు పాల్గొన్నారు.

8న రాష్ట్ర బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొనండి : సీపీఐ


విజయవాడ, సూర్య బ్యూరో : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచెయ్యి చూపడం పట్ల నిరసనగా వామపక్ష పార్టీల ఆధ్వర్యాన జరిగే ఫిబ్రవరి 8 రాష్ట్ర బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొనాలని విద్యా సంస్థలు, వ్యాపార, వాణి జ్య సంస్థలకు, అన్నివర్గాల ప్రజలకు సి.పి.ఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక హనుమాన్‌పేట, దాసరి భవన్‌లో జరిగిన నగర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణానికి నిధుల ఊసే లేదన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేకప్యాకేజీ క్రింద రూ.24,350 కోట్లు ఇవ్వవలసి ఉండగా నయా పైసా రాల్చలేదనీ; కపడలో స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం ప్రస్తావన తీసుకురాలేదన్నారు. 2018 మార్చి నాటికి పూర్తి చేయాలన్న దుగ్గరాజపట్నం, రామాయపట్నం పోర్టుకు నిధులు కేటా యించలేదని చెప్పారు. జాతీయహోదా కల్పించబడిన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం ఊసే బడ్జెట్‌లో లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎ.పి. విశాఖ రైల్వేజోన్ ప్రస్తావన లేదని పేర్కొంటూ రైల్వే కేటాయింపుల్లో రానున్న మహారాష్ట్ర ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముంబా య్ రైల్వే శాఖకు రూ.11 వేల కోట్లు, మహారాష్ట్రలో ఇతర రైల్వే పనుల నిమిత్తం మరో రూ.17 వేల కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం ఎ.పి. రైల్వే శాఖకు మాత్రం కేవలం రూ.3,500 కోట్లు మాత్రమే ఇవ్వనున్నట్లు సమాచారం ఉందన్నారు. సీఎం రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఆవేదన చెందినంత మాత్రాన కేంద్రం దిగిరాదని, తమ పార్టీ ఎంపిఇలతో రాజీ లేని పోరాటం చేయించేందుకు సన్నద్ధం కావాలని డిమాండ్ చేశారు. నగర పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు లంక దుర్గారావు సమావేశానికి అధ్యక్షత వహించారు.



రాష్ట్రానికి ఎక్కువ నిధులు రాబట్టాలి

అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు

(అమరావతిసూర్య ప్రధాన ప్రతినిధి) : "ఈ బడ్జెట్ లో కేంద్రం నుంచి రాష్ట్రానికి ప్రత్యేకంగా కేటాయింపులు జరపలేదు. అయినా మన సమర్థత చూపి శాఖాపర కేటాయింపులలో రాష్ట్రానికి ఎక్కువ నిధులు రాబట్టుకోవాలి" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సోమవారం తన నివాసం నుంచి నీరు–ప్రగతి,వ్యవసాయం వురోగతిపై జరిగిన టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ ద్వారా ఏ శాఖకు ఎన్ని నిధులు వచ్చే అవకాశం ఉందో అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. గరిష్టంగా కేంద్రంనుంచి ఎంత తెచ్చుకోవచ్చో అనేదానిపై శాఖాపరంగా కార్యాచరణ సిద్ధం చేయాలని,అమలు చేయాలని కోరారు.



నరేగా నిధులు రూ. 7వేల కోట్లు వినియోగించుకోవాలి

నరేగాకు ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ లో రూ. 55వేల కోట్లు పెట్టినప్పటికీ, సప్లిమెంట్‌గా మరో రూ.10 వేల కోట్లు కలిపి రూ.65వేల కోట్ల బడ్జెట్ అందుబాటులో ఉంటుందని అధికారులు వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ ఈ ఏడాది నరేగా నిధులు రూ.7వేల కోట్లు మనరాష్ట్రం వినియోగించుకోవాలని సూచించారు. నరేగా పనిదినాల సంఖ్య 23కోట్లకు చేరుకోవాలన్నారు. ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలని, మెటీరియల్ కాంపొనెంట్ నిధుల వినియోగం 40% మించకుండా చూడాలని, లేబర్ కాంపోనెంట్ పెంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. వాటర్ షెడ్ల రెండవ దశ పనులు మార్చి నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు.

రూ. 10వేల కోట్లలో ఎక్కువ ఏపికే రాబట్టాలి

ఈ బడ్జెట్‌లో క్షీర విప్లవం, నీలి విప్లవానికి రూ. 10వేల కోట్లు పైబడి కేటాయించిన అంశం ప్రస్తావించి, ఈ నిధులను రాష్ట్రంలోని ఆక్వా రైతాంగం, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మత్స్యరంగం,పశుసంవర్ధక రంగంలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మెరుగుకు ఈ నిధులు వినియోగించుకోవాలన్నారు. అన్ని జిల్లాలు పశుగ్రాసం సాగుపై దృష్టి పెట్టాలని, వేసవిలో పశుగ్రాసం కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. మత్స్యశాఖను కూడా నరేగాకు అనుసంధానం చేసిన విషయం ప్రస్తావించి తీరప్రాంతం అధికంగా ఉన్న మన రాష్ట్రం దీనిని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలలో పంట కుంటలతోపాటు చేపల కుంటలకు కూడా నరేగా పథకాన్ని వినియోగించుకోవాలని, రైతుల ఆదాయాలు పెంచుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

ఒక స్థాయికి చేరుకున్నాం–ఇకపై నిలకడ సాధించాలి: "మూడున్నరేళ్లలో అనేక పనులు చేశాం. ఈ ఏడాది పనులలో స్థిరీకరణ రావాలి, సంతృప్తి కావాలి. ఇప్పుడు మనం ఒక స్థాయికి చేరుకున్నాం,ఇకపై నిలకడ సాధించాలి" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాబోయే ఖరీఫ్‌లో ఏ పంటలు సాగుచేయాలో ఇప్పటినుంచే దృష్టి పెట్టాలని, మేలు రకాలు సాగుచేయాలని,ఉత్పాదకత పెరగాలని, సాగు వ్యయం తగ్గాలని తద్వారా రైతుల నిజ ఆదాయాలు పెంచాలని కోరారు.మద్దతుధరలపై కేంద్రం చేపట్టే విధానం వల్ల వరి ధరల్లో పెరుగుదల పెద్దగా ఉండకపోవచ్చని, పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల ధరలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ రాబోయే సీజన్ లో ఏ పంటలు సాగుచేస్తే ధరలు బాగుంటాయో అనేదానిపై రైతుల్లో ఇప్పటినుంచ అవగాహన పెంచాలన్నారు. గత రెండేళ్లలో వర్షపాతం లోటు తీవ్రంగా ఉన్నా జలసంరక్షణ చర్యలు సతాలీతాలను ఇచ్చాయన్నారు. ఇన్‌వుట్ సబ్సిడి,పంటల బీమా 95% పంపిణీ పూర్తయ్యిందని తెలిపారు. సూక్ష్మపోషకాలు ఉచితంగా అందించడం వల్ల భూసారం పెరిగిందని, రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలని,ప్రక తి సేద్యాన్ని మరింత ప్రోత్సహించాలని కోరారు.

పెండింగ్ ఇళ్ల నిర్మాణం వెంటనే పూర్తిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎన్టీఆర్ రూరల్ హవుసింగ్ 2016–17లో 56 శాతం మ్రామే పూర్తిచేశారని, 2017–18,2018–19 ఇళ్ల పనులు వెంటనే ప్రారంభం అయ్యేలా శ్రద్ధ వహించాలని కోరారు. ఎన్టీఆర్ గ్రామీణ్ లక్ష్యాలను చేరుకోవాలన్నారు.హుద్ హుద్ తుపాన్ బాధిత కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం ఇంకా పూర్తిచేయక పోవడంపై తీవ్ర అసంత ప్తి వ్యక్తం చేశారు.


ప్రతి పంచాయితీకి హెల్త్ బులెటిన్ విడుదల చేయాలి

ప్రతినెలా ప్రతి పంచాయితీకి హెల్త్ బులెటిన్ విడుదల చేయాలన్నారు. పోషకాహార లోపంపై గ్రామాలవారీగా ప్రజలను చైతన్యపరచాలని కోరారు. రాష్ట్రంలో ఊబకాయం,పౌష్టికాహార లోపం పెరగడంపట్ల ఆందోళన వ్యక్తంచేశారు. వీటిపై అధికార యంత్రాంగం ద ష్టిపెట్టి ఆయా సమస్యలను అధిగమించాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించి ప్రజలనుంచి అందిన వినతులన్నీ సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా గాలి స్వచ్ఛత (ఎయిర్ క్వాలిటి)పై అందరూ దష్టి పెట్టాలన్నారు. కాలుష్యాన్ని నియంత్రించాలన్నారు. ఇస్రో, కాలుష్య నియంత్రణ మండలి సమన్వయంగా పనిచేయాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో గ్రామీణాభివ ద్ధి,పశుగణాభివ ద్ధి శాఖల ముఖ్య కార్యదర్శులు జవహర్ రెడ్డి,గోపాలకష్ణ ద్వివేది, కమిషనర్ రామాంజనేయులు, జలవనరుల శాఖ చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, రియల్ టైం గవర్నెన్స్ సీఈవో అహ్మద్ బాబు, మత్స్య,ఆర్థిక శాఖల అధికారులు రాంశంకర్ నాయక్, సునీత, ఇస్రో రాజశేఖర్, వివిధ జిల్లాల కలెక్టర్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలి

సీఎం చంద్రబాబునాయుడు



అమరావతి, సూర్యబ్యూరో : ప్రాధాన్య ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకంలో భాగంగా పైవు లైన్, పంవుల బిగింవు పనులు వేగంగా పూర్తి చేస్తున్నామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. వులకుర్తి ఎత్తిపోతల పథకం, మారాల, చెర్లోపల్లి రిజర్వాయర్లను ఈనెలలోనే పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. కొండవీటి ప్రాజెక్టును ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలన్నారు. జూన్ 7 వరకు 116 రోజుల పాటు ఉద్యమంలా జల సంరక్షణ, నీటి నిర్వ హణ పనులు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు.

పార్లమెంట్ నియోజకవర్గాలపై చంద్రబాబు కసరత్తు

పార్లమెంటు నియోజకవర్గాలపై టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కసరత్తు ప్రారంభించారు. ఈమేరకు సోమవారం నుంచి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా టీడీపీ నేతలతో సమీక్షలు ప్రారంభించారు. అలాగే ఇన్‌చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల సమన్వయ కమిటీ సభ్యులతో చంద్రబాబు భేటీ అయ్యారు. సోమవారం సా. 6 గంటలకు కర్నూలు, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొనాల్సిందిగా మొత్తం 32 మంది నేతలకు ఆహ్వానం అందింది. సాధారణ ఎన్నికలు మరో ఏడాదిలో జరిగే అవకాశ ముండడంతో పార్టీ పటిష్టతపై చంద్రబాబు దృష్టి సారించారు. దీనిలో భాగంగా పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పార్టీపై సమీక్షలు జరపనున్నారు.


కోటప్పకొండ అభివృద్ధికి కృషిచేస్తా



వెలగవూడి, సూర్య బ్యూరో : కోటప్పకొండ అభివృద్ధి పనులను ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివ ప్రసాద రావు పరిశీలించారు. సీఎం పర్యటన, మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాట్లను స్పీకర్ పరిశీలించారు. కోటప్పకొండ అభివృద్ధికి నిధుల కొరత లేదని వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశిం చారు. కోటప్పకొండ జూపార్కులో నూతన జంతువులు, పక్షులను తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తు న్నారు. కొండపై నీటి కొరత లేకుండా కోండపై పడిన నీటిని. వడిసి పట్టుకునే విధంగా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని ఆదేశించారు. తిరుపతి, గన్నవరం విమానాశ్రయాలకు వెళ్లే మార్గాలలో ఉన్న విధంగా గ్రీనరి, వుష్పాలను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. అటవీ సహజ లక్షణాలు కోల్పోకుండా అభివృద్ధి చేయాలని స్పీకర్ ఆదేశించారు.

బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట

సంస్థ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య



విజయవాడ, సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేసిన బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వార బ్రాహ్మణ సంక్షేమంకు విశేషంగా కృషి చేస్తున్నట్లు సంస్థ చైర్మన్ వేమూరి ఆనంద సూర్య తెలిపారు. చంద్రబాబు కు ఈ సామాజిక వర్గం రుణపడి ఉండాలి అన్నారు. సోమవారం విజయవాడ గొల్లపూడి లోని కార్పొ రేషన్ కార్యాలయంలో ఆయన 13 జిల్లాల కార్పొరేషన్ డీఎల్‌ఓలతో సమీక్ష నిర్వహిం చారు. డీ ఎల్‌ఓలు చిత్తశుద్ధితో మరింత పట్టు దలతో పనిచేయాలి అన్నారు. కొందరు నాయకులు ముసుగులో ప్రభు త్వంను కార్పోరేషన్‌ను విమర్శిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని తిప్పి కొట్టాలని సూచించారు.రూ 210 కోట్లతో దాదావు60 వేల మందికి పైగా లబ్ది చేకూర్చామన్నారు.వుట్టింది మొదలు చనిపోయే వరకు ఈ కార్పొరేషన్ ద్వారా లబ్ది చేకూరుస్తున్నట్లు తెలిపారు.సర్వజన హితం కోరే బ్రాహ్మలు కు విశ్వాసం కూడా ఎక్కువ అని మనకి కార్పొరేషన్ ఇచ్చిన టీడీపీ ప్రభుత్వానికి రుణపడి పనిచేద్దామన్నారు. ఇంత పెద్ద ఎత్తున లబ్ది పారదర్శకంగా, పూర్తిగా ఆన్‌లైన్‌లో అమలు చేస్తున్న ఏకైక కార్పొరేషన్ మనదే అన్నారు.చాణక్య, అహల్య, కశ్యప, గాయత్రి, భారతి, గరుడ తదితర పథకాలు గురించి వివరించారు. త్వరలోనే మండల స్థాయిలో ఎంఎల్‌ఓలను కూడా నియమించి పటిష్టమైన బ్రాహ్మణ సైన్యాన్ని తయారు చేస్తామని తెలిపారు. కార్పొరేషన్ జనరల్ మేనేజర్ కె వెంకటశాస్త్రి కార్పొరేషన్ టోల్ ఫ్రీ, ఎస్ఎంఎస్‌ల గురించి తెలిపారు. ఉ తూర్పుగోదావరిజిల్లా నుంచి డీ హెచ్ వి సాంబశివరావు, పశ్చిమ గోదావరి నుంచి సూరంపూడి కామేష్, పలు జిల్లాల నుంచి ఫణి, జనార్దన్, మహేష్ తదితరులు జిల్లాల వివరాలు అందచేశారు. సంస్థ పీ ఆర్ ఓ ఈమని సూర్యనారాయణలు పాల్గొన్నారు

మహిళా కాంగ్రెస్‌కు కొత్త అధ్యక్షురాలు ఎవరో?


విజయవాడ, సూర్య బ్యూరో : కాంగ్రెస్ పార్టీలో ఎఐసీసీ అధ్యక్షునిగా రాహుల్ గాంధీ పగ్గాలు చేపట్టాక పాత పంథాకు స్వస్తి చెప్పి తన పంథాలో పార్టీలో నూతనంగా కీలక మార్పులకు నాంది పలికారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిని మార్చి, అస్సాం యువ ఎంపీ సుస్మితాదేవిని ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమించారు. అంతకు ముందు ఢిల్లీకి చెందిన శోభా ఓజా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వున్నారు. సోషల్ యాక్టివిస్టులు, ప్రొఫెషనల్ కాంగ్రెస్‌లో చురుగ్గా వుండేవారికి రానున్న రోజుల్లో కీలక పదవులు దక్కే అవకాశం వుందని సీనియర్ నాయకుల అనుకుంటున్నారు. సీనియర్లను పార్టీ ఎప్పటికీ వదులు కోదని వారికి ఎఐసిసిలో కీలక బాధ్యతలు అప్పగిస్తారని నాయకులు భావిస్తు న్నారు. ఇదే క్రమంలో దేశవ్యాప్తంగా ప్రస్తుతం కొనసాగుతున్న పిసిసిలు కొత్త నియామకాలు చేపట్టేంత వరకు వుంటాయని ఎఐసిసి ఇటీవల ప్రకటించింది. ఇదిలా వుండగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్‌లో కూడా మార్పులు వుంటాయని సాగుతున్న ప్రచారంలో పలువురు ఆశావహులు మహిళా అధ్యక్ష పదవిని దక్కించు నేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుత అధ్యక్షురాలు ఎఐసిసిలో కీలక పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు అనుకుంటున్నారు. కావు సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు యువతులు, ఇతర సామాజిక వర్గాలకుచెందిన మరో ఇద్దరు యువతులు మహిళా కాంగ్రెస్ పదవి కోసం తమవంతు ప్రయత్నాలను ఇప్పటికే ప్రారంభించారని తెలుస్తోంది. రాజమండ్రికి చెందిన ఆకుల భాగ్యలక్ష్మీ, చిలకలూరిపేటకు చెందిన మిరియాల రత్నకుమారి, తూర్పు గోదావరి జిల్లా కాపవరం సర్పంచ్ అమర్‌జహబేగం, విశాఖపట్నానికి చెందిన రమణీకుమారి, బద్వేలుకు చెందిన కమలమ్మ రేస్‌లో వున్నారనుకుంటున్నారు. వీరందరు యువనేతలు కావడమేగాక ఆయా ప్రాంతాల్లో ప్రజలతో కలసి ప్రజా సమస్యలపై పోరాడినవారు కావడమేనను కుంటున్నారు. సోషల్ మీడియా యాక్టివిస్టుగా వున్న భాగ్యలక్ష్మీకి పలువురు కాంగ్రెస్ పెద్దల మద్దతు వుంది. ఐటి వింగ్‌లో కూడా భాగ్యలక్ష్మీ దిట్ట అన్నది పార్టీవర్గాలలో వినికిడి. భాగ్యలక్ష్మీ తండ్రి సినీ నటుడు రజనీకాంత్ వద్ద మేనేజర్‌గా పనిచేశారు. ఆమె విద్యాధికురాలేకాక సామాజిక స్పృహ కలిగిన యువనేతగా పేరుంది. భాగ్యలక్ష్మీకి కెవిపి, పళ్ళంరాజు ఆశీస్సులు వుండగా, మిరియాల రత్నకుమారి ఎంపి చిరంజీవి అనుచరు రాలిగా పార్టీలో పట్టుంది. రమణీకుమారికి ఎంపి సుబ్బరామిరెడ్డి, ద్రోణంరాజు శ్రీనివాస్‌ల సపోర్ట్‌వుంది. ఇక కాపవరం సర్పంచ్ అమర్‌జహబేగం భీమవరం సమీపంలో జరిగిన ఆక్వా ఫ్యాక్టరీ ఆందోళనలో కీలకపాత్ర వహిం చారు. తనకు మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆమె ఇటీవల ఢిల్లీలో రాహుల్‌గాంధీని కలిసిన సందర్భంలో అడిగినట్లు సమాచారం.

బేగం మామ రఫీవుల్లాబేగ్ పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. బేగంకు మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇస్తే తాను డిసిసి అధ్యక్ష పదవిని వదులుకుంటానని ఇప్పటికే పార్టీ పెద్దలకు తెలిపారు కూడా.



కమలమ్మ ఆల్ ఇండియా ఎస్సీ కమీషన్ సభ్యులుగా పనిచేశారు. మహిళా సమస్యలపై కమలమ్మ చేసిన పోరాటాలను ఆమెకు కలసి వచ్చే అంశంగా నాయకులు పేర్కొంటున్నారు. ఏదేమైనా అతి త్వరలో మహిళా కాంగ్రెస్‌కు కొత్త అధ్యక్షురాలి నియామకం తప్పదని పార్టీవర్గాలలో గుసగుసలు వినపడుతున్నాయి. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రావడానికి ఈ నియామకం ఎంతవరకు ఉపయోగపడుతుందో ప్రిన్స్ రాహుల్‌గాంధీ నిర్ణయం ఏమిటో వేచి చూద్దాం.


బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేక కేటాయింపుల్లేవు



వెలగవూడి, సూర్య బ్యూరో : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రత్యేకంగా కేటాయింవులు జరపలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అయినప్పటికీ మన సామర్థ్యం ద్వారా శాఖాపర కేటాయింవుల్లో ఎక్కువ సాధించు కోవాలని అధికారులకు దిశానిర్ధేశం చేశారు. నీరు – ప్రగతి, వ్యవసాయంపై ఆయన జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో సోమవారం టెలీ కాన్ఫ రెన్స్ నిర్వహించారు. బడ్జెట్ ద్వారా ఏ శాఖకు ఎన్ని నిధులు వచ్చే అవకాశం ఉందో అంచనాలు రూపొందించి గరిష్టంగా కేంద్రం నుంచి ఎంత తెచ్చు కోవచ్చో అనే దానిపై శాఖాపరంగా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశిం చారు. బడ్జెట్‌లో క్షీరవిప్లవం, నీలి విప్లవానికి రూ.10వేల కోట్లు కేటాయించినందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నరేగాకు రూ.55వేల కోట్లు బడ్జెట్ పెట్టినందున సప్లిమెంట్‌గా మరో రూ.10వేల కోట్లు కలిపి 65వేల కోట్ల బడ్జెట్ అందుబాటులో ఉంటుందని.. అందులో రూ.7 వేల కోట్లు మన రాష్ట్రం వినియోగించుకోగలగాలని ముఖ్యమంత్రి సూచించారు. నరేగా పనిదినాల సంఖ్య 23కోట్లకు చేరాలని, ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలని, మెటీరియల్ కాంపొనెంట్ 40శాతం మించకుండా చూడాలని స్పష్టం చేశారు. లేబర్ కాంపోనెంట్ పెంచుకోవాలని, మత్స్యశాఖను కూడా నరేగాకు అనుసంధానం చేసినందున దాన్ని మన రాష్ట్రం సద్వినియోగం చేసుకోవాలని ఆదేశించారు. పంటకుంటల తో పాటు చేపల కుంటలకు నరేగా వినియోగించుకుని రైతుల ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికా రులకు సూచించారు. రాబోయే ఖరీఫ్ లో ఏ పంటలు సాగు చేయాలో ఇప్పట్నుంచే దృష్టిపెట్టాలని తెలిపారు. మేలు రకాలు సాగు చేయాలని, ఉత్పాదకత పెరగా లని చెప్పారు. సాగు వ్యయం తగ్గేలా చూడాలని, అన్ని జిల్లాలు పశు గ్రాసం సాగుపై దృష్టి పెట్టాలని కోరారు. వేసవిలో పశుగ్రాసం కొరత లేకుండా చూసుకోవాలన్నారు.


అటవీ నర్సరీలు.. వన మిత్రలగా అభివృద్ధి

- **అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు**
- **పొల్యూషన్ కారక పరిశ్రమలపై కఠిన చర్యలు**
- **అడువుల్లో జంతువుల లెక్కింపు ప్రక్రియ పూర్తి**
- **అదుపులోకి వచ్చిన ఎర్రచందనం స్మగ్లింగ్**
- **మీడియాతో రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు**



అమరావతి, మేజర్‌న్యూస్ : అటవీ, పర్యావరణ పరిరక్షకు సమగ్ర చర్యలు తీసుకుంటు న్నట్లు అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవ రావు తెలిపారు. సోమవారం వెలగపూడి లోని తన కార్యా లయంలో తనను కలిసిన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అటవీ నర్సరీలను వన మిత్ర పేరుతో అభివృద్ధి చేయ నున్నట్లు తెలిపారు. ఇప్పటికే 20 నర్సరీలను గుర్తించడం జరిగిందని వీటిని సుమారు రూ. 3 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. పొల్యూ షన్ కారక పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవల్సిందిగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని స్టోన్‌క్రషింగ్ యూనిట్లు పొల్యూ షన్ కంట్రోల్ బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. నిబంధనలు పాటించని వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఆసుపత్రి వ్యర్థాలను బయట పారబోసే ఆసుపత్రుల మీద చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రులు వ్యర్థా లను బయో మెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో భస్మీకరణ చేయాల్సిందేనని స్పష్టం చేశారు. దీని మీద అధికా రులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అన్ని ప్రధాన పట్టణాల్లో గాలి నాణ్యతా పర్యవేక్షక స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అడవుల్లో శాఖాహార జంతులు, మాంసాహార జంతువులు లెక్కించే ప్రక్రియ పూర్తయిందన్నారు. వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. వీటి గణనకు సాంకేతికను వినియోగించినట్లు తెలిపారు. రాష్ట్ర అడవుల్లో పులుల సంతతి బాగా పెరిగిందన్నారు. అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా పట్టిష్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అటవీ భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుం ఖటామని హెచ్చరించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ చాలా వరకు అదుపు లోకి వచ్చిందని, స్మగ్లర్ల ఆస్తులను జప్తు చేయడంతో పాటు పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.


సోము వీర్రాజు వైసీపీ నేతలా మాట్లాడుతున్నారు



అమరావతి, సూర్య బ్యూరో : తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేసిన బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజుపై టీడీపీ నేతలు మండిపడ్డారు. గుంటూ రులోని టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో గుంటూ రు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మీడియాతో విడి విడిగా మాట్లాడారు. సోము వీర్రాజు బిజెపి కంటే వైసీపీ నేతగానే ఎక్కువ పని చేస్తున్నారని ఆంజనేయులు ధ్వజమెత్తారు. ఆయన మిత్రధర్మాన్ని మరిచి ఇష్టా రీతిన మాట్లాడుతున్నారని, పద్ధతి మార్చుకోకపోతే సహించేది లేదని హెచ్చ రించారు. స్వతంత్ర అభ్యర్థి కంటే తక్కువ ఓట్లు వచ్చిన వీర్రాజును తాము ఎమ్మెల్సీని చేశామన్నారు. వైకాపా నేతల తరహాలో మాట్లాడే బదులు ఆ పార్టీలో చేరి పోవాలని సూచిం చారు. కేసుల మాఫీ కోసం, జగన్ పార్టీ పూర్తిగా కేంద్రం ముందు మోకరి ల్లిందని, బడ్జెట్ బాగుందంటూ కేంద్రాన్ని ప్రశంసించడమే అందుకు నిదర్శనమని అన్నారు. వైసీపీకి రాష్ట్ర ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యమని డొక్కా మాణిక్యవరప్రసాద్ ధ్వజ మెత్తారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రాలేదన్న అక్కసును సోము వీర్రాజు టీడీపీపై చూపిస్తున్నారని ఆరోపించారు.

తిరుమలలో సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలి

టిటిడి ఈవో అనిల్‌కుమార్ సింఘాల్




తిరుమల, మేజర్‌న్యూస్ : తిరుమలలో ప్రస్తుతం జరుగుతున్న మొదటి దశ సిసి కెమెరాల ఏర్పాటు పనులను ఈ నెలాఖరు లోవు పూర్తి చేయాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు. తిరుపతి లోని టిటిడి పరిపాలనా భవనంలో గల సమావేశ మందిరంలో సోమవారం సీని యర్ అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఎఫ్ఎంఎస్ కాల్‌సెంటర్‌కు భక్తుల నుండి వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. టిటిడిలో ఇప్పటికే పలు విభాగాల్లో ఈ– ఆఫీస్ విధానం అమలవు తోందని, ఆడిట్ విభాగంలోనూ త్వరితగతిన అమలు చేయాలని ఆదేశించారు. టిటిడిలోని అన్ని విభాగాల్లో లైసెన్స్‌డ్ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించాలని ఇడిపి అధికారులకు ఈవో సూచించారు. తిరుచా నూరులోని పద్మావతి అమ్మవారి ఆలయం వద్దగల శుక్రవారవుతోటలో కార్యాలయ భవనాన్ని మే నెలలోవు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో టిటిడి జెఈవో కె.ఎస్. శ్రీనివాసరాజు, ఎఫ్ఏ,సిఏవో ఓ. బాలాజి, చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో ఆశించిన కేటాయింపులు జరుగలేదు

- **ఫలితాలు సాధించేవరకు పోరాడతాం**
- **మంత్రి కాలవ శ్రీనివాసులు**

వెలగవూడి, సూర్య బ్యూరో : కేంద్ర తాజా బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఆశించిన కేటాయింవులు జరుగలేదని సమాచార, పౌరసంబంధాలు, గ్రామీణ గ హ నిర్మాణ శాఖల మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. సచివాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌లో రాష్ట్ర రెవెన్యూ లోటు, నూతన రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్ అంశాల ప్రస్తావన లేకపోవడంతో రాష్ట్రంలోనే కాకుండా ప్రపంచంలోని తెలుగువారందరూ అసహనానికి గురయ్యారని, కొందరు ఆగ్రహావేశాలు కూడా వ్యక్తం చేశారని చెప్పారు. బాధ్యతా యుతమైన ప్రభుత్వ నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అసంత ప్తిని వ్యక్తం చేశారని, కేంద్రపై వత్తిడి తెస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే పరమావధిగా భవిష్యత్ కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. బిజేపీ మిత్రపక్షమైనా తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, కేంద్రంపై వత్తిడి తెస్తున్నామని, రాష్ట్రాభివృద్ధి కోసం పోరాడతామని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల వేదికగా తమ పార్టీ అవతరించిందని, ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నప్పటికీ తమ ఆలోచనలు, నిరసనలు తెలియజేస్తామన్నారు. రాజీలేని పోరాటం చేస్తామన్నారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగినవ్పుడు అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో అడగవలసి ఉందని చెప్పారు. బడ్జెట్‌లోని అన్ని అంశాలను అధ్యయనం చేస్తున్నామని, టీడీపీ ఎంపీలు కేంద్రాన్ని నిలదీస్తున్నారన్నారు. ఫలితాలు సాధించేవరకు పోరాడతామని చెప్పారు. విభజన హామీలు నెరవేర్చే విషయంలో అన్ని పార్టీలు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎక్కడైతే విభజన జరిగిందో అక్కడే న్యాయం జరగాలన్నారు. పార్లమెంటుని వేదిక చేసుకొని తమ పార్టీ ఎంపీలు తమ వాదన వినిపిస్తున్నారని చెప్పారు. విభజన చట్టంలో చెప్పింది చేయమని అడుతున్నట్లు తెలిపారు. కొన్ని కార్యక్రమాలకు కేంద్రం సహాయం చేస్తుందని, ఆ విషయం తాము చెబుతూనే ఉన్నామన్నారు. కేంద్రం సహకరిస్తే రాష్ట్రాన్ని ఇంకా అభివ ద్ధి చెస్తామని మంత్రి కాలవ చెప్పారు.




రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయండి

అర్బన్ హాకర్స్ యూనియన్

విజయవాడ, సూర్య బ్యూరో : బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయం పై వామపక్ష పార్టీలు ఈ నెల 8న తలపెట్టిన రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని ఎ.ఐ.టి.యు.సి. అనుబంధ సంస్థ విజయవాడ అర్బన్ హాకర్స్ యూనియన్ అధ్యక్షులు పల్లా సూర్యారావు, ప్రధాన కార్యదర్శి కొట్టు రమణారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం యూనియన్ సర్వసభ్య సమావేశం వన్‌టౌన్ లోని లెనిన్ భవన్‌లో సూర్యారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు అసెంబ్లీ నియోజకవర్గాల పెంవుపై ఉన్న శ్రద్ధ, రాష్ట్ర ప్రయోజనాల పై లేదని దుయ్యబట్టారు. విభజన హామీల చట్టంలో వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని, ఎ.పి.కి రైల్వేజోన్ ఇస్తామని ప్రకటించిన బిజెపి ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్‌లో ఏఒక్క అంశాన్ని ప్రస్తావించకపోవడం దుర్మార్గమన్నారు. జాతీయహోదా కల్పించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా జరిగే ఈ బంద్‌లో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పాణిగ్రహణానికి నోచుకోని మన నేతలు





మోడీ భారత దేశానికి ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి బ్యాచిలర్ సీఎంలే కాదు రాజకీయ నేతల సంఖ్య బాగానే పెరుగుతూ వస్తోంది. మోడీ పెళ్లి చేసుకున్నా భార్యతో తానేప్పుడో విడిపోయాయని, ప్రస్తుతం తాను ఒక్కడినేనని, తనకు ఎలాంటి వారసత్వమూ లేదని ఆయన చాలా సార్లు బహిరంగ సమావేశాల్లో చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. మోడీకి వారసత్వం లేదని, ఆయన్ను గెలిపిస్తే కుటుంబం కోసం కాకుండా దేశం కోసం పాలన సాగిస్తారని గ్రహించిన ప్రజలు ప్రధానిగా గెలిపించుకున్నారు. ఆ తర్వాత ఇతర రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రులను ఎన్నుకోవడానికి ప్రజలంతా ఇదే ఫార్ములాను ఫాలో అవుతున్నారని ఈ విషయాన్ని గమనిస్తే మనకు స్పష్టంగా అర్థం అవుతుంది. దేశంలో పెళ్లికాని ముఖ్యమంత్రులు, పార్టీలు నేతలు, అధినేతలు పాలకులు చాలానే ఉన్నారు

త్రివేంద్రసింగ్ రావత్

56 ఏండ్ల త్రివేంద్రసింగ్ రావత్ బీజేపీ చీఫ్ అమిత్‌షాకు సన్నిహితుడు. రావత్ 1983–2002 మధ్యకాలంలో ఆరెస్సెస్‌లో కొనసాగారు. ఆ తర్వాత బీజేపీలో చేరి 2002లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2013 లో పార్టీ జాతీయ కార్యదర్శిగా నియమితులయ్యారు. 2014 లోక్‌సభ ఎన్నికల సమయంలో అమిత్‌షాతో కలిసి యూపీ వ్యవహారాల కో-ఇన్‌చార్జిగా పనిచేశారు. జార్ఖండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల బీజేపీ చీఫ్‌గానూ పనిచేసిన అనుభవం ఉన్నది. అంతేకాకుండా ఉత్తరాఖండ్‌లో సీ ఖండూరీ, రమేశ్ పోఖ్రియాల్ నిశాంక్ ప్రభుత్వాల్లో మంత్రిగా కొనసాగారు. పార్టీ పట్ల ఉన్న విధేయత, ఆరెస్సెస్ భావజాలం, పరిపాలన, సంస్థాగత నైపుణ్యాలు రావత్‌ను సీఎంగా ఏంపిక చేసేందుకు దోహదపడ్డాయి. ఈయన కూడా జనసేవ కోసం వివాహం చేసుకోకపోవటం విశేషం.

యోగి ఆదిత్యనాథ్

44 ఏళ్ల యోగి ఆదిత్యనాథ్ గోరఖ్‌పూర్ మఠాధిపతి. వివాహం, కుటుంబానికి దూరంగా ఉన్న యోగి.. సన్యాసం స్వీకరించారు. గోరఖ్‌పూర్ నుంచి 5 సార్లు ఎంపీగా ఎన్నికైన ఆయన దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి సిఎం ఆయన.

రాజకీయాల్లో ఉన్న వారికి కుటుంబం ఉంటే బోలెడన్ని పితలాటకాలు. అసలే పొలిటికల్ సన్ స్ట్రోక్స్ సీజన్. వారసులు, వారి వారసుల కోసం అధికారం ఉన్నప్పుడే నాలుగురాళ్లు వెనకేసుకోవాలి. అంతకంటే ముందు పార్టీ భవిష్యత్తు కోసం అడ్డదారులు తొక్కాలి. లేకపోతే పార్టీ నడవదు. కుటుంబం పెరగదు! అదే బ్రహ్మచారులయితే ఈ లంపటాలేవీ ఉండవు. ఎవరి కోసం అడ్డదారులు తొక్కాల్సిన అగత్యమూ ఉండదు. ఇప్పుడు భారత రాజకీయాల్లో బ్యాచిలర్ లీడర్లు ఎక్కువవుతున్నారు. అందుకే వారి పాలనలో అవినీతి కూడా అతి తక్కువగా ఉంది. ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రుల్లో కూడా బ్రహ్మచారులే ఎక్కువగా దర్శనమిస్తున్నారు. భారత రాజకీయాల్లో బ్రహ్మచారి నాయకులు పెరుగుతున్నారు. తొలి నుంచీ రాజకీయాల్లో ఉన్న బ్రహ్మచారులు, తమ రాజకీయ ప్రస్థానాన్ని బ్యాచిలర్గానే ముగిస్తున్నారు. ప్రధానంగా దేశంలో కీలక రాష్ట్రాలకు బ్యాచిలర్లే ముఖ్యమంత్రులుగా కొనసాగుతున్నారు. కేంద్రంలో కొందరు మంత్రులు కూడా ఇంకా బ్యాచిలర్లుగానే ఉన్నారు.

వీరి జాబితా రోజు రోజుకీ దేశంలో పెరిగిపోతోంది ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తరాఖండ్ సీఎంగా ప్రమాణం చేసిన త్రివేంద్ర సింగ్ రావత్ (56) కూడా బ్రహ్మచారే. ఇక హరియాణ, అసోం, ఒడిశా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు వరుసగా.. ఎంఎల్ ఖట్టర్ (62), సర్బానంద సోనోవాల్ (54), నవీన్ పట్నాయక్ (70), మమతా బెనర్జీ (62) లు కూడా అవివాహితులే. వీరిలో నవీన్ పట్నాయక్, మమతా బెనర్జీ మినహా మిగిలిన ముఖ్యమంత్రులు బీజేపీ వారు కావడం గమనార్హం. 2000 సంవత్సరం నుంచి ఒడిశా సీఎంగా నవీన్ కొనసాగుతున్నారు. ఇక మమత వరుసగా రెండో పర్యాయం బెంగాల్ సీఎం అయ్యారు. వీళ్లలో చాలామంది ఎన్నికల ప్రచారంలో పెళ్లి కాని విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. తాము అవివాహితులమని, తమకు కుటుంబం లేదని, తాము మీ వాళ్లమేనని.. కుటుంబ పాలనకు, అవినీతికి చోటు ఉండదని ప్రజలను ఆకట్టుకున్నారు. దేశ రాజకీయాల్లో అవివాహితులైన ప్రముఖుల జాబితా పెద్దదే. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ (46)కి ఇంకా పెళ్లి కాని విషయం తెలిసిందే. ఇక మాజీ ముఖ్యమంత్రులు మాయావతి (ఉత్తరప్రదేశ్–61), ఉమాభారతి (మధ్యప్రదేశ్–57), తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత కూడా అవివాహితులే. ఉమా భారతి ప్రస్తుతం కేంద్ర మంత్రి. యుపికి చెందిన మరో కేంద్రమంత్రి, ఫైర్‌బ్రాండ్ సాధ్వి నిరంజన్ జ్యోతి కూడా బ్యాచిలర్ జీవితం గడువుతున్న నాయకురాలే. ఇక మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి, దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత కూడా వివాహం చేసుకోలేదు. దేశ వ్యాప్తంగా చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీలు ఈ జాబితాలో ఉన్నారు. ఇతర పార్టీల కంటే బీజేపీలోనే బ్రహ్మచారుల సంఖ్య ఎక్కువ. కశ్మీర్, మహారాష్ట్ర, అరణాచల్‌ప్రదేశ్, తాజాగా అసోం రాష్ట్రాల్లో బిజెపి విజయంలో కీలకపాత్ర పోషించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్, ఏపి–తెలంగాణలో బిజెపి సంస్థాగత కార్యనిర్వ హక కార్య దర్శులు గా చేస్తున్న రవీంద్రరాజు, మంత్రి శ్రీనివాస్, శ్యాంప్రసాద్, మరో కీలక నేత భాగయ్య, పేరాల చంద్రశేఖర్ కూడా అవివాహి ఊతులే కావడం ప్రస్తావనార్హం.



ఉమాభారతి




సాధ్వి నిరంజన్ జ్యోతి

సర్బానంద సోనోవాల్

అసోం ముఖ్యమంత్రి సర్బానంద సోనోవాల్. ఈయనకు 52 సంవత్సరాలు. అయినా ఇంకా వివాహం చేసుకోలేదు. విద్యార్థి దశ రాజకీయాల నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన 52 ఏళ్ల సోనోవాల్ బ్రహ్మచారిగా ఉంటూ తన జీవితాన్ని పూర్తిగా ప్రజలకు అంకితం చేశారు. అసోం ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. అసోంలో బీజేపీ తొలిసారి మెజార్టీ సాధించి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ ప్రజల కోసం తప్ప,కుటుంబం కోసం ఆలోచించని వ్యక్తిగా సోనోవాల్ కు మంచి పేరుంది కూడా.





మనోహర్‌లాల్ ఖత్తర్

హర్యానాలో ఏర్పడిన తొలి బిజెపి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఖట్టర్ . ప్రధాని నరేంద్ర మోడీకి సన్నిహితుడైన ఖట్టర్ గతంలో ఆర్.ఎస్.ఎస్. ప్రచారక్ గా పనిచేశారు. కర్నాల్ స్థానం నుంచి గెలుపొందారు. 1980 నుంచి 1994 వరకు ఆర్ఎస్ఎస్‌లో పూర్తిస్థాయిలో పనిచేసిన ఖట్టర్, ఆ తర్వాత బీజేపీలో చేరారు. 60 ఏళ్ల వయసున్న సీఎం మనోహర్‌లాల్ ఖత్తర్ కూడా అవివాహితుడే. ఆరెస్సెస్‌లో సంఘటనా మంత్రిగా ఉన్న ఆయన సారథ్యంలోనే బిజెపి విజయం సాధించింది. ఆయన నీతి, నిజాయితీనే సీఎంను చేసింది


నవీన్ పట్నాయక్

ఒడిషా సీఎం నవీన్ పట్నాయక్ కూడా తన బ్యాచిలర్ జీవితాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఒడిషా నుంచి వరసగా ముఖ్యమంత్రిగా గెలుస్తూ వస్తోన్న నవీన్, ఇటీవల తన ఆస్తి మొత్తాన్ని ప్రభుత్వానికి రాసి ఇచ్చి తన దాతృత్వం చాటుకున్నారు. అవినీతికి దూరంగా ఉండే అతి తక్కువ సీఎంలలో ఒకరిగా గుర్తింపు పొందారు.



మమతాబెనర్జీ

పశ్చిమ బెంగాల్ బెబ్బులి మమతాబెనర్జీ కూడా బ్రహ్మచారిణి. కేంద్ర మంత్రిగా పనిచేసి, తిరిగి రాష్ట్రానికి వచ్చి, దశాబ్దాలపాటు బెంగాల్లో పాతుకు పోయిన వామపక్షాలపై చావుదెబ్బ కొట్టిన ఈ తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి.. చాలా సాదాసీదాగా జీవనం గడువుతున్నారు. ఇప్పటికీ కాళ్లకు రబ్బరు చెప్పులు, ఖద్దరు ముతక చీరలు మాత్రమే ధరిస్తున్నారు. ఆర్భాటాలకు దూరంగా, అత్యంత సాధారణ జీవనం గడుపుతూ ఇతరులకు ఆదర్శంగా ఉన్న దీదీ ఇంతవరకూ పెళ్లిచేసుకోలేదు.





రాహుల్‌గాంధీ



రాంమాధవ్



మాయావతి

cinema@suryaa.com

సూర్య సినిమా

ప్రేమికుడు.. సైనికుడు ఒక్కటే



ప్రేమికుల దినోత్సవం అందరికీ ప్రత్యేకమే. అందుకే వాలెంటైన్స్ డే కానుకలు అంత ప్రత్యేకం. స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ సైతం తన అభిమానుల కోసం ప్రేమికుల దినోత్సవ కానుక ఇవ్వనున్నాడు. అల్లు అర్జున్ నటిస్తున్న నా పేరు సూర్య చిత్రంలోని రెండో పాట లవర్ ఆల్సో... ఫైటర్ ఆల్సో అనే పాటను ప్రేమికుల దినోత్సవ కానుకగా... ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నారు. ఈ మధ్యే రిలీజ్ చేసిన సైనిక పాటతో తనలోని దేశభక్తిని చాటుకున్న అల్లు అర్జున్... ఇప్పుడు లవర్ ఆల్సో అంటూ ప్రేమను పంచబోతున్నారు. ఈ పాటకు ప్రముఖ గేయ రచయిత రామజోగయ్య శాస్త్రి సాహిత్య మందించారు. విశాల్ శేఖర్ సంగీతమందించారు. శేఖర్ ఈ పాటను పాడారు. ఈ పాటను అల్లు అర్జున్, హీరోయిన్ అనూ ఇమ్మాన్యూయేల్‌పై అందమైన లొకేషన్స్‌లో చిత్రీకరించారు. మొదటి పాటగా రిలీజ్ చేసిన సైనిక పాట ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో.. రెండో పాటగా రిలీజ్ కానున్న లవర్ ఆల్సో.. ఫైటర్ ఆల్సో అనే పాట కూడా అంతే ఆదరణ పొందుతుంది. ప్రముఖ రచయిత వక్కంతం వంశీ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమౌతున్నారు. కె. నాగబాబు సమర్పణలో, రామలక్ష్మీ సినీ క్రియేషన్స్ బ్యానర్లో శిరీష శ్రీధర్ నిర్మాతగా, బన్నీ వాసు సహ నిర్మాతగా ఈ చిత్రం నిర్మిస్తున్నారు.

ముస్తాబు అవుతున్న పవన్-నితిన్-త్రివిక్రమ్ చిత్రం

నితిన్, మేఘా ఆకాష్ జంటగా శ్రేష్ఠ్ మూవీస్, పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఒక్క పాట మినహా పూర్తయింది. మాటల మాంత్రికుడు, దర్శకుడు త్రివిక్రమ్ ఈ చిత్రానికి కథను అందిస్తుండగా,శ్రీమతి నిఖితారెడ్డి సమర్పణలో ప్రముఖ నిర్మాత ఎన్. సుధాకర్ రెడ్డి ఈ చిత్రాన్ని కృష్ణ చైతన్య దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. హైదరాబాద్, ఊటీ, అమెరికాలలో ఇప్పటివరకు షూటింగ్ జరుపుకుందీ ఈ చిత్రం.

ఈ సందర్భంగా చిత్ర నిర్మాత సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 12న చిత్రం ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేయనున్నామని తెలిపారు. అలాగే చిత్రం టీజర్‌ను ప్రేమికులరోజు అయిన ఈ నెల 14న, చిత్రాన్ని ఏప్రిల్ 5న



విడుదల చేయనున్నట్లు తెలిపారు. చిత్ర దర్శకుడు కృష్ణ చైతన్య మాట్లాడుతూ..' ప్రేమతో కూడిన కుటుంబ కథాచిత్రం ఇది. చాలా సరదాగా సాగుతుంది అని తెలిపారు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది.

డా.కె.వి.నరేష్, లిజి,రోహిణి హట్టంగడి, రావురమేష్, సంజయ్ స్వరూప్, ప్రభాస్ శ్రీను, నర్రా శ్రీను, మధునందన్, ప్రగతి, సత్య, పమ్మి సాయి, రాజశ్రీ నాయర్, ఆశు రెడ్డి, వెన్నెల రామారావు, కిరీటి, రణధీర్, నీలిమ భవాని, బేబి హాసిని, బేబి కృత్తిక, మాస్టర్ జోయ్, మాస్టర్ లిఖిత్, మాస్టర్ స్నేహిత్, మాస్టర్ స్కందన్ ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: థమన్. ఎస్.ఎస్. కెమెరా: ఎం.నటరాజ సుబ్రమణియన్, కూర్పు: ఎస్.ఆర్.శేఖర్, నృత్యాలు:శేఖర్. వి.జె. పోరాటాలు: స్టంట్ సిల్వ, రవివర్మ బీ.



మామలకు తగ్గ అల్లుడు

సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ హీరోగా లావణ్య త్రిపాఠి హీరోయిన్‌గా సెన్సేషనల్ డైరెక్టర్ వి.వి.వినాయక్ దర్శకత్వంలో సి.కె. ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై. లి. అధినేత సి.కళ్యాణ్ నిర్మించిన యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఫుల్‌లెంగ్త్ ఎంటర్‌టైనర్ 'ఇంటిలిజెంట్'. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఫిబ్రవరి 9న ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా రాజమండ్రిలో జరిగిన ప్రీ రిలీజ్ ఫంక్షన్‌లో...సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్ మాట్లాడుతూ – 'అత్తకి యముడు అమ్మాయికి మొగుడు' సినిమా వంద రోజుల ఫంక్షన్ తర్వాత ఆ రేంజ్‌లో గ్రాండ్‌గా జరుగుతున్న ఫంక్షన్ 'ఇంటిలిజెంట్'. ప్రేక్షకులు ఆశీర్వాదం మాకు ఉంటుందని భావిస్తున్నాం. వి.వి.వినాయక్‌గారు నాకు ఎంతో ఇష్టమైన డైరెక్టర్. ఆయన్ని చూడగానే హోమ్లీ డైరెక్టర్ అనే ఫీలింగ్ కలుగుతుంది. ఇంత మంచి సినిమా చేసే అవకాశాన్ని ఆయన నాకు ఇచ్చారు. ఆయన చాలా పెద్ద డైరెక్టర్. ఇంకా ఎన్నో హైట్స్ ఆయన చేరుకోవాలని కోరుకుంటున్నాను. ఒక ఆర్టిస్ట్‌కు కంఫర్ట్ జోన్‌ను క్రియేట్ చేసి..సినిమాను గ్రాండ్‌గా తెరకెక్కించడానికి వెనుకాడని సి.కళ్యాణ్‌గారికి థాంక్స్. నా స్నేహితుడు తమన్ ఎంతో మంచి మ్యూజిక్ ఇచ్చాడు. నాకు మెగాస్టార్, పవర్‌స్టార్, మెగాపవర్‌స్టార్, స్టైలిష్ స్టార్, వరుణ్ ఇలా అందరూ నాకు పంచభూతాలు. బావమరిది ఎప్పుడూ బావ మంచినే కోరుకుంటాడు. కాబట్టి.. వరుణ్ సినిమా కూడా డెఫనెట్‌గా హిట్ అవుతుంది. ఫిబ్రవరి 10న తొలిప్రేమ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఒకేరోజు ఇద్దరు మెగా హీరోలు బాక్సాఫీస్ వద్దకు వచ్చి హిట్ కొడితే ఆ కిక్కే వేరు' అన్నారు. సెన్సేషనల్ డైరెక్టర్ వి.వి.వినాయక్ మాట్లాడుతూ – 'మెగాఫ్యామిలీ అభిమానులకు థాంక్స్. సినిమా చాలా బాగా వచ్చింది. తప్పకుండా పెద్ద హిట్ అవుతుంది. చిరంజీవిగారు, పవన్‌కల్యాణ్‌గారు కలిస్తే ఎలా ఉంటుందో అలా తేజు స్టైల్ ఉంటుంది. తేజు కూడా వాళ్ళలా పెద్ద స్టార్ కావాలని కోరుకుంటున్నాను' అన్నారు.

సి.కె.ఎంటర్‌టైన్మెంట్స్ అధినేత సి.కల్యాణ్ మాట్లాడుతూ – 'త్రివిక్రమరావుగారి నిర్మాణంలో ఇళయరాజాసంగీతంలో సీతారామశాస్త్రి రచించిన చమకు చమకు సాంగ్ ఎంత పెద్ద హిట్టో మనకు తెలిసిందే. ఇప్పుడు ఇంటిలిజెంట్ సినిమాలో మేం రీమేక్ చేశాం. ఈ చమకు చమకు సాంగ్ ఫ్యాన్స్‌కు పండగే అవుతుంది. పాటలు చూస్తుంటే చిరంజీవిగారి సాంగ్స్ చూస్తున్నట్లుంటుంది. తేజు ఎంతో సిన్సియర్‌గా ఈ సినిమా కోసం పనిచేశాడు. మా యూనిట్‌కు ఇంత మంచి సినిమా ఇచ్చిన వినాయక్‌గారికి థాంక్స్. మా కాంబినేషన్‌లో ఫ్యూచర్‌లో ఇంకా రిపీటవుతుంది. ఎంటైర్ యూనిట్‌కు ఆల్ ది బెస్ట్' అన్నారు. పార్లమెంట్ సభ్యులు మురళీమోహన్ మాట్లాడుతూ – 'ప్రీ రిలీజ్ వేడుకనే కాదు, సక్సెస్ మీట్‌ను కూడా రాజమండ్రిలోనే జరుపుకోవాలని కోరుకుంటున్నాను. 35 ఏళ్ల క్రితం నేను, చిరంజీవిగారు కలిసి 'మన వూరి పాండవులు' సినిమాలో నటించాం. ఇప్పుడు సాయిధరమ్‌ను చూస్తుంటే చిరంజీవిగారే గుర్తుకు వస్తున్నారు. మామను మించిన అల్లుడు కావాలని కోరుకుంటున్నాను. ఎన్నో హిట్స్ మీద హిట్స్ తీస్తున్న వినాయక్‌గారికి అభినందనలు. చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయికి ఎదిగిన కల్యాణ్ మరో నాలుగేళ్లలో రామానాయుడుగారిని మించి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు. లావణ్య త్రిపాఠి మాట్లాడుతూ – 'సి.కె.ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌లో పనిచేయడం చాలా హ్యాపీగా ఉంది. కల్యాణ్‌గారు, వినాయక్‌గారు చాలా బాగా ట్రీట్‌చేశారు. సాయిధరమ్ తేజ్ సూపర్బ్‌గా యాక్ట్‌చేశాడు. సినిమాలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు థాంక్స్' అన్నారు.



మా మధ్య ప్రేమ తప్ప పోటీ లేదు

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి పతాకంపై నిర్మితమైన చిత్రం 'తొలిప్రేమ'. రాశి ఖన్నా హీరోయిన్‌గా. వెంకీ అట్లూరి దర్శకుడు. బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మాత. ఈ సినిమాను ఫిబ్రవరి 10న విడుదల చేస్తున్నారు. ఈ సందరేంగా భీమవరంలో ఎస్.ఆర్.కె.ఆర్.కాలేజ్‌లో ప్రీ రిలీజ్ ఫంక్షన్ జరిగింది. ఈ కార్యక్రమంలో దిల్‌రాజు, బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, ఎమ్మెల్యే రాధాకృష్ణ, హీరో వరుణ్ తేజ్, రాశీ ఖన్నా, దర్శకుడు వెంకీ అట్లూరి, హైపర్ ఆది, డిస్ట్రిబ్యూటర్ ఎల్.వి.ఆర్, తణుకు డి.ఎస్.పి. ఎస్.ఆర్.కె.ఆర్.కాలేజ్ ప్రిన్సిపాల్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

వరుణ్ తేజ్ మాట్లాడుతూ – 'మా సినిమాకు పనిచేసిన దర్శకుడు వెంకీకి తొలి చిత్రమే అయినా ఎంతో కన్విక్షన్‌తో చేశాడు. తను భవిష్యత్‌లో పెద్ద దర్శకుడవుతాడు. ఇక ఈ సినిమా అందరి కంటే ఎక్కువగా నమ్మింది నిర్మాత దిల్‌రాజుగారే. ఈ సినిమాకు ఓ సపోర్ట్‌గా నిలిచారు. సినిమాటోగ్రాఫర్ జార్జ్ విలియమ్స్ ప్రతి సీన్‌ను ఎంతో అందంగా చూపించారు. తొలి ప్రేమ అన్న టైటిల్ కథకు తగ్గ టైటిల్ అనిపించే పెట్టాం. బాబాయ్ టైటిల్‌ను పాడు చేస్తానని ఎవరూ అనుకోవద్దు. ఫిబ్రవరి 10న సినిమా విడుదలవుతుంది. మా ఫ్యామిలీ నుండి తేజు సినిమా ఫిబ్రవరి 9న, నా సినిమా ఫిబ్రవరి 10న విడుదలవుతుంది. మా మధ్య కాంపిటీషన్ ఏదీ లేదు. ఇద్దరం చిన్నప్పట్నుంచి కలిసే పెరిగాం. నా సినిమా ఎంత పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నానో, తేజు సినిమా కూడా అంతే సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను.

చిన్నది.. చిట్టిబాబుతో చిందులేస్తున్నది



తొలిచిత్రం 'ఆర్య'లో అ అంటే అమలాపురం మొదలుకొని తను తీసే అన్ని సినిమాల్లో ఐటెం సాంగ్స్ ఒక రేంజ్ లో తీస్తుంటాడు సుకుమార్. అందుకే అతన్ని 'ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్' అని కూడా అంటుంటారు. విషయమేమిటంటే.. ఫైట్స్, పాటలు సహా 'రంగస్థలం' టాకీ పార్ట్ పూర్తి చేసిన సుకుమార్ ఇప్పుడు ఈ చిత్రం కోసం రామ్ చరణ్–పూజ హెగ్డేలపై ఓ ఖతర్నాక్ ఐటెం సాంగ్ తీసేందుకు సన్నాహాలు చేస్తున్నాడు. డాన్సు చేయడంలో రామ్ చరణ్ కి గట్టి పోటీ ఇవ్వగల పూజ ఐటెం సాంగ్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ కాగలదని సమాచారం. ఐటెం సాంగ్ చిత్రీకరణతో 'రంగస్థలం' సినిమాకి గుమ్మడి కాయ కొట్టనున్నాను. మార్చ్ 29న ఈ చిత్రం విడుదల కానుంది!

అంచనాలను మించిన ఆదరణ



ఛలో సినిమా దానికి తగ్గ రేంజ్‌లో హిట్ అవుతుందని మేము అంచనా వేశాం. అయితే మా అంచనాలు మించి 'ఛలో' విజయం సాధిస్తుండడం మమ్మల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. మాకు ఇంత పెద్ద విజయం అందిస్తున్న ప్రేక్షక దేవుళ్ళకు కృతజ్ఞతలు' అంటోంది 'ఛలో' చిత్ర బృందం. వెంకీ కుడుములను దర్శకుడిగా పరిచయం చేస్తూ ఐరా క్రియేషన్స్ పతాకంపై ఉషా ముల్పూరి నిర్మించిన 'ఛలో' అనూహ్య విజయం సాధిస్తోంది. నాగశౌర్య కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలవనుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం థాంక్స్ మీట్ నిర్వహించింది. దర్శకత్వ శాఖలో ఎక్కువ అనుభవం లేకపోయినా తనను నమ్మి అవకాశం ఇచ్చిన నిర్మాతలకు, హీరో నాగశౌర్యకు వెంకీ కుడుముల కృతజ్ఞతలు తెలిపారు. 'చలో' సినిమాతో తనకు బ్లాక్ బస్టర్ ఇచ్చిన ఆడియన్స్‌కి ఎప్పటికీ రుణపడి ఉంటానని హీరో నాగశౌర్య, నిర్మాతలు ఉష, శంకర్ ప్రసాద్ అన్నారు. తమ చిత్రం సాధిస్తున్న విజయంలో సముచిత పాత్ర పోషించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

సేవా యజ్ఞం మనం సైతం..



ప్రముఖ నటుడు కాదంబరి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచేంద సంస్థ మనం సైతం దిగ్విజయంగా తన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోంది. సంస్థ కార్యక్రమాల గురించి తెలుసుకున్న ఎంతో మంది నిస్సహాయులు మనం సైతం చెంతకు చేరుతున్నారు. అలా వచ్చిన వారికి సహాయం చేస్తూ మనం సైతం సంస్థ తన సేవా దృక్పథాన్ని చాటుకుంటోంది. తాజాగా ఏడుగురు అభాగ్యులకు మనం సైతం ఆర్థిక సహాయం అందించింది. హైదరాబాద్ ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సహజనటి జయసుధ, హాస్య నటుడు డాక్టర్ బ్రహ్మానందం, దర్శకులు హరీష్ శంకర్, కథానాయకుడు సుధీర్ బాబు, కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్ర పరిశ్రమలో వివిధ విభాగాల్లో పనిచేస్తూ అనారోగ్యం పాలై అండ కోసం ఎదురుచూస్తున్న ఏడుగురికి చెక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మనం సైతం సభ్యులు బందరు బాబీ, సురేష్, వేణు, గాయని విజయలక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

మంచి తరుణం మించి పోనీకు



లవర్ బాయ్ తరుణ్ హీరోగా నటించిన తాజా చిత్రం "ఇది నా లవ్ స్టోరీ". తమిళ క్రేజీ హీరోయిన్ ఓవియా తొలిసారి టాలీవుడ్‌లో కథానాయికగా ఈ చిత్రంతో పరిచయమవుతోంది. రమేష్–గోపి దర్శకులు. అభిరామ్ సమర్పణలో రామ్ ఎంటర్ టైనర్స్ పతాకంపై ఎస్.వి.ప్రకాష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 14న విడుదల. ఇటీవలే సెన్సార్ పూర్తి చేసుకొన్న ఈ చిత్రానికి యు/ఎ సర్టిఫికెట్ లభించింది. తరుణ్ మాట్లాడుతూ.. ఓ మంచి ఫీల్ గుడ్ ఫిలింను ఇది నా లవ్ స్టోరీ రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నాము' అన్నారు. దర్శక ద్వయం రమేష్–గోపి మాట్లాడుతూ. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా తెరకెక్కించాము' అన్నారు.నిర్మాత ఎస్.వి.ప్రకాష్ మాట్లాడుతూ.. 2018 ది బెస్ట్ మూవీస్‌లో 'ఇది నా లవ్ స్టోరీ' ఒకటిగా నిలుస్తుంది. ఫిబ్రవరి 14న గ్రాండ్ రిలీజ్‌కు సన్నాహాలు చెస్తున్నామన్నారు.

ఆదిత్య ఓం హీరోగా ఒకే ఒక్క పాత్రతో



తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా సినిమా మొత్తం ఒకే ఒక్క పాత్రతో వినూత్న కథాంశంతో లాహిరి లాహిరి లాహిరిలో ఫేమ్ ఆదిత్య ఓం హీరోగా ఎమినెంట్ ఫైవ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే నూతన నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.ప్రొడక్షన్ సమర్పణలో ఎన్నో చిత్రాలకు సహ దర్శకునిగా రచయితగా పనిచేసిన రాఘవ. తిరువాయిపాటి దర్శకత్వంలో తమ మొదటి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నెలాఖరు నుండి షూటింగ్ జరుపుకోబోయే ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే: రాకేష్ గోవర్ధన్ గిరి సినిమాటోగ్రఫి: మధుసూదన్ కోట.



ఏ నటీ నాకు పోటీ కాదంటున్న మహానటి

తమిళంలో సూపర్ హిట్ అయిన 'సామి' చిత్రానికి సీక్వెల్ గా రూపొందుతున్న'సామి–2'లో సీనియర్ నటి త్రిష, కీర్తి సురేష్ హీరోయిన్స్. అయితే షూటింగ్ స్టార్ట్ అయ్యాక.. కీర్తి సురేష్ క్యారక్టర్ కంటే తన క్యారక్టర్ తక్కువ ఉండడం వల్ల.. ఆ సినిమాని కేన్సిల్ చేసుకుంది త్రిష. అయితే ఈ విషయంలో తనకెలాంటి సంబంధం లేదంటోంది కీర్తి. త్రిషతోనే కాదు ఎవరితోనూ తనకు విబేధాలు లేవని కీర్తి తేల్చి చెప్పింది. తెలుగులో కీర్తి సురేష్ నటిస్తున్న మహానటి చిత్రం త్వరలో విడుదల కానుంది.





రెండున్నర దశాబ్దాల తర్వాత అమెరికా మళ్లీ అణుపరీక్ష

ఏర్పాట్లలో పెంటగాన్ బిజీ!

న్యూయార్క్: అగ్రరాజ్యం అమెరికా మళ్లీ 'అణు'పాట పాడుతోంది. ఒకప్పుడు తన ఆయుధ సంపత్తిని ప్రదర్శించి శత్రు దేశాలను భయపెట్టాలని చూసిన అమెరికా.. సుమారు 26 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత మళ్లీ అణు పరీక్షలకు సిద్ధమవుతోంది. ఉత్తరకొరియాతో ఉద్రిక్తతలు, చైనా కవ్వింపు చర్యలు నేపథ్యంలో ఈ అణుపరీక్షలకు అమెరికా తెరదీసింది. దీనికి సంబంధించిన ఏర్పాట్లను పెంటగాన్ చడీచప్పుడూ లేకుండా పూర్తి చేస్తోంది. ఆరునెలల్లో అణుపరీక్షలు నిర్వహించే విధంగా పెంటగాన్ పర్యవేక్షణలోని నెవాడా నేషనల్ సెక్యూరిటీ టెస్ట్ సైట్ ను సిద్ధం చేయాలన్న ట్రంప్ ఆదేశాలతో పనులు వేగం పుంజుకున్నాయి. ఇందుకోసం లాస్ వేగాస్ కు 90 మైళ్ల దూరంలోని పరీక్షాకేంద్రం సిద్ధమవుతోంది. దీనికి తోడు బడ్జెట్ కేటాయింపుల్లో అణుపరీక్షల కోసం 1,20,000 కోట్ల డాలర్లను ట్రంప్ ప్రభుత్వం కేటాయించింది. అయితే ఈ అణుపరీక్ష చాలా చిన్నదని ట్రంప్ సర్కార్ కొట్టిపడేస్తుండగా, ఇరాన్, చైనా, రష్యా, ఉత్తరకొరియాలకు తమ అణుపాటవం తెలియజేయాలన్న రాజకీయ లక్ష్యంతో చేస్తున్న పరీక్ష కావడంతో దీనికి సంబంధించిన పూర్తి వివరాలను పెంటగాన్ బయటపెట్టే అవకాశం లేదని టైమ్స్ పత్రిక కథనం ప్రచురించింది.

ఏడేళ్ల చిన్నారి ఉత్తరానికి ట్రంప్ సమాధానం

- పిల్లల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?
- స్నేహితుడి మరణాన్ని మర్చిపోలేని ఎవా
- దయచేసి ఇలాంటిది ఎప్పటికీ జరగనివ్వకండి
- దేశాన్ని సురక్షితంగా ఉంచడానికి మరింత కృషి

వాషింగ్టన్: తుపాకీ కాల్పుల్లో ప్రాణ స్నేహితుడిని కోల్పోయిన ఓ చిన్నారి.. పిల్లల రక్షణకు ఎలాంటి చర్యలు తీసకుంటారు అని ప్రశ్నిస్తూ ఏకంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఉత్తరం రాసింది. దానికి ట్రంప్ సమాధానం పంపించారు. సౌత్ కరొలినాలోని టౌన్‌విల్లే పట్టణంలో ఎవా ఓస్లేన్ అనే చిన్నారి.. ఓ వ్యక్తి తుపాకీతో కాల్పులు జరపడం చూసింది. ఆమె చదువుకునే పాఠశాల వద్ద 14ఏళ్ల అబ్బాయి జరిపిన కాల్పుల్లో ఎవా స్నేహితుడు జాకోబ్ సహా ముగ్గురు మరణించారు. పాఠశాల ఆటస్థలంలో ఆడుకుంటున్న జాకోబ్ తీవ్రంగా గాయపడి మూడు రోజుల తర్వాత మరణించాడు. ఈ ఘటన 2016 సెప్టెంబరులో జరిగింది. ఆ ఘటన తర్వాత ఎవా మానసికంగా బాగా కుంగిపోయింది. పాఠశాలకు కూడా పోలేని పరిస్థితి. వైద్యులు ఆమెకు ఇంటి వద్దే చదువు చెప్పించమని సూచించారు. స్నేహితుడి మరణాన్ని మర్చిపోలేని ఎవా 2017 ఆగస్టులో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లేఖ రాసింది. డియర్ మిస్టర్ ప్రెసిడెంట్, నా పేరు ఎవా రోస్ ఓస్లేన్. నాకు ఏడేళ్లు. రెండో తరగతి చదువుతున్నాను. గత ఏడాది టౌన్‌విల్లే ఎలిమెంటరీ స్కూల్ దగ్గర జరిగిన కాల్పుల్లో నా స్నేహితుడు జాకోబ్ ప్రాణాలు కోల్పోయాడు. అది చూసి నేను చాలా భయపడ్డాను. జాకోబ్ అంటే నాకు చాలా ఇష్టం. ఏదో ఒక రోజు మేము పెళ్లి చేసుకోవాలనుకున్నాం. నాకు తుపాకులు అంటే అసహ్యం. అది నా జీవితాన్ని నాశనం చేసింది. నా బెస్ట్ ఫ్రెండ్‌ని కోల్పోయాను. మీరు చిన్నారులకు రక్షణ కల్పిస్తారా? మమ్మల్ని ఎలా కాపాడుతారు? దయచేసి ఇలాంటిది ఎప్పటికీ జరగనివ్వకండి అంటూ లేఖలో పేర్కొంది. ఎవా ఉత్తరాన్ని చూసి చలించిపోయిన అధ్యక్షుడు ట్రంప్ ఆమెకు సమాధానం పంపించారు. డియర్ ఎవా, నీ స్నేహితుడు జాకోబ్ మరణం గురించి నేను, మిసెస్ ట్రంప్ చాలా బాధపడుతున్నాం. నీ గురించి, నీ కుటుంబం గురించి, జాకోబ్ కుటుంబం గురించి మేము ప్రార్థిస్తున్నాం. చిన్నారులు అన్ని విషయాలు నేర్చుకునేది, స్నేహితులతో కలిసి పెరిగేది పాఠశాలలోనే. ఇక్కడ భయం ఉండకూడదు.

అమెరికాలో చిన్నారులు సురక్షితమైన వాతావరణంలో పెరిగేలా చేయడమే నా లక్ష్యం. అమెరికన్ల రక్షణ గురించి, దేశాన్ని సురక్షితంగా ఉంచడానికి మరింత కృషి చేస్తాను. ఏదైమైనప్పటికీ.. నీ జీవితంలో ఎంతో మంది నిన్ను ప్రేమించేవారు ఉన్నారు. నీకు సపోర్ట్ చేసే వారు ఉన్నారు. నీ కలలు సాకారమైతే చూడాలనుకునే వారు ఉన్నా రు. అని ట్రంప్ ఆ చిన్నారికి ఉత్తరం రాసి సంతకం చేసి పంపించారు. ట్రంప్ నుంచి వచ్చిన సమాధానం చూసి ఎవా చాలా సంతోష పడింది. కొద్ది రోజుల వరకు ఆనందపడింది. అయితే ఆ లేఖలో



పిల్లల రక్షణ కోసం ఏయే చర్యలు తీసుకుంటారో చెప్పలేదు కదా అనే ప్రశ్న ఆ చిన్నారిలో మెదిలింది. వెంటనే ట్రంప్‌కు మరో ఉత్తరం రాసింది. పిల్లల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో తనకు తోచిన విధంగా ఐడియాలను రాసి మరో లేఖను పంపించింది. అమెరికాలో ఎక్కడ కాల్పుల ఘటనలు గురించి విన్నా ఎవా బాగా కంగారు పడిపోతోందట. దీంతో ఆమె తల్లి ఎవాకు అలాంటి వార్తలేవీ తెలియకుండా జాగ్రత్త పడుతుందట. అసలు టీవీ కూడా పెట్టడం మానేసిందట.

నరేంద్ర మోడీ ముందు 'పకోడీ' నిరసన

- బెంగళూరులో మోడీ ఎన్నికల ప్రచారం
- బయట పకోడీలు అమ్మిన విద్యార్థులు
- న్యూసెన్స్ కేసు పెట్టి అరెస్ట్ చేసిన పోలీసులు
- గతంలో పకోడీలు అమ్మినా ఉద్యోగులేనన్న మోడీ



బెంగళూరు: కర్ణాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ, పరివర్తన్ యాత్ర పేరిట భారీ బహిరంగ సభను నిర్వహించగా, అక్కడ వినూత్న నిరసన తెలిపిన పది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో మోదీ, పకోడీలను అమ్మడం కూడా ఉద్యోగమేనని చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, మోదీ సభ జరుగుతున్న ప్యాలెస్ గ్రౌండ్ పక్కనే పకోడీల అమ్మకాన్ని ప్రారంభించారు. స్నాతకోత్సవ దుస్తులను ధరించిన యువతీ యువకులు, సభ జరుగుతున్న ప్రాంతం బయట రోడ్డుపై పకోడీలు అమ్మారు. బస్సుల వద్దకు, వాహనదారుల వద్దకు వెళ్లి, 'మోదీ పకోడీలు, అమిత్ షా పకోడీలు, యడ్యూరప్ప పకోడీలు' అంటూ వాటిని విక్రయించారు. ఉద్యోగాలను సృష్టించలేని ప్రభుత్వ నేతలు పకోడీలను అమ్ముకోవడమే పనిగా పెట్టుకోవాలని సలహాలు ఇస్తున్నారని ఈ సందర్భంగా వారు విమర్శించారు. ఇక ఈ విషయమై న్యూసెన్స్ కేసు నమోదు చేసిన పోలీసులు, పది మందిని అరెస్ట్ చేశారు. ఇదే సమయంలో మోదీ రాకను నిరసిస్తూ, సిటీ సెంటర్ సమీపంలోని ఫ్రీడమ్ పార్క్ లో ప్రదర్శనకు దిగిన కన్నడ అనుకూల సంఘాలకు చెందిన 100 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఇటీవల ఓ టీవీ చానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చిన మోదీ, ఓ పకోడీ షాప్ పెట్టుకుని ఎవరైనా రోజుకు 200 సంపాదిస్తుంటే వారిని నిరుద్యోగిగా భావించలేమని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు విమర్శల వర్షం కురిపించారు. చాయ్ అమ్మిన వ్యక్తి, ఇప్పుడు దేశానికి ప్రధానిగా మారి, యువతను పకోడీల వ్యాపారానికి ప్రోత్సహిస్తున్నారని కాంగ్రెస్ నేతలు వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

కాపీయింగ్‌కు ఎన్నెన్ని మార్గాలో

పాట్నా:పరీక్షల్లో పాస్ కావడానికి కాపీలు కొట్టే వారు ఎంతో మంది ఉంటారన్న సంగతి అందరికీ తెలిసిందే. వీరంతా చాలా గుట్టుగా చీటీలను దాచుకుని వెళ్లి, ఆ ప్రశ్నలే రావాలని దేవుళ్లకు దండం పెడుతూ, వస్తే ఆనందిస్తూ చూసి రాసి పారేస్తుంటారు. ఈ క్రమంలో కొంత మంది దొరికిపోయి, తమ విద్యా జీవితాన్ని నాశనం చేసుకుంటారు కూడా. ఇక కాపీలు కొట్టడంలో బీహార్ విద్యార్థులు ముందుంటారన్న సంగతి తెలిసిందే.గతంలో ఓ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు చీటీలను అందిస్తున్న పెద్దల ఫోటో ఒకటి దేశవ్యాప్తంగా సంచలనాన్నే కలిగించింది. కాపీ కొట్టే మార్గాలను నేర్చుకోవాలంటే బీహారోళ్ల దగ్గరే నేర్చుకోవాలని అంటున్నారు నెటిజన్లు. వారు కాపీయింగ్ కు ఎంచుకునే మార్గాలను గమనిస్తే 'ఔరా' అనాల్సిందే. ఓ తండ్రి తన కుమార్తె పరీక్ష రాస్తుంటే, ఎగ్జామ్ హాల్ పక్కనున్న ఇంటికి వెళ్లి, అక్కడి నుంచి పెద్ద కర్ర సాయంతో చీటీలను ఆమెకు అందించాడు. ఇక అరచేతిపై ప్రశ్నలకు సమాధానాలు రాసుకుని వెళ్లడం కూడా అందరికీ తెలిసిందే. అయితే, బీహార్ అమ్మాయిలు తమ గోర్లను పొడవుగా పెంచుకుని, వాటిపైనా సన్నని అక్షరాలు రాసుకుని పరీక్షలకు వస్తారట. ఇక చీరలు కట్టుకుని వచ్చే అమ్మాయిలైతే, తమ లోపలి దుస్తుల్లో లెక్కలేనన్ని చీటీలు దాచుకుని వచ్చి పరీక్షల్లో తమ సత్తా చూపిస్తారట. చేతులపై సమాధానాలు రాసి ఫుల్



హ్యాండ్ షర్టులు వేసుకుని వచ్చేవారు, కాళ్లపై సమాధానాలు రాసుకుని వచ్చేవారూ బీహార్ లో లెక్కకు మించే కనిపిస్తారు. ఇంకొందరు, పరీక్షలకు రెండు రిజిస్ట్రేషన్లు చేయించుకుని బురిడీ కొట్టిస్తుంటారట. ఇక తమను ఎవరైనా ఇన్విజిలేటర్ పట్టుకుంటే, వారిపై పూలను విసిరి, పాటలు పాడుతూ హేళన చేసే అలవాటు బీహార్ విద్యార్థులకు ఉందట. తమ పిల్లలు పరీక్షలు రాస్తుంటే, వారి తల్లిదండ్రులు, అన్నదమ్ములే దగ్గరుండి చీటీలను అందిస్తుండే సంప్రదాయం బీహార్ లో చాలా ఎక్కువ. ఇక అందరూ ఒకే చోట కూర్చుని చూసి రాసుకోవడం, పుస్తకాలు పక్కన పెట్టుకుని మరీ రాస్తుండటం అక్కడ తరచూ కనిపిస్తూనే ఉంటుంది.

ముందస్తు ఎన్నికలపై జైట్లీ క్లారిటీ




న్యూఢిల్లీ: ముందస్తు ఎన్నికలపై దేశ వ్యాప్తంగా ఎడతెగని చర్చ జరుగుతోంది. ఇటీవల రాష్ట్రపతి కోవింద్, ప్రధాని మోదీ కూడా ఒకేసారి ఎన్నికల గురించి ప్రస్తావించారు. దీంతో రాజకీయ పార్టీల్లో ముందస్తు వేడి రగులుకుంది. కేంద్రం ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో ఉందన్న వార్తలు కూడా వినిపించాయి. దీంతో స్పందించిన కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మాట్లాడుతూ ఈ విషయమై స్పష్టత ఇచ్చారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లే ప్రసక్తే లేదని, అటువంటి ఆలోచన తమకు లేదని తేల్చి చెప్పారు. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరగాలని మాత్రమే తాము కోరుకుంటున్నాం తప్పితే ముందస్తును కోరుకోవడం లేదని కుండబద్దలు కొట్టారు. అలాగే ఈ ఏడాది చివర్లో జరగనున్న మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ ఎన్నికలను వాయిదా వేసే ఉద్దేశం కూడా తమకు లేదని తేల్చి చెప్పారు. ఒకవేళ అలా జరగాలంటే రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుందని, కాబట్టి అటువంటి ఆలోచన కేంద్రానికి లేదని జైట్లీ స్పష్టం చేశారు.

మోడీ ర్యాలీపై ప్రకాశ్ రాజ్ సెటైర్లు!



న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీపై సినీ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి విమర్శలు గుప్పించారు. 2014లో అమ్మిన ప్రామిస్ టూత్ పేస్ట్ నిరుద్యోగులు, రైతుల ముఖాలపై నవ్వులను పూయిచడంలో విఫలమైంది. బెంగళూరు ర్యాలీలో అమ్మిన ప్రామిస్ టూత్ పేస్ట్ ఆ నవ్వులను తీసుకొస్తుందని మీరు భావిస్తున్నారా? అంటూ తనదైన శైలిలో ట్విట్టర్ ద్వారా ప్రశ్నించారు. బెంగళూరులో జరిగిన ర్యాలీలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మోదీ తీవ్ర విమర్శలను గుప్పించారు. కేంద్ర నిధులను మళ్లిస్తూ, అవినీతికి పాల్పడుతోందని విమర్శించారు. కర్ణాటక రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని, బెంగళూరు మెట్రోకు కేంద్ర బడ్జెట్లో రూ. 17,000 కోట్లను కేటాయించామని చెప్పారు. కర్ణాటక రూపు రేఖలను మార్చేది బీజేపీనే అని తెలిపారు. ఈ నేపథ్యంలో మోదీపై ప్రకాష్ రాజ్ మండిపడ్డారు.

'నాలాంటి గతి ఎవరికీ పట్టకూడదు'



శ్రీనగర్: తనకు ఎదురైన అనుభవం మరే బాలిక లేదా మహిళకు ఎదురుకాకూడదని కశ్మీర్‌కు చెందిన మైనర్ బాలిక అంటోంది. గత నెలలో కుల్గాం పోలీసులు ఒక మైనర్ బాలికను ముగ్గురు కిడ్నాపర్ల చెరనుంచి రక్షించి, వారిని అరెస్టు చేశారు. ఈ కేసును సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై ఆమె సిట్ అధికారులకు వాంగ్మూలమిస్తూ, జనవరి 21న గుర్తుతెలియని వ్యక్తులు తనను కిడ్నాప్ చేశారని తెలిపింది. తనను గుర్తుతెలియని ప్రదేశానికి తీసుకెళ్లి మత్తుమందులిచ్చి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డారని, అనంతరం తనకు ఆ సందర్భంగా తీసిన వీడియోలు చూపించి బ్లాక్ మెయిల్ చేస్తూ అత్యాచారం చేశారని కన్నీటిపర్యంతమైంది. దేవుడి దయవల్ల పోలీసులు తనను రక్షించారని తెలిపింది. తనకు పట్టిన దుర్గతి ఎవరికీ పట్టకూడదని పేర్కొంది. నిందితులు ముగ్గుర్నీ శిక్షించాలని బాధితురాలు డిమాండ్ చేసింది.

బాలుడి ప్రాణాలు కాపాడిన ఆర్పీఎఫ్ పోలీసు



ముంబై: రైలు కింద పడిపోతోన్న ఏడేళ్ల బాలుడిని గమనించిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) పోలీసు వెంటనే స్పందించి, అతడిని కాపాడిన ఘటన మహారాష్ట్రలోని నైగాన్ రైల్వే స్టేషన్లో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. ఆ బాలుడు తన తల్లితో కలిసి రైల్వే స్టేషన్కు వచ్చాడు. తల్లి రైలు ఎక్కేయగా, ఆ బాలుడు రైలు ఎక్కబోయి ప్లాట్ ఫామ్కి రైల్వే ట్రాక్ కి మధ్యలో పడిపోయాడు. అంతలోనే రైలు కదిలింది. ఈ విషయాన్ని గుర్తించిన ఆర్పీఎఫ్ పోలీసు సునీల్ నాపా ఆ బాలుడిని చాలా జాగ్రత్తగా పైకి లాగి అతడి ప్రాణాలు కాపాడాడు. ఆ బాలుడు తన తల్లితో కలిసి రైల్వే స్టేషన్ లో మెట్లు దిగుతూ వచ్చిన విజువల్స్ కూడా సీసీ కెమెరాలో రికార్డయ్యాయి. వారి పేర్లను రైల్వే అధికారులు వెల్లడించలేదు.

అమిత్‌షాకు అది తప్ప మరేమీ తెలియదు

విరుచుకుపడిన సిద్ధరామయ్య


బెంగళూరు: బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షాపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విరుచుకుపడ్డారు. మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టడం తప్ప అమిత్ షాకు మరేమీ తెలియదని, అదే ఆయన సిద్ధాంతమని ఆరోపించారు. రాష్ట్రంలో మత ఘర్షణలు ప్రేరేపించడానికి ఎవరు ప్రయత్నించినా మేం అడ్డుకుంటాం. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నించేవారిని కఠినంగా శిక్షిస్తాం అని సిద్ధరామయ్య హెచ్చరించారు. ప్రధాని నరేంద్రమోదీ మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొడతారని తాను భావించడం లేదని, కానీ అమిత్ షా సిద్ధాంతం మాత్రం అదేనని అన్నారు. అది తప్ప ఆయనకు మరో విషయం తెలియదని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. దానిని ఆయన రాజకీయ వ్యూహంగా భావిస్తున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రధాని మోదీ బెంగళూరు పర్యటన, ర్యాలీ నిర్వహించడం వల్ల తమకొచ్చిన ముప్పేమీ లేదని తేల్చి చెప్పారు. బీజేపీ ఓ రాజకీయ పార్టీ. మోదీ దేశానికి ప్రధాని. కాబట్టి ఆయన తన పార్టీకి ఓట్ల కోసం ఇక్కడికొచ్చారు. అంతే తప్ప కర్ణాటకపై ఆయన ప్రభావం ఏమాత్రం ఉండబోదు అని సిద్ధరామయ్య తేల్చి చెప్పారు. బీజేపీ అబద్ధాలు చెబుతూ, ఇతరులను విమర్శిస్తూ పబ్బం గడుపుకుంటోందని సీఎం విమర్శించారు. సిద్ధరామయ్యది అణచివేత, హానికారక, అవినీతి ప్రభుత్వమని షా విమర్శించిన నేపథ్యంలో సిద్ధరామయ్య ఇలా విరుచుకుపడ్డారు.

భర్త ప్రాణాలు కాపాడిన భార్య

లక్నో: ఉత్తరప్రదేశ్లోని లక్నోలో ఓ వ్యక్తి తన ఇంటి ముందు నిలబడి ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు ఒక్కసారిగా దూసుకొచ్చి ఆయనపై పిడిగుద్దులు కురిపిస్తూ, రాడ్తో కొడుతూ దాడి చేశారు. తన భర్తపై కర్రలతో దాడికి చేస్తున్నారని తెలుసుకున్న మహిళ తుపాకీతో బయటకు వచ్చి సదరు దుండగులను బెంబేలెత్తించింది. కాల్పులు జరిపి వారిని పరుగులెత్తించింది.

ఆ తరువాత ఆ తుపాకీని తన భర్తకు ఇచ్చింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాకు చిక్కాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. దుండగుల్లో ఇద్దరు ముఖానికి ముసుగులు ధరించి వచ్చారు.

'పద్మావత్' స్టార్ల మధ్య మాటల తూటాలు!



ముంబై: వివాదాల నడుమ రిలీజయిన పద్మావత్ సినిమాలో నటించిన స్టార్ హీరోలు షాహిద్ కపూర్, రణ్‌వీర్ సింగ్‌ల మధ్య మాటల తూటాలు పేలాయి. వారిద్దరూ ఆ సినిమాలో ఎవరి స్థాయికి తగ్గట్టుగా వారు నటించారు. కానీ ఇద్దరి మధ్య మాటల యుద్ధానికి తొలుత రణ్‌వీర్ సింగ్ తెర దీశాడు. షాహిద్ నటించిన 'కమీనే' చిత్రాన్ని ఒకవేళ తాను గనుక చేసుంటే అతని కంటే గొప్పగా నటించి ఉండే వాడినని రణ్‌వీర్ కామెంట్ చేశాడు. తనపై చేసిన కామెంట్‌ను షాహిద్ అదే స్థాయిలో తిప్పికొట్టాడు. పద్మావత్‌లో రణ్‌వీర్ చేసిన ఖిల్జీ పాత్రను తానైతే అతని కంటే విలక్షణమైన రీతిలో పోషించి ఉండే వాడినని చెప్పుకొచ్చాడు. ఈ ఇద్దరు స్టార్ల కామెంట్ల కల్లోలం గురించి తెలుసుకున్న పద్మావత్ సినిమా టీమ్ సభ్యుడొకరు దీనికి ఫుల్‌స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. ప్రతి నటుడు ప్రతి పాత్రను సమర్ధవంతంగా పోషించేందుకు తనలోని మొత్తం టాలెంట్‌ను బయటకు తీసుకొస్తాడు. దిలీప్ కుమార్ దేవదాస్ చిత్రాన్ని షారూఖ్ చేసిన దేవదాస్‌తో కంపేర్ చేయరాదు. నమక్ హరామ్ సినిమాలో రాజేష్ ఖన్నా పాత్రను తానైతే అలా పోషించి ఉండేవాడిని.. ఇలా పోషించి ఉండేవాడినని అమితాబ్ కామెంట్ చేశారా? లేదు కదా! అందువల్ల ఒకే చిత్రంలో నటించిన ఇద్దరు యాక్టర్లు తమ రోల్స్ గురించి కామెంట్ చేసుకోవడం తగదు అంటూ ఆయన హితవు చెప్పారు. పద్మావత్ చిత్రం షూటింగ్ జరుగుతున్నంత కాలం రణ్‌వీర్ పాత్రపై షాహిద్ కన్నేశాడు. అంతేకాక ఆ పాత్రకు రణ్‌వీర్ సరిగా న్యాయం చేస్తాడా?లేదా? అనే డౌట్ కూడా చివరి వరకు షాహిద్‌కు ఉండేదని మరో టీమ్ సభ్యుడు చెప్పుకొచ్చారు. విమర్శలు పక్కనపెట్టి హుందాగా సాగాలని బాలీవుడ్ జనాలు ఆశిస్తున్నారు.

రికార్డు దిశగా అమీర్ 'సీక్రెట్ సూపర్‌స్టార్'

బీజింగ్: బాలీవుడ్ సూపర్‌స్టార్ అమీర్ ఖాన్ హీరోగా అద్వైత్ చందన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'సీక్రెట్ సూపర్‌స్టార్' చిత్రం చైనా బాక్సాఫీసు వద్ద సరికొత్త రికార్డు దిశగా పరుగులు తీస్తోంది. వంద మిలియన్ డాలర్ల మార్కుకు చేరువవుతోందని బాలీవుడ్ ట్రేడ్ ఎనలిస్ట్ తరుణ్ ఆదర్శ్ చెప్పారు. కొత్త సినిమాలకు సవాలు విసురుతూ ఇది అక్కడి బాక్సాఫీసు వద్ద నంబర్ వన్ స్థానాన్ని పదిలపరుచుకుందని...గత ఆదివారం నాటికి 91.29 మిలియన్ డాలర్ల వసూళ్లు సాధించిందని...ఈ జోరు ఇలాగే కొనసాగితే వంద మిలియన్ డాలర్ల మార్కును అధిగమించడం పెద్ద సమస్యేమీ కాదని ఆయన విశ్లేషిస్తున్నారు. అమీర్ ఖాన్ సొంత బ్యానర్‌లో రూపొందిన ఈ సినిమా చైనా మార్కెట్‌లోకి రిలీజ్ కావడం ద్వారా గతేడాది ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు సాధించిన రెండో భారతీయ సినిమాగానూ, ఓవర్సీస్‌లో అత్యధిక వసూళ్ల హిందీ చిత్రంగానూ నిలిచింది. మరోవైపు 63వ ఫిల్మ్‌ఫేర్ అవార్డులకు ఉత్తమ చలనచిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, ఉత్తమ సహాయ నటుడు సహా ఏకంగా పది అవార్డులకు ఈ సినిమా నామినేట్ కావడం విశేషం. అందులో ఉత్తమ నటి (జైరా వసీం), ఉత్తమ సహాయ నటి (మెహర్ విజ్) అవార్డులను గెలుచుకుని ఔరా అనిపించింది.

సెల్ఫీకి ప్రయత్నించిన అభిమాని లాగి కొట్టిన మంత్రి శివకుమార్



బెంగళూరు: తమ అభిమాన సినీ నటులు, రాజకీయ నాయకులు కనపడితే చాలు వారితో సెల్ఫీలు దిగాలని తెగ ఆరాటపడిపోతుంటారు అభిమానులు. అయితే, ఒక్కోసారి అభిమానుల ప్రవర్తన చికాకు పుట్టిస్తుంది. ఇటువంటి అనుభవమే కర్ణాటక విద్యుత్ శాఖ మంత్రి డీకే శివకుమార్కి ఎదురైంది. ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తిరిగి వెళుతుండగా ఓ అభిమాని ఆయనతో సెల్ఫీ దిగడానికి ప్రయత్నించాడు. దీంతో సహనం కోల్పోయిన సదరు మంత్రి తన అభిమాని చేతిపై కొట్టాడు. దీంతో స్మార్ట్ ఫోన్ కిందపడిపోయింది. ఈ సమయంలో ఇతరులు తమ స్మార్ట్ ఫోన్ లలో ఈ దృశ్యాన్ని బంధించి సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. దీంతో ఈ వీడియో వైరల్ గా మారింది. కాగా, డీకే శివకుమార్ ఇలా ప్రవర్తించడం ఇదే మొదటిసారి కాదు.. గతంలో కూడా ఓ సారి ఆయన ఇలాగే ప్రవర్తించారు.

భారత్‌లో విచ్చలవిడిగా అనామోదిత యాంటీబయాటిక్స్ విక్రయాలు!

- విచ్చలవిడిగా సాగుతున్న యాంటీ బయాటిక్స్ అమ్మకాలు
- నానాటికీ పెరుగుతున్న క్రమబద్ధీకరించని ఔషధ విక్రయాలు
- క్వీన్ మేరీ వర్శిటీ అధ్యయనం

లండన్: బహుళజాతి కంపెనీలు భారత్‌లో క్రమబద్ధీకరించని యాంటీ బయాటిక్స్ తయారీ, విక్రయాలను విచ్చలవిడిగా కొనసాగిస్తూనే ఉన్నాయి. పర్యవసానంగా దేశంలో యాంటీమైక్రోబయాల్ రెసిస్టెన్స్-ఎ.ఎం.ఆం(సూక్ష్మజీవ నిరోధకత) సమస్య మరింత జటిలమవడమే కాక ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్ నిరోధానికి చేస్తున్న ప్రయత్నాలు నీరుగారిపోయే పరిస్థితి నెలకొంటోందని యూకే అధ్యయనం ఒకటి వెల్లడించింది. ఈ పరిశోధనా నివేదికను బ్రిటీష్ జర్నల్ ఆఫ్ క్లినికల్ ఫార్మాకాలజీలో ప్రచురించారు. లండన్‌లోని క్వీన్ మేరీ యూనివర్శిటీ, న్యూక్యాజిల్ యూనివర్శిటీకి చెందిన పరిశోధకులు ఈ అధ్యయనానికి సంబంధించిన నివేదికను సోమవారం బహిర్గతం చేశారు. ఈ నివేదిక ప్రకారం.... భారత మార్కెట్తో పాటు బ్రిటన్ లేదా అమెరికాలో విక్రయమవుతున్న లక్షలాది యాంటీబయాటిక్ మందులు క్రమబద్ధీకరించబడటం లేదు. 2007-2012 మధ్యకాలంలో భారత్‌లో వివిధ ఫార్ములేషన్‌లకు సంబంధించి సుమారు 118 రకాల ఫిక్సిడ్ డోస్ కాంబినేషన్



(ఎఫ్.డి.సి) యాంటీబయాటిక్స్ విక్రయం జరిగింది. భారత్‌లో ఆమోదం లేని కొత్త ఔషధాల విక్రయం లేదా సరఫరా చట్టవిరుద్ధమైనప్పటికీ, వాటిలో 64 శాతం సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సి.డి.ఎస్.సి.ఓ) ఆమోదం పొందకపోవడం ఆందోళన కల్గించే విషయం. కాగా, అమెరికా, బ్రిటన్‌లలో 4 శాతం ఎఫ్.డి.సి లు మాత్రమే ఆమోదం పొందాయి. ప్రపంచవ్యాప్తంగా చూస్తే.. యాంటీబయాటిక్‌ల వినియోగం, ఎ.ఎం.ఆర్ పరంగా భారత్ ఇప్పటికే ఒకానొక అత్యధిక రేట్లను కలిగిన దేశంగా ఉండటం గమనార్హం. మరోవైపు పేలవమైన రీతిలో ఎంపిక చేసుకున్న యాంటీమైక్రోబయాళ్లతో కూడిన పలు అనామోదిత ఎఫ్.డి.సిలు నిరోధకత సమస్యలు మరింత క్లిష్టతరంగా మారేందుకు కారణమవుతున్నాయి. 12 బహుళజాతి కంపెనీలు సహా దాదాపు 500 ఫార్మా కంపెనీలు 3300 పై చిలుకు బ్రాండ్ పేర్లతో ఎఫ్.డి.సి యాంటీబయాటిక్స్ విక్రయం జరిగాయి. అబోట్, ఆస్ట్రా జెనికా, బక్స్టర్, బేయర్ ఎలీ లిల్లీ, గ్లాక్సోస్మిత్-కెలైన్, మెర్క్/ఎం.ఎస్.డి, నోవార్టిస్, ఫైజర్, శానోఫి-అవెంటిస్, వైత్ కంపెనీలు మొత్తం 188ఎఫ్.డి.సిలలో 45 శాతాన్ని 148 బ్రాండ్ పేర్లతో తయారు చేశాయి. వాటిలో 62 శాతం సి.డి.ఎస్.సి.ఓ ఆమోదం పొందగా 8 శాతం మాత్రమే అమెరికా లేదా బ్రిటన్‌లలో ఆమోదం పొందాయి. కాగా, బహుళజాతి కంపెనీలు తయారు చేసిన 38 శాతం ఎఫ్.డి.సి ఫార్ములేషన్లకు సి.డి.ఎస్.సి.ఓ ఆమోదం పొందినట్లు రికార్డు లేకపోవడం గమనార్హం. వాటిలో 90 శాతాన్ని అబోట్ కంపెనీ తయారు చేసింది. 2011-12 నాటికి, భారత్‌లో విక్రయం జరిగిన మొత్తం యాంటీబయాటిక్స్‌లలో ఎఫ్.డి.సి లు మూడో వంతును ఆక్రమించాయి. వాటిలో 34.5 శాతం ఎఫ్.డి.సి లు అనామోదిత ఫార్ములేషన్‌లే!

బీజేపీకి 215 సీట్ల కన్నా తక్కువే వస్తాయి



న్యూఢిల్లీ: వచ్చే సాధారణ ఎన్నికల్లో బీజేపీకి 215 స్థానాలకు మించి రావని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అన్నారు. ఈ మేరకు ఆయన ఓ ట్వీట్ చేశారు. కొన్ని రోజుల క్రితం కొంత మంది తనని కలిశారని, ఇదే విషయాన్ని వారందరూ ఏకాభిప్రాయంగా చెప్పారని అన్నారు. నిరుద్యోగం అనే పెద్ద సమస్యతో యువత సతమతమవుతోందని, తమ భవిష్యత్తు గురించి దిగులు పడుతున్నారని, బీజేపీ తీరుతో ప్రజలు విసిగిపోయారని ఆ ట్వీట్ లో కేజ్రీవాల్ పేర్కొన్నారు.

మాజీ ప్రియుడి ఇంటి ముందు డ్యాన్స్

పటౌడి: పీకల దాకా తాగిన ఓ యువతి తన మాజీ ప్రియుడి ఇంటి ముందుకు వెళ్లి డ్యాన్స్ చేసిన ఘటన హర్యానాలోని పటౌడిలో చోటు చేసుకుంది. అంతేకాదు, మ్యూజిక్, పాటల కోసం డీజేను కూడా తీసుకెళ్లింది. రాజా హిందూస్థానీ సినిమాలోని 'తేరే ఇష్క్ మే' పాట పెట్టుకుని గంతులేసింది. దీంతో స్థానికులంతా అక్కడ గూమిగూడారు. అయినప్పటికీ డ్యాన్స్ చేస్తూ హల్‌చల్ చేసింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలను కొందరు సోషల్ మీడియాలో ఉంచడంతో ఈ విషయం వెలుగులోకొచ్చింది. కొన్ని రోజులుగా ఆమెను పట్టించుకోకపోవడంతో ఆమె ఇలా ప్రవర్తించినట్లు సమాచారం.



ఇండియా ఏం చేస్తుందోనని భయపడుతున్న పాకిస్థాన్ ప్రభుత్వం!

సీపీఈసీ నిర్మాణాలపై భారత్ దాడి చేస్తుందేమో
400 మంది ముస్లిం యువకులకు శిక్షణ ఇప్పిస్తోంది

లాహోర్ : పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపీఈసీ)ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న భారత్, కారిడార్ నిర్మాణాలపై దాడులకు దిగుతుందని పాకిస్థాన్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మేరకు పాక్ ప్రభుత్వం గిల్గిత్ బాల్టిస్థాన్ హోం శాఖకు ఓ లేఖ రాస్తూ, సీపీఈసీలో భద్రతను పెంచాలని సూచించింది. ఈ విషయంపై 'డాన్' పత్రిక ఓ ప్రత్యేక కథనం ప్రచురించింది. 400 మంది ముస్లిం యువకులను ఎంపిక చేసిన భారత్, వారిని శిక్షణ కోసం ఆఫ్ఘనిస్థాన్ కు పంపిందని, వారు శిక్షణ తరువాత సీపీఈసీలోని నిర్మాణాల విధ్వంసానికి దిగనున్నారని పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల శాఖ భయపడుతున్నట్టు తెలిపింది. కోరాకోరం హైవేపై ఉన్న వంతెనలే లక్ష్యంగా వీరు విరుచుకుపడవచ్చని హెచ్చరిస్తూ, మరింత మంది సైన్యాన్ని అక్కడ నియమించాలని కోరింది. కాగా, ఇప్పటికే సీపీఈసీ మార్గంలో సెక్యూరిటీని పెంచగా, వంతెనలు ఉన్న చోట్ల, సునిశిత ప్రాంతాలుగా గుర్తిస్తూ భద్రతను మరింత పెంచింది. కాగా, సీపీఈసీ ప్రాజెక్టును చైనా ప్రకటించినప్పటి నుంచి భారత్ తీవ్రంగా అభ్యంతర పెడుతున్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో సమస్యను పరిష్కరించుకునేందుకు ఇండియాతో చర్చలకు సిద్ధమని చైనా ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్ లోని గ్వదార్ నౌకాశ్రయానికి, చైనాలోని క్సింజియాంగ్ ప్రావిన్స్ ను కలుపుతూ నిర్మిస్తున్న ఈ కారిడార్ లో పలు ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు ఉన్నాయి.

ఫోర్బ్స్ 30/30



30 ఏళ్ల వయసులోనే ప్రతిభావంతులు

- 30 మంది ఇండియన్స్ పేర్ల విడుదల ● బూమ్రా, భూమి పెడ్నేకర్, గౌరవ్ ముంజాల్, సుహానీ ఫరేఖ్ లకు స్థానం ● విశేష ప్రతిభ కనబరుస్తున్నారన్న ఫోర్బ్స్








న్యూయార్క్: వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన 30ఏళ్లలోపు యువత జాబితాను ఫోర్బ్స్ ఇండియా వెల్లడిస్తున్న సంగతి తెలిసిందే. యువ వ్యాపార వేత్తలు, ఆవిష్కరణ కర్తలు, సమూల మార్పులకు నాంది పలికిన 30 ఏళ్లలోపు వయసున్న 30మంది ఈ జాబితాలో ఉంటారు. 2012 నుంచి ఫోర్బ్స్ ఈ జాబితాను విడుదల చేస్తోంది. తాజాగా 2018 సంవత్సరానికి సంబంధించిన జాబితాను వెల్లడించింది. ఈ జాబితాలో టీమ్ ఇండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బూమ్రా, మహిళా క్రికెటర్ హర్మన్ప్రీత్ కౌర్, ఉమెన్స్ హాకీ గోల్ కీపర్ సవిత వునియా, పిస్టోల్ షూటర్ హీనా సిద్ధు సహా బాలీవుడ్ నటి భూమి పెడ్నేకర్‌లు ఉన్నారు. ఫోర్బ్స్ జాబితాలో చోటు దక్కించుకుని యువ బౌలర్ బ్రూమా అందరినీ ఆశ్చర్య పరిచాడు. 2016 జాబితాలో విరాట్ కోహ్లి చోటు దక్కించుకున్న సంగతి తెలిసిందే. 2013 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ తరవున ఆడిన బూమ్రా ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాడు. ఆ తర్వాత సచిన్ అతనని గుర్తించడం, ప్రోత్సహించడం అందరికీ తెలిసిందే. ఇక మహిళా క్రికెట్ ప్రపంచకప్‌లో అసాధారణ ఆటతో ఆకట్టుకుంది హర్మన్‌ప్రీత్ కౌర్. ముఖ్యంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్‌లో 171 పరుగులతో అజేయంగా నిలిచి, 1983లో జింబాబ్వేపై కపిల్ (175) ఆడిన ఇన్నింగ్స్‌ను గుర్తుకు తెచ్చింది.

ఫోర్బ్స్ 30 అండర్ 30 జాబితాలో ఉన్నది వీరే!

1. షహీల్ నాయక్ (ఆర్ట్)
2. క్షితిజ్ మావా (డిజైన్)
3. రంజన్ బర్దోలాయ్
4. గౌరవ్ ముంజల్, రోమన్ సైనీ, హిమేష్ సింగ్ (ఇ-కామర్స్) 5. రోహిత్ రామ సుబ్రమణియన్, కరణ్ గుప్త, హిమేష్ జోషి, అర్జిత్ గుప్త (ఇ-కామర్స్)
6. భూమి పెడ్నేకర్ (ఎంటర్‌టైన్‌మెంట్)
7. విక్కీ కౌశల్ (ఎంటర్‌టైన్‌మెంట్)
8. మిథిలా పాల్కర్ (ఎంటర్‌టైన్‌మెంట్)
9. అలాన్ అలెగ్జాండర్ కలికల్ (ఫ్యాషన్)
10. సుహాని ఫరేఖ్ (ఫ్యాషన్)
11. అభినవ్ పాథక్, సాకేత్ బీఎస్‌వీ, యోగేష్, సత్యనారాయణన్ (ఫైనాన్స్)
12. ఆదిత్య శర్మ (ఫైనాన్స్)
13. చిరాగ్ ఛాజెర్ (ఫుడ్ అండ్ హాస్పటాలిటీ)
14. శ్రద్ధా భన్సాలీ (ఫుడ్ అండ్ హాస్పటాలిటీ)
15. సతీష్ కన్నన్, ఎన్వేస్కర్ దీన్‌దయాల్నే
16. దీపాంజలి దాల్మియా (హెల్త్ కేర్)
17. గౌతమ్ భాటియా (లా పాలసీ, పాలిటిక్స్)
18. జుబిన్ నాటియాలా (మ్యూజిక్)
19. అంకిత్ అగర్వాల్, కరణ్ రస్తోగి (ఎన్జీవో)
20. జాహ్నవి జోషి, నువురా క్రిల్లోస్కర్ (ఎన్జీవో)
21. రోహన్ ఎం గంగోపాధ్యాయ, యషాజ్ కరణం (సైన్స్ అండ్ గ్రీన్ టెక్)
22. మనోజ్ మీనా, సిబబ్రత దాస్ (సైన్స్ అండ్ గ్రీన్ టెక్) 23. విదిత్ ఆత్రేయ, సంజీవ్ బరన్‌వాల్ (సోషల్‌మీడియా, మొబైల్ టెక్ అండ్ కమ్యూనికేషన్)
24. పవన్ గుప్త, నివున్ గోయల్, ముదిత్ విజయ్ వర్గియా (సోషల్‌మీడియా, మొబైల్ టెక్ అండ్ కమ్యూనికేషన్)
25. జస్ప్రీత్ బూమ్రా (క్రికెటర్)
26. హర్మన్ ప్రీత్ కౌర్ (క్రికెటర్)
27. సవిత వునియా (ఉమెన్స్ హాకీ గోల్ కీపర్)
28. హీనా సిద్ధు (క్రీడలు, పిస్టోల్ షూటర్)
29. తరుణ్ మెహతా, స్వప్నిలి జైన్ (టెక్నాలజీ)
30. రంజిత్ ప్రతాప్ సింగ్, శంకర్‌నారాయనణ దేవరాజన్, ప్రశాంత్ గుప్త, రాహుల్‌రంజన్ (టెక్నాలజీ)

'తేజ్ మందిర్'గా తాజ్‌మహల్

- బీజేపీ ఎంపీ వినయ్ కతియార్ ● తాజ్ మహల్‌కి, తేజ్ మందిర్‌కి పెద్ద తేడా లేదు ● తేజ్ మందిర్‌ను ఔరంగజేబు దహనవాటికగా మార్చారు ● బీజేపీ ఎంపీ వినయ్ కతియార్ వివాదాస్పద వ్యాఖ్యలు ● తాజ్ మహల్ ఉత్సవాలు రామాయణ గాథతో ప్రారంభించాలన్న నిర్ణయంపై వివాదం ● ఈ నెల 17 నుంచి పదిరోజుల పాటు ఉత్సవాలు ● ఏటా మొఘల్ సామ్రాజ్యంపై కళా ప్రదర్శనలు ● ఈ ఏడాది మాత్రం రామాయణ గాథతో ఆరంభించాలని నిర్ణయం ● ప్రతిపక్షాల అభ్యంతరం




లక్నో : ఫైర్‌బ్రాండ్ బీజేపీ ఎంపీ వినయ్ కతియార్ తాజ్ మహల్‌ను త్వరలోనే తేజ్ మందిర్‌గా మారుస్తామంటూ సోమవారం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆగ్రాలో నిర్వహించనున్న తాజ్ మహోత్సవ్ గురించి ఎఎన్ఐ వార్తా సంస్థ ప్రతినిధి పలకరించినవుడు ఆయన ఈ విధంగా బదులిచ్చారు. 'తాజ్ మహోత్సవ్ లేదా తేజ్ మహోత్సవ్...ఎలా పిలిచినా ఒకటే. ఈ రెంటి మధ్య పెద్ద తేడా లేద'ని ఆయన పేర్కొన్నారు.

తేజ్ మందిర్‌ను ఔరంగజేబు ఒక దహన వాటికగా మార్చారని ఆయన ఆరోపించారు. అందువల్ల తాజ్ మహల్‌ను త్వరలోనే తేజ్ మందిర్‌గా మారుస్తామని ఆయన చెప్పారు. ప్రస్తుతమున్న తాజ్ మహల్ ఔరంగజేబు పాలిస్తున్న సమయంలో ఉన్నది కాదని, ఇది తమ దేవాలయమని ఆయన చెప్పుకొచ్చారు. వాస్తవానికి తాజ్ మహల్ అనేది ఒక శివుడి ఆలయమని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో అక్కడ శివలింగాన్ని కూడా ఏర్పాటు చేశారని, కానీ, దానిని తొలగించారని, అంతేకాక అది హిందువుల దేవాలయమేనని చెప్పడానికి ఇంకా పలు ఇతర నిదర్శనాలు కూడా ఉన్నాయని ఆయన వివరించారు. కాగా, ఆగ్రాలో ఈ నెల 18 నుంచి పది రోజుల పాటు తాజ్ మహోత్సవ్‌ను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్, గవర్నర్ రామ్ నాయక్ హాజరుకానున్నారు. మరోవైపు ఈ కార్యక్రమాన్ని యోగి ప్రభుత్వం కాషాయీకరిస్తోందని విపక్షాలు ధ్వజమెత్తుతున్నాయి. కాగా, చరిత్రలో ఎన్నడూలేని విధంగా తాజ్ మహల్ ఉత్సవాలను 10 రోజుల పాటు నిర్వహించాలని యూపీ లోని యోగి ఆదిత్యనాథ్ సర్కారు నిర్ణయించడం ఒక ఎత్తు అయితే రామాయణ విశేషాలను తెలియజేసే కళా ప్రదర్శనతో ప్రారంభించనుండడం వివాదానికి దారితీస్తోంది. తాజ్ ఉత్స వాలకు కాషాయ రంగు అద్దే ప్రయత్నంగా దీన్ని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. 2018 తాజ్ ఉత్సవాలు ఈ నెల 18 నుంచి 27 వరకు జరగనున్నాయి. ఏటా ఉత్సవాల ప్రారంభం సందర్భంగా మొఘల్ సామ్రాజ్య విశిష్టతను తెలియజేసే కళలను ప్రదర్శిం చడం ఆనవాయతీగా వస్తోంది. రామ్ లీలను అయోధ్యలో నిర్వహిస్తే అభ్యంతరం లేదు. కానీ ప్రపంచ ప్రసిద్ధి చెందిన తాజ్ మహల్ వద్ద నిర్వహించడంలో లాజిక్ ఏంటి? మొఘల్ సామ్రాజ్య వారసత్వం, స్మారక మందిర గొప్పతనాన్ని ప్రపంచం ముందు చెడ్డగా చిత్రీకరించడమేఅని సమాజ్ వాదీ నేత సునీల్ సజన్ అన్నారు.

మాటలతో కాదు, చేతలతోనే పాక్‌కు సమాధానం ఇస్తాం : భారత ఆర్మీ

- జవాన్ల హత్యలకు ప్రతీకారం తప్పదు ● పాక్ మూల్యం చెల్లించుకోవాల్సిందే ● నిన్నటి ఘటనతో రగిలిపోతున్న ఆర్మీ దళాలు ● మన ఆయుధాలు కేవలం ప్రదర్శన కోసమే: శివసేన ఎంపీ సంచలన వ్యాఖ్యలు ● పాక్ తన ఆయుధాలను మన జవాన్లను చంపడానికి వాడుతోంది ● మనం మాత్రం రిపబ్లిక్ డేనాడు ప్రదర్శన కోసం వాడుతున్నాం ● పాక్‌కు అదే స్థాయిలో బుద్ధి చెప్పాలి



న్యూ ఢిల్లీ : మాటలతో కాదు, చేతలతోనే పాక్ కు సమాధానం చెబుతామంటోంది భారత ఆర్మీ. నిన్న సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఉల్లంఘనలకు పాల్పడి భారత జవాన్లను బలితీసుకున్న విషయం తెలిసిందే. దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని ఆర్మీ స్పష్టం చేసింది. ప్రతీకారం అన్నది మాటల రూపంలో కాకుండా జరిగిపోతుంది. దాని గురించి నేను చెప్పను. చేతలతోనే దానికి బదులిస్తాం అని ఆర్మీ వైస్ చీఫ్ శరత్ చంద్ అన్నారు. జమ్మూ కశ్మీర్ లోని రాజౌరీ సెక్టార్ లో నిన్న పాకిస్థాన్ దళాల కాల్పులకు నలుగురు భారత జవాన్లు నేలకొరగడంతో దీనిపై ఆర్మీ జవాన్లు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. పాకిస్థాన్ చర్యలను క్షమించేది లేదని, దీనికి ఆ దేశం మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని విదేశాంగ శాఖ సహాయ మంత్రి హన్స్ రాజ్ అహిర్ పేర్కొన్నారు.

కాగా, ఇండియన్ ఆర్మీపై శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిన్న నియంత్రణ రేఖ వద్ద పాక్ సైన్యం జరిపిన కాల్పుల్లో ఆర్మీ లెఫ్టినెంట్ అధికారితో పాటు మరో ముగ్గురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, పాక్ వద్ద ఆయుధాలున్నాయని, మన వద్ద కూడా ఆయుధాలు ఉన్నాయని... అయితే ఆ ఆయుధాలతో పాక్ సైన్యం మన జవాన్లను చంవుతోందని... మన సైన్యం మాత్రం ఆయుధాలను కేవలం ప్రదర్శన కోసమే ఉంచుతోందని మండిపడ్డారు. రిపబ్లిక్ డే రోజున ప్రదర్శించడానికే మన సైన్యం ఆయుధాలను వినియోగిస్తోందని విమర్శించారు. పాక్ దురాగతాలను అదే స్థాయిలో తిప్పి కొట్టాల్సిని ఆయన డిమాండ్ చేశారు.

సుప్రీంకోర్టుపై యుద్ధం ప్రకటించిన మాల్దీవ్‌ల అధ్యక్షుడు

- భారత సాయం కోరుతున్న కోర్టు ● మాల్దీవుల్లో ముదురుతున్న రాజకీయ సంక్షోభం ● జైల్లోని రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని సుప్రీం ఆదేశం ● న్యాయమూర్తులను తొలగించేందుకు అధ్యక్షుడు యత్నం ● గమనిస్తున్న అంతర్జాతీయ సమాజం



మాల్దీ : మాల్దీవుల్లో రాజకీయ సంక్షోభం నెలకొంది. సుప్రీం కోర్టుపై యుద్ధం ప్రకటించిన ఆ దేశాధ్యక్షుడు అబ్దుల్లా యమీన్ న్యాయమూర్తులను తొలగించేందుకు ప్రయత్నం చేయడం కలకలం రేవుతోంది. చీఫ్ జస్టిస్ అబ్దుల్లా సయాద్ సహా పలువురు న్యాయమూర్తులపై తప్పుడు కేసులు పెట్టి తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఆరోపణలు వస్తున్న వేళ సుప్రీంకోర్టు భారత సాయాన్ని అర్థించింది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న అవాంఛనీయ ఘటనలను చక్కదిద్దేందుకు భారత సాయం అవసరమని సుప్రీంకోర్టు వర్గాలు పేర్కొన్నాయి. లంచం ఆరోపణలపై చీఫ్ జుడీషియల్ అడ్మినిస్ట్రేషన్ హసన్ సయాద్ ఇంటిపై దాడి చేసిన అధికారులు ఇతర న్యాయమూర్తులను బెదిరించారని, ప్రస్తుతం తమకు భారత సాయం అవసరమని ఆ వర్గాలు తెలిపాయి. మాల్దీవుల్లో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభాన్ని భారత్ జాగ్రత్తగా గమనిస్తోం ప్రజలు ఎన్నుకున్న తొలి అధ్యక్షుడు మొహమ్మద్ నషీద్ సహా జైలులో శిక్ష అనుభవిస్తున్న రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని వారం రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆదేశించింది. అదే జరిగితే తన పదవి కోల్పోవాల్సి వస్తుందని భయపడుతున్న యమీన్ ఏకంగా సుప్రీం న్యాయమూర్తులను తొలగించేందుకు ప్రయత్నించడం సంచలనం సృాష్టించింది. మరోవైపు, తాము కోర్టు ఆదేశాలను పాటించబోమని, అటార్నీ జనరల్ మొహమ్మద్ అనిల్ ఆదేశాలను మాత్రమే పాటిస్తామని సైనిక దళాలు చెప్పడంతో పరిస్థితులు మరింత దిగజారాయి. తమ ఆదేశాలను పాటించకపోవడంపై తీవ్ర అసంతృాప్తి వ్యక్తం చేసిన సుప్రీం మరోమారు ఆదేశాలు జారీ చేసింది. తమ ఆదేశాలను పాటించి రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని ఆదేశించడంతో సంక్షోభం మరింత ముదిరింది. అధ్యక్షుడు యమీన్‌ను తొలగించేందుకు సుప్రీంకోర్టు ప్రయత్నిస్తోందని అటార్నీ జనరల్ ఆరోపించారు. ఇది చట్టవ్యతిరేకమని ఆయన పేర్కొన్నారు. కాగా, యమీన్ మాయమాటలతో అంతర్జాతీయ సమాజాన్ని మోసం చేస్తున్నారని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ఆరోపిస్తున్నారు.

క్యూరియాసిటీ ఐదేళ్ల జర్నీని తెలిపే స్టన్నింగ్ ఫొటో!

- ఆసక్తిని రేపుతున్న నాసా ఫొటో ● 11 మైళ్ల మేర రోవర్ ప్రయాణం ● ప్రాజెక్టు వ్యయం 2.5 బిలియన్ డాలర్లు



న్యూయార్క్ : అరుణగ్రహ అందాలు, అక్కడి వాతావరణం, అక్కడి ఒకప్పటి భౌగోళిక పరిస్థితులు, ప్రస్తుత మానవ ఆవాసం సాధ్యాసాధ్యాలు తదితర అంశాలపై అధ్యయనానికి అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా' ప్రయోగించిన క్యూరియాసిటీ రోవర్ ఎట్టకేలకు ఐదేళ్ల తన సుదీర్ఘ పరిశోధనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా తన సుదీర్ఘ ప్రయాణాన్ని ఒక అద్భుతమైన ఫొటోతో తెలిపింది. అంగారకుడిపై నీలిరంగులో కనువిందు చేసే సూర్యాస్తమయాలు, రుధిర వర్ణంతో కూడిన ఇసుక దిబ్బలు, చిన్నసైజులో, సమూహాలను తలపించే చంద్రతారకల మధ్య క్యూరియాసిటీ రోవర్ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఎట్టకేలకు 1856 మార్టియన్ రోజుల (అంగారకుడిపై సౌర దినాలు)ను విజయవంతంగా పూర్తి చేసుకుంది. అంగారకుడిపై ఒకప్పటి పురాతన సరస్సు ఒడ్డున నుంచి తీసి పంపిన ఈ ఫొటో అద్భుతంగా ఉంది. గత అక్టోబరులో క్యూరియాసిటీ రోవర్ గుర్తించిన ఈ ఫొటోని నాసా ఈ వారంలో రిలీజ్ చేసింది. మౌంట్ షార్ప్ దిగువన ఉన్న వాలుతలాల నుండి రోవర్ దీనిని తీసి పంపింది. క్యూరియాసిటీ రోవర్ అంగారక గ్రహంపై ఐదేళ్ల సుదీర్ఘ ప్రయాణంలో సుమారు 11 మైళ్ల మేర దూరాన్ని చేరుకుంది. అంగారకుడిపై రోవర్ సేకరించిన డేటా ప్రకారం, అరుణగ్రహం ఒకప్పుడు ప్రవహించే నదులు, అందమైన సరస్సులతో కూడి ఉండేది. రోవర్ పంపిన పలు గ్రహణ ఛాయాచిత్రాలు, గాలిదెయ్యాలను తలపించే దుమ్ముధూళి దృాఎశ్యాలు, క్రమపద్ధతిలో చూడచక్కగా అమరిన ఇసుక దిబ్బలను పరిశీలిస్తే ఇప్పటికీ అరుణ గ్రహం ఒక అందమైన ప్రదేశంగా ప్రపంచానికి అనుభూతిని కల్గిస్తుంది.

క్యూరియాసిటీ పంపిన ఫొటోలో కొన్ని నెలల కిందటే రోవర్ దాటిన పలకలు పలకలుగా ఉండే బాగ్‌నోల్డ్ డ్యూన్స్ మనం చూడొచ్చు. 1174 మార్టియన్ రోజున ఈ బాగ్‌నోల్డ్ ఇసుక దిబ్బల క్షేత్రాన్ని రోవర్ చేరుకుంది. సదరు ఇసుక దిబ్బల నడుమ క్యూరియాసిటీ కొన్ని నెలల పాటు అటూఇటూ తిరుగుతూ ఫొటోలు క్లిక్‌మనిపించే పనిలో నిమగ్నమయి పోయింది. కొన్ని మైళ్ల మేర విస్తరించిన గాలిధూళి కణాలతో నిండిన ఈ ఇసుక దిబ్బలు ఒక రకంగా మౌంట్ షార్ప్ గమ్యస్థానానికి చేరుకునేటవుడు రోవర్‌కు ఇబ్బందులు కల్గించాయని ప్లానెటరీ సొసైటీ తెలిపింది. 2016 ఆఖరు నాటికి క్యూరియాసిటీ ఎలాగోలా ఇసుక దిబ్బల ఇబ్బందులను అధిగమించింది. రోవర్ తన లేజర్ సాయంతో అక్కడ బోరాన్ ఆనవాళ్ల కోసం అన్వేషించింది. తర్వాత అటు నుండి మౌంట్ షార్ప్ చేరుకుని, ప్రస్తుతం అక్కడ కూర్చునే ఈ అద్భుతమైన ఫొటోను నాసాకు పంపింది.

తర్వాత 1597 మార్టియన్ రోజున గాలే క్రాటర్ (గాలే బిలం)కి సంబంధించిన కనుమల వెంట కన్పించిన వేగంగా ప్రయాణిస్తున్న దుమ్ముధూళి కణాల దృాఎశ్యాలను ఒక వీడియోలో బంధించిందని వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది. 2015 మొదట్లో టెలిగ్రాఫ్ పీక్ వద్ద డ్రిల్లింగ్ చేస్తున్న సమయంలో క్యూరియాసిటీ రోవర్ చెడిపోయింది. ఫలితంగా కొన్ని రోజుల పాటు పరిశోధనకు బ్రేకు పడింది. మరోవైపు ఫోబోస్ అనే చంద్రుడితో పాటు అంగారకుడికి రెండు చంద్రులు ఉండటాన్ని కూడా రోవర్ గుర్తించింది. దానితో పాటు దాదావు ప్రతిరోజూ ఒక సూర్య గ్రహణం సంభవిస్తుండటం కూడా గుర్తించగలిగింది. ఈ ప్రాజెక్టు కోసం నాసా 2.5 బిలియన్ అమెరికన్ డాలర్లను వెచ్చించిన సంగతి తెలిసిందే.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·